

How to clean Gadgets..

... Inside Pages Pg No. 27

Google Useful Tips

... Inside Pages Pg No. 6



The Leading Technology & Career Magazine in Telugu Since 1999

# కంప్యూటర్స్ ఫర్ యు

www.computersforyou.in September 2018 ₹ 20

The only Computer Magazine in Telugu Since 1999

## 33 BEST & USEFUL BLOGGING TIPS



**SOCIAL MEDIA**
Facebook Settings and more..
Facebook Secrets

**WEB Updates**
Useful Websites for you
Screen Recording Softwares
Word Press Free Themes

**APPS & Mobile**
Useful Best Apps
Android Tools and more APPS





ఈ పత్రిక చదవడం లేదా...
యు ఆర్ మిస్సింగ్ సమ్‌థింగ్..!

# TELANGANA STATE COUNCIL OF HIGHER EDUCATION

Masab Tank, Hyderabad - 500 028

# SAY 'NO' TO RAGGING

## RAGGING IS AN OFFENCE AS PER LAW

BEWARE OF RAGGING ACT 26 OF 1997
WHICH INVITES PUNISHMENT

- ✓ Ragging within or outside any educational institution is prohibited.
- ✓ Ragging means doing an act which causes or is likely to cause **Insult** or **Annoyance** or **Fear** or **Apprehension** or **Threat** or **Intimidation** or **Outrage** or **Modesty** or **Injury** to a student.
- ✓ Ragging invokes **Suspension / Dismissal** from the College / imprisonment.

| | | |
|---|---|---|
| Teasing , Embarrassing & Humiliation | ☞ | Imprisonment up to 6 months + fine up to Rs.1,000/- |
| Assaulting or using criminal force or criminal intimidation | ☞ | Imprisonment up to 1 year + fine up to Rs.2,000/- |
| Wrongfully restraining or confining or causing hurt | ☞ | Imprisonment up to 2 years + fine up to Rs.5,000/- |
| Causing grievous hurt, kidnapping or rape or committing unnatural offence | ☞ | Imprisonment up to 5 years + fine up to Rs.10,000/- |
| Causing death or abetting suicide | ☞ | Imprisonment up to 10 years + fine up to Rs.50,000/- |

The committee headed by Dr. R.K. Raghavan has made recommendations to curb the menace of ragging in the educational institutions - i.e Anti Ragging Cells - Anti Ragging Committees - Anti Ragging Squad - Monitoring Committee of Anti Ragging - Help Desk - Emergency Call Unit - CCTV Cameras at vital points - Alarm bells - Media Campaigning - Prominent publicity inside and outside through Boards at vital points - Action against the defaulting institutions - Information Booklets for students / parents / staff covering ragging - in discipline issues - Prospectus covering anti ragging and undertaking from the students / parents / guardians - First aid kit - Anti Ragging Help line - Anti Ragging Message - Anti Ragging Website - Anti Ragging Van - Emergency Call Unit - Quick response teams - Sudden and surprise checks.

For any further clarification access : www.tsche.ac.in

**Sd/-**
**SECRETARY**

## RAGGING - FUN FOR YOU NOT FOR RAGGED
## DON'T RAG - STOP RAGGING

కంప్యూటర్స్ ఫర్ యు

The Leading IT, Career & Education Magazine

Estd. 1999 Vol : 19 Issue : 09 September 2018 ₹ 20

Website : www.computersforyou.in

# టెక్నాలజీని ఇలానే ఉపయోగించాలి ...!

ప్రతి విషయంలోను మంచి, చెడు ఉన్నట్టే.. టెక్నాలజీలోను మంచి, చెడు రెండూ ఉన్నాయి. మంచికి ఉపయోగిస్తే ఒక గొప్ప నాలెడ్జి సొసైటీ ఎర్పడుతుంది. టెక్నాలజీని మంచికే ఉపయోగించడం ద్వారా కెరీర్‌లో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చు. కొన్ని ఉదాహరణలను చెప్పుకుందాం.

ఫేస్‌బుక్ ఇటీవల బాగా వ్యాప్తి చెందింది. గతంలో ఒక మనిషి కనపడితే నీకు ఇమెయిల్ ఐడీ ఉందా అని అడిగేవారు కానీ నేడు... ఫేస్‌బుక్ ఐడీ ఉందా, వాట్సాప్ ఐడీ ఉందా అని అడుగుతున్నారు. ఫేస్‌బుక్‌లో మీరు సమాచారాన్ని ఇవ్వండి... అలాగే మీకు కావాల్సిన సమాచారాన్ని తీసుకొండి. ఇలా చేస్తూ పోతే మీ వ్యాపారం లేదా మీ కెరీర్ వృద్ధి చెందుతుంది. మీరు కూడా మంచి నాలెడ్జిని, మంచి స్నేహితులను పొందుతారు.

కానీ వాస్తవం జరిగేది ఏమిటంటే ... ఫేస్‌బుక్ ద్వారా మోసాలు చేయడం, ఇతరుల మీద గాసిప్స్ వదలడం, అనవసరంగా గంటలకొద్దీ చాటింగ్ లేదా బ్రౌజింగ్ చేస్తూ ఫేస్‌బుక్‌లోనే గడపడం జరుగుతుంది. ఇలా చేస్తే విలువైన సమయం వృథా అవుతూనే ఉంటుంది. వ్యాపారం వృద్ధి ఎలా చెందుతుంది. సోషల్ మీడియాను ప్రతి ఒక్కరు మన ఉన్నతికి ఎలా ఉపయోగపడుతుంది అని అలోచించి అ కోణంలోనే ఉపయోగించి చూడండి... వెంటనే మీలో మార్పులు వస్తాయి.

ఇక మరో ఉదాహరణను చూస్తే ... యుట్యూబ్ ద్వారా నాలెడ్జిని పొందడం, డబ్బులు కూడా సంపాదించడం చేయవచ్చు. కానీ అత్యదిక శాతం మంది యుట్యూబ్‌లో ట్రైలర్స్ చూడటం, అసభ్యకరమైన వాటిని చూడటం, అవసరం లేని వాటి కోసం వెతకడం, సినిమాలు చూడటం .. ఇటువంటివే చేస్తున్నాం. కానీ అక్కడ కెరీర్, వ్యాపార ఉన్నతికి ఉపయోగపడే లక్షల కొద్దీ వీడియోలు కూడా ఉన్నాయనే విషయాన్ని గ్రహించగలరు. 14 నుంచి 50 సంవత్సరాల వయస్సు కల వారిలో అత్యధిక శాతం మంది కెరీర్ ఉన్నతికి కాకుండా విలువైన సమయాన్ని వృథా చేసుకోవడానికే ఉపయోగిస్తున్నారు. టెక్నాలజీని కెరీర్ వృద్ధికి ఉపయోగించండి ఇక అ టెక్నాలజీయే మిమ్మల్ని కాపాడుతుంది.

# ఈ సంచికలో...



బ్లాగులను పాపులర్ చేయడమెలా..! 10


ఉచితంగా వర్డ్‌ప్రెస్ థీమ్స్ ... 16 వ పేజీలో


ఉచితంగా అండ్రాయిడ్ యాప్స్ ... 18


స్క్రీన్ రికార్డింగ్ సాఫ్ట్‌వేర్స్ గురించి ... 22



ఫేస్‌బుక్ గురించి తెలియని విషయాలు..24


టెక్ గాడ్జెట్స్ క్లీనింగ్‌కు పరికరాలు ...27




ఫేస్‌బుక్ సెట్టింగ్స్ గురించి ...29


ఉపయోగపడే వెబ్‌సైట్స్ గురించి...31


అండ్రాయిడ్, టెక్ అప్‌డేట్స్, ఇమెయిల్ నేరాలు, కెరీర్ గైడెన్స్ యోగా యాప్స్ ... వంటి అనేక వ్యాసాలు లోపలి పేజీలలో... ఇంకా పలు వ్యాసాల కోసం లాగిన్ కండి...

www.computersforyou.in



# కంప్యూటర్స్ ఫర్ యు ఉత్తరాలు

**✍ సి.శివరామయ్య, కూకట్‌పల్లి**

కంప్యూటర్స్ ఫర్ యు క్రమం తప్పకుండా ఫాలో అవుతున్నాం. గత సంచికలో అందించిన టిప్స్, ప్రాక్టికల్స్ మాకెంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రతి సంచికలోను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ అంశాలను ఇవ్వడం లేదు. కంప్యూటర్ ఎడ్యుకేషన్‌తో పాటు వీటిని కూడా కవర్ చేయగలరని మనవి.

**✍ కె.రాజగోపాల్, అవనిగడ్డ**

మ్యాగజైన్ సకాలంలో అందడం లేదు. కొన్ని అంశాలు రిపీట్ అవుతున్నట్టు ఉన్నాయి గమనించగలరు. అలాగే మీరు టెక్నాలజీకి సంబందించి లేటెస్ట్ విషయాలను ఇవ్వడం లేదు. నేడు మొబైల్ కంప్యూటింగ్ కీలకంగా ఉంది కదా.. దీని గురించి ప్రతి సంచికలోను అందించండి అప్పుడే మ్యాగజైన్ ది బెస్ట్ అవుతుంది.

**✍ జి. పూజిత, హైదరాబాద్**

ఇటీవల మ్యాగజైన్ ఆన్‌లైన్‌లో కూడా అందుతుంది. ఇతరుల కంటే ముందుగా టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. అయితే కంప్యూటర్స్ ఫర్‌యు ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్‌ని క్రియేట్ చేసి అందులోనే పలు రకాల బుక్స్, టెక్నాలజీ సమాచారం అందిస్తే బాగుంటుంది కదా. ఈ సూచన ఇది వరకే చేసాం.

ఎడిటర్ : కంప్యూటర్స్ ఫర్ యు నుంచి పూర్తి స్థాయిలో వెబ్‌సైట్ అందుబాటులో ఉంది. ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా వ్యాసాలు అందిస్తున్నాం. గమనించగలరు.


**CONTACT US :**

**PLUS PUBLICATIONS**

**COMPUTERS FOR YOU**

Ph No.s : 040-27616305, Cell : 98496 53985
e-mail : pluspublications@gmail.com
Website : www.computerbooksintelugu.com
Add : #1-9-646/1-4, First Floor, Beside SBH
Vidya Nagar, Hyderabad - 44



# కంప్యూటర్స్ ఫర్ యు

**The Leading IT, Career, Education & Youth Magazine in Telugu**

Estd.1999 Vol : 19 Issue : 09 September 2018 ₹ 20


**చందా - పూర్తి వివరాలు లోపలి పేజీలలో ...**

| | |
|---|---|
| **విడి ప్రతి** | **₹ 20** |
| **12 నెలలకు** | **₹ 240** |
| **24 నెలలకు** | **₹ 480** |


**Editorial Staff :**

గౌరవ సంపాదకులు : సి.రామమోహన్ రెడ్డి
ఎడిటర్ ఇన్ చీఫ్ : సి. జనార్ధన్ రెడ్డి
సి.ధరణి కుమారి
సి.దీపికా రెడ్డి
సి. కార్తీక రెడ్డి
సి. సర్వసతి

**Legal Advisor** : వి.రామ్మోహన్
**Advt. Manager** : బి. ఈశ్వర్ చంద్ర
**Marketing Manager** : ఎం.కె.శ్రీనివాస్
**Photographer** : కేశవ్
**DTP & Design** : ఎస్.ఆర్.యాదగిరి

**For Magazines and Subscritpions Contact :**
**Cell : 98496 53985, 27616305**
**For Agents Contact :**
**Cell : 98484 28516, 9849653985**

Printed, Published and owned by C. Janardhan Reddy and Printed at Bhaskar Printers, Hyderabad. And Published at Vidya Nagar, Adikmet Road, Hyderabad - 44.
Editor : C.Janardhan Reddy ; All legal matters Subject to Hyderabad juridiction only.


✍ గమనిక : కంప్యూటర్స్ ఫర్ యు చందా లేదా గత సంచికలు లేదా సిబిటి సిడిలు కావాల్సిన వారు "M.O or D.D or Cq" తీసి పంపగలరు. డిడి లేదా చెక్కులు "PLUS PUBLICATIONS" పేరున తీయగలరని మనవి. నేరుగా ఆన్‌లైన్‌లో కానీ నెట్‌బ్యాంకింగ్ ద్వారా కానీ డిపాజిట్ చేయాలంటే పక్కన ఇచ్చిన ఆన్‌లైన్ బ్యాంక్ అక్కౌంట్‌లో చేయగలరు. మీ అడ్రస్‌ను మెయిల్ లేదా ఎస్ఎంఎస్ చేయగలరని మనవి.

| | |
|---|---|
| C.A.Name | : PLUS PUBLICATIONS |
| C.A. Number | : 060411100001653 |
| IFSC Code | : ANDB0000604 |
| Bank Name & Branch | : Andhra Bank, Vidyanagar, Hyderabad |

FOR MORE DETAILS LOGINTO OUR WEBSITE : www.computersforyou.in






**సిడిలోని కంటెంట్**

**కంప్యూటర్స్ ఫర్ యు గత 19 సంచికలు**

**ఫోటోషాప్, కోరల్‌డ్రా**

**అడోబ్ ప్రీమియర్ పుస్తకాలు**

# కంప్యూటర్స్ ఫర్ యు చందాతో...
# అంతే విలువ గల సిడి ఉచితం..!

**2 సంవత్సరాల చందా రూ. 480 చెల్లించిన వారికి రెండు సంవత్సరాల పాటు 24 పుస్తకాలను పంపడం జరుగుతుంది. దీనితో పాటుగా కంప్యూటర్స్ ఫర్ యు పాత సంచికలు 19, ఫోటోషాప్, కోరల్ డ్రా, అడోబ్ ప్రీమియర్ ట్యుటోరియల్స్‌ను కలిగిన పుస్తకాల సిడిని వెంటనే కొరియర్‌లో పంపడం జరుగుతుంది.**

| 2 సంవత్సరాల చందా | మీరు చెల్లించే మొత్తం | మీకు అందే పుస్తకాలు | వెంటనే ఉచితంగా..! |
|---|---|---|---|
| రూ. 480 | రూ. 480 | 2 సంవత్సరాల పాటు 24 పుస్తకాలు | రూ. 500 విలువ చేసే పుస్తకాల సిడి కొరియర్‌లో లభిస్తుంది. |

డబ్బులు మనీయార్డర్ లేదా డిడి లేదా చెక్ ద్వారా కింది చిరునామాకు పంపగలరు. ఆన్‌లైన్‌లో డిపాజిట్ చేసేవారు, వారి వివరాలు ఎస్ఎంఎస్ లేదా ఇమెయిల్ ద్వారా లేదా ఫోన్‌లో తెలపగలరు.

**COMPUTERS FOR YOU**
**#1-9-646/1-4, First Floor, Beside SBH,**
**Vidya Nagar Hyderabad - 44 ;**
**Ph No. 040-27616305; Cell : 98496 53985**
**e - mail : pluspublications@gmail.com**
**Web : computerbooksintelugu.com**

**ONLINE ACCOUNT DETAILS :**

C.A.Name : PLUS PUBLICATIONS
C.A. Number : 060411100001653
IFSC Code : ANDB0000604
Bank Name & Branch : Andhra Bank, Vidyanagar, Hyderabad

" ఆన్‌లైన్‌లో గూగుల్ అనేది ఒక సెర్చ్ ఇంజన్ మాత్రమే కాదు అని మనకు తెలుసు. గూగుల్ ఇంకా అనేక సింపుల్ & బెస్ట్ సర్వీస్‌ను అందిస్తుంది. ఉదాహరణకు అక్కడే ఇన్‌స్టాంట్‌గా క్యాలికులేటర్, టెంపరేచర్, కరెన్సీ కన్వర్షన్, కంపెనీ ఇన్ఫో, ఫన్నీ గేమ్స్ ... ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం. గూగుల్ గురించి ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకో ఉండాలి."

# గూగుల్‌తో కాసేపు సరదాగా...




✍ ఇంటర్నెట్‌లో నెంబర్‌వన్‌గా ఉంటూ, ఇతర సంస్థలకు (యాహూ, మైక్రోసాఫ్ట్ .. వంటివి) అవకాశం లేకుండానే ఎప్పటికప్పుడు ఇంటర్నెట్‌లో కొత్త, కొత్త పద్ధతులతో నెటిజన్స్‌ను అకర్షిస్తున్న సంస్థ గూగుల్. గూగుల్ సంస్థ గత నెల 27వ తేదీతో 17 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్స్‌లో నెంబర్‌వన్‌గా ఉన్నప్పటికీ, ఇంటర్నెట్ సర్వీస్‌లలో మాత్రం వెనుకంజలో ఉంది. ఇంటర్నెట్‌లో ఏమీ కావాలన్నా గూగుల్ ఉంటే సరిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా గూగుల్ వెబ్‌సైటే నెంబర్‌వన్ స్థానంలో ఉంది. దీని తర్వాత స్థానం ఫేస్‌బుక్ అక్రమించుకుంది. గూగుల్ నెటిజన్స్‌కు కావాల్సిన సర్వీస్‌లనే కాకుండా ప్రత్యేకంగా కొన్ని రకాల ఫన్నీ విషయాలను కూడా అందిస్తూ ఉంటుంది. గతంలో కూడా ఇటువంటి ఫన్నీ విషయాల గురించి తెలుసుకున్నాం. మీకు వినోదం అందించే , ఆసక్తి కల్గించే కొన్ని రకాల గూగుల్ టిప్స్ & టెక్నిక్స్ గురించి ఇక్కడ తెలుసుకుందాం.

గూగుల్ మిర్రర్ ... గూగుల్ home పేజీలో ప్రతిదీ కూడా రివర్స్‌లో కనిపించడాన్నే గూగుల్ మిర్రర్ అని పిలుస్తాం. చాలా తమాషాగా ఉంది కదా. ప్రతిదీ కూడా అపోజిట్‌లో ఉంటుంది. ఈ మిర్రర్ ఎఫెక్ట్ కోసం ఈ విధంగా చేయాలి. గూగుల్ home పేజీలో లో "Google Mirror" అని టైప్ చేయాలి. దాని తర్వాత కన్పించే మొదటి లింక్‌ను క్లిక్ చేస్తే గుగూల్ home పేజీ మొత్తం అపోజిట్‌గా కన్పిస్తూ ఉంటుంది.

గూగుల్ Sphere ... ఈ ట్రిక్ మీకు కాస్త గేమింగ్ అనుభవాన్ని ఇస్తుంది. ఈ ట్రిక్‌ని అప్లై చేసిన తర్వాత, గూగుల్ స్క్రీన్ మొత్తం రొటేట్ కావడం జరుగుతూ ఉంటుంది. ఈ ట్రిక్‌ని అప్లై చేయాలంటే గూగుల్ home పేజీ లో "Google Sphere" అని టైప్ చేయాలి. తర్వాత డిస్‌ప్లే అయ్యే మొదటి లింక్‌ని క్లిక్ చేయడం ద్వారా, మొత్తం పేజీ రొటేట్ అవుతూ ఉండటం మీరు గమనించే ఉంటారు.

Annoying గూగుల్ ... ఈ టిప్‌ని అప్లై చేసి చూడండి ... ఫాంట్స్‌ని గమనించండి. ఈ ట్రిక్‌ని అప్లై చేయడం ద్వారా గూగుల్ home పేజీలో లో Annoying ఫాంట్స్ ఉండటం మీరు గమనించే ఉంటారు. ఈ ట్రిక్‌ని అప్లై చేయాలంటే ముందుగా మీరు గూగుల్ home పేజీ లో "Annoying Google" అని టైప్ చేయాలి. దీని వలన గూగుల్ లోగో బదులు వేరుగా కన్పిస్తుంది. సెర్చ్ బాక్స్‌లో టైప్ చేసే పదాలు అపోజిట్‌లో కన్పించడం కూడా మీరు గమనించే ఉంటారు.

గూగుల్ గోతిక్ .. ఈ టిప్‌ని అప్లై చేయడం ద్వారా గూగుల్ home పేజీ లోగోను మీ ఇష్ట ప్రకారం మార్చి వేసే వీలుంది. దీని కోసం గూగుల్ home పేజీ లో "Google Gothic" అని టైప్ చేయాలి. దీని తర్వాత డిస్‌ప్లే అయ్యే లింక్‌ని క్లిక్ చేసిన తర్వాత కన్పించే పేజీలో ఏదైనా టైప్ చేయవచ్చు .. మీ పేరును కూడా టైప్ చేయవచ్చు. తర్వాత అక్కడే కొన్ని రకాల స్టెప్స్ ద్వారా లోగోను మార్చగలరు. మీరు తయారు చేసింది గూగుల్ లోగో స్థానంలో ఉంటుంది. చాలా కొత్తగా ఉంది కదా.

ఎపిక్ గూగుల్ ... ఈ ట్రిక్‌ను అప్లై చేయడం ద్వారా గూగుల్ home పేజీలో ఉండే ఫాంట్స్ మీకు చాలా పెద్దవిగా కన్పిస్తాయి. దీని కోసం "EPIC Google" అని టైప్ చేసిన తర్వాత మొదటి లింక్‌ని క్లిక్ చేయాలి. ఇప్పుడు గూగుల్ లోగో వెనుకన ఉండే ఇమేజ్‌ను చూడండి ... పెద్దవిగా ఫాంట్స్ ఉంటాయి.

గూగుల్ Sky ... గూగుల్ home పేజీ లో "Google Sky" అని టైప్ చేసిన తర్వాత డిస్‌ప్లే అయ్యే లింక్‌ను క్లిక్ చేస్తే మీకు మొత్తం స్టార్స్, ప్లానెట్స్ అన్ని కన్పిస్తాయి. ఇక్కడే మీరు వీటికి సంబందించిన సమాచారాన్ని కూడా వాటిని క్లిక్ చేస్తే పొందగలరు.

**ఈస్టర్ ఎగ్స్ -- అలెక్సా ర్యాంకింగ్ :** మనకు సాదారణంగా తెలియని కొన్ని రకాల తమాషా విషయాలు సాఫ్ట్‌వేర్స్‌లలో దాగి ఉంటాయి. ఇటువంటి వాటిని కొన్ని రకాల టిప్స్ అప్లై చేయడం ద్వారా పొందుతూ ఉంటాం. వీటినే ఈస్టర్ ఎగ్స్ అని పిలుస్తాం.

అలెక్సా ర్యాంకింగ్ ద్వారానే మనం గూగుల్‌ను నెంబర్ వన్ అని, ఫేస్‌బుక్‌ని నెంబర్ టూ అని అంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా వెబ్‌సైట్స్‌కు ఉన్న ర్యాంకింగ్‌ను తెలుసుకోవాలంటే ఈ వెబ్‌సైట్ (alexa.com) ఉపయోగపడుతుంది. దీని ద్వారా వెబ్‌సైట్ వచ్చే ట్రాఫిక్ (నెటిజన్స్) ఎలా ఉంటుందో కూడా సులువుగా తెలుసుకునే వీలుంది. ఇండియన్ ర్యాంక్ ఎంతో కూడా తెలిసిపోతుంది.


World Class Gaming Store
Now in Hyderabad
All Gaming Consoles, Games CD'S ,Accessories (Sale's & Service's). PS4 PRO, PS4 SLIM,PS4, XBOX ONE X XBOXONE S, PS3, XBOX 360, PS2,PS VITA, PSP ETC..
Published & Distributed by
COMPRINT World of Multimedia
1st Floor, Pavani Kamal, Opp. SBH Gunfoundry, Abids, Hyderabad. Ph - 040 66629647/48
e-mail : comprint@gmail.com
9248018430/31/34/36
For Demo Visit Us:
Watch on youtube.com/comprintmultimedia
Be our fan on facebook.com/comprintcdworld
Be our fan on twitter.com/comprint
www.comprintcdworld.com
9154733845
*Conditions Apply



# యోగా కోసం ఉచితంగా .. యాప్స్

✍ మనందరి జీవితాల్లో యోగా, మెడిటేషన్ అనేవి చాలా ముఖ్యమైవి. కానీ చాలా తక్కువ మంది మాత్రమే వీటిని అచరిస్తూ ఉంటారు. ఇటీవల మన దేశ ప్రదాని కూడా యోగా అవశ్యకత గురించి ఒక ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా తెలియచేసారు. టెక్నాలజీతో యోగా అనేది చాలా సింపుల్‌గా మనం నేర్చుకునే వీలుంది. ఇప్పటికే ఆన్‌లైన్‌లోని వీడియో షేరింగ్ వెబ్‌సైట్స్ ద్వారా యోగా క్లాస్‌లను ఉచితంగా పొందుతున్నాం. యోగా గురించి తెలుసుకోవడం కోసం, నేర్చుకోవడం కోసం ప్రత్యేకంగా పలు రకాల యాప్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. వీటిలో కొన్ని పెయిడ్ కాగా.. చాలా వరకు యాప్స్‌ను ఉచితంగానే డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించగలం.

### యోగా నేర్పించే యాప్స్ మీ కోసం ...

యోగా ప్రాముఖ్యత తెలిసి అలవాటు చేసుకుంటూ జీవితంలో ఎన్నో మార్పులు జరుగుతాయి. కావున ప్రతి ఒక్కరు యోగాను దానితో పాటుగా మెడిటేషన్ అలవాటు చేసుకుంటే మంచిది. యోగా నేర్చుకోవాలనుకునే పట్టుదల ఉంటే ఎక్కడికో వెళ్లకుండానే మీ స్మార్ట్ ఫోన్ ద్వారా యోగాను సులువుగా స్టెప్ బై స్టెప్ నేర్చుకునే అవకాశం ఉంది. యోగా క్లాస్‌లకు రెగ్యులర్‌గా వెళ్లే అవకాశం లేని వారు ఇటువంటి యాప్స్‌ను ఉపయోగించుకోవచ్చు. ఆన్‌లైన్‌లో అనేక యోగా యాప్స్ ఉన్నప్పటికీ వీటిలో ఉపయోగపడే చక్కటి కొన్ని రకాల యాప్స్‌ను ఇక్కడ అందిస్తున్నాం.

**పాకెట్ యోగా ...** సాధారణంగా యాప్స్ పనిచేయాలంటే తప్పకుండా ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి. ఇంటర్నెట్ అవసరం లేకుండానే ఆఫ్‌లైన్‌లో కూడా యాప్స్‌ను ఉపయోగించేలా ఈ యోగా యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్ ద్వారా యోగాలో స్టెప్ బై స్టెప్ చేయాల్సిన యోగాసనాల గురించి ఇమేజ్‌ల ద్వారా చక్కగా వివరిస్తుంది. మొదటగా నేర్చుకునే వారికి ఉపయోగపడేలా నియమాలు లేకుండా పలు రకాల అసనాల ఇమేజ్‌లు ఉంటాయి. దీని వలన కాస్త ఇబ్బంది ఉంటుంది. అయితే మొదటగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి 3 డాలర్లు ఖర్చు అవుతుంది. తర్వాత ఎటువంటి ఖర్చు ఉండదు. ఎప్పటికప్పుడు కొత్త, కొత్త అసనాల డేటాను ఇమేజలతో సహా అందిస్తూ ఉంటుంది.

**యోగా.కామ్ యాప్ ...** ఈ యాప్ ద్వారా కూడా యోగా క్లాస్‌లను పొందవచ్చు. ఇందులో మొత్తం 300 రకాల యోగాసనాల గురించి ఉంటుంది. ఉచితంగా ఈ యాప్‌ను మీ అండ్రాయిడ్ ఫోన్‌లోకి డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించవచ్చు. ఇమేజ్‌లు, డయాగ్రమ్స్, వీడియో డెమోలతో ఈ యాప్ యోగా నేర్చుకోవాలనుకునే వారికి చక్కగా ఉపయోగపడుతుంది.

**ఎక్‌హార్ట్ యోగా ...** ఇది వరకు చెప్పుకున్నట్టు యుట్యూబ్‌లో కూడా మనకు అనేక రకాల యోగా వీడియోలు లభిస్తున్నాయి. ఇప్పటికే వీరు యుట్యూబ్‌లో వీడియోలను అందిస్తూ ఉన్నారు. ఇప్పుడు అదనంగా "Ekhart Yoga" పేరుతో యోగా యాప్‌ను కూడా తయారు చేసారు. ఈ యాప్‌ని ఉపయోగించాలంటే కొంత డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

ఇక్కడ చెప్పకునే ఈ యాప్స్ కాకుండా యోగా టైమర్ "Yoga Timer" అనే మరో యాప్ కూడా ఉంది. ఇది ఉచితంగా లభిస్తుంది. బిగినర్స్‌కు కూడా అర్థమయ్యేలా చాలా చక్కగా ఈ యాప్ ఉపయోగపడుతుంది. "Yoga Meditation Music" అనే మరో యాప్ కూడా యోగా నేర్చుకోవాలనుకునే వారికి చక్కగా ఉపయోగపడుతుంది.

**యాప్స్ .. యాప్స్ ...**

ఇప్పుడు ఎక్కడ చూసినా యాప్స్ గోలే. గతంలో ప్రతి దానికి వెబ్‌సైట్ చూసారా అని అడిగే వారు. కానీ నేడు యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారా .. అని అడుగుతున్నారు. వెబ్‌సైట్‌ని యాక్సస్ చేయడం కంటే యాప్ ద్వారా సులువుగా ఏదేని సమాచారం వేగంగా ఇవ్వచ్చు. సాదారణంగా మనం మన వెబ్‌సైట్‌లో ఇచ్చే డేటాను యాప్ రూపంలో చేసి దాని డౌన్‌లోడ్ చేసుకునేలా తయారు చేయవచ్చు. దీని ద్వారా యాప్ క్లిక్ చేసిన వెంటనే ఆన్‌లైన్‌లోని మన డేటా మొత్తం కన్పిస్తూ ఉంటుంది. మొబైల్ కంప్యూటింగ్ పెరగడంతో ఈ యాప్స్ తప్పనిసరి అవుతున్నాయి. ఉదాహరణకు ఫ్లిప్‌కార్ట్ అనే సంస్థ యాప్ ద్వారానే కావాల్సిన వస్తువును అర్డర్ ఇవ్వమని చెప్పుతుంది. అంటే కంప్యూటింగ్ మరింత సులువుగా .. ఎక్కడున్నా పనులు చేసేలా వీలు కల్పిస్తుంది. కానీ యాప్స్ ఎన్ని ఉన్నా కూడా .. వెబ్‌సైట్ ఎప్పటికీ శక్తివంతమైన మాధ్యమమే.


# లైవ్ స్ట్రీమింగ్ మీ మొబైల్ ద్వారా



## Now live Streaming ... Through your Mobile.

**Live Streaming అనేది Photography లో ఒక భాగంగా మారి మరెంతో మందికి ఉపాధి కల్పించనుంది. మీరు కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోని మీ వృత్తిలో మరింత ముందుకు వెళ్లాలని ఆశిస్తున్నాము.**

మా Technology ని
ఉపయోగించుకొని
మీరే సొంతంగా
Live Streaming
చేసుకునే అవకాశం !





See Live Events


**for Technology Training & Demo Please Contact**

**92 99 99 33 66, 040-32 96 96 96**




"అయ్యో ఏమిటీ ఈ పరిస్థితి ... బ్లాగుల పరిస్థితి మరీ ఘోరంగా అవుతుంది. అనేక మంది నెటిజన్స్ ఆన్‌లైన్‌లో తమకు తెలిసిన అంశాలను షేర్ చేసుకోవాలని బ్లాగులను ప్రారంభిస్తున్నారు. కానీ వీటిలో 60 శాతం మేరకు బ్లాగులు అనతి కాలంలోనే ఎటువంటి డేటా లేదా అప్‌డేట్స్ లేకుండానే మూలన పడుతున్నాయి. ఆన్‌లైన్‌లో లైవ్‌గా చక్కటి ఉపయోగపడే సమాచారాన్ని అందించే బ్లాగర్స్ చాలా తక్కువ మంది ఉన్నారనే చెప్పాలి."

# బ్లాగును పాపులర్ చేసుకోవడం ఎలా..?



✍ వెబ్‌సైట్ , ఇమెయిల్, బ్లాగ్, సోషల్ మీడియా .. ఇలా పలు రకాల మాధ్యమాలు వస్తూ ఉన్నప్పటికీ ప్రతి అవసరానికి వెబ్‌సైట్ ముఖ్యంగా ఉంటుంది. ఇక్కడ వెబ్‌సైట్, బ్లాగ్ అంటే ఒక అర్థాన్ని ఇస్తాయి. కానీ వాటిని ఉపయోగించే విధానం బట్టి అవి వేరు, వేరుగా ఉంటాయి. పక్క పేజీలోని బాక్స్‌లో వెబ్‌సైట్ - బ్లాగ్‌ల తేడాల గురించి వివరించాం. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరు బ్లాగ్‌లను ఓపెన్ చేస్తున్నారు. కానీ బ్లాగ్‌లు మాత్రం నెటిజన్స్‌కు చేరకుండానే, అంతగా ప్రాచుర్యాన్ని పొందకుండానే ఉంటున్నాయి. బ్లాగ్‌లను నిర్వహించడం వలన అనేక లాభాలు ఉన్నాయి. అయితే ఈ బ్లాగ్‌లను పాపులర్ చేసుకోవడం ద్వారాన డబ్బులు పొందడం కానీ లేదా పేరు పొందడం కానీ జరుగుతుంది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు మొదలు పెట్టిన బ్లాగులు అలాగే ఉంటే ప్రయోజనం లేదు. అందుకే ఈ మాసం బ్లాగులను పాపులర్ చేసుకోవడం గురించిన అనేక విషయాలు తెలుసుకుందాం.

**వెబ్‌సైట్ – బ్లాగు గురించి ...** ఒక సంస్థ తమకు సంబందించిన సమాచారాన్ని అందిస్తే అది వెబ్‌సైట్ అవుతుంది. ఆన్‌లైన్‌లో పలు రకాల సర్వీస్‌లను అందించే వాటిని కూడా వెబ్‌సైట్స్ అని పిలుస్తాం. ఉదాహరణకు ఫేస్‌బుక్ ద్వారా అనేక మంది కనెక్ట అవుతూ డేటాను ఇచ్చి పుచ్చుకుంటున్నారు. ఇది ఆన్‌లైన్ సర్వీస్‌ను అందించే ఒక వెబ్‌సైట్. అలాగే యుట్యూబ్ కూడా ఒక వీడియో స్ట్రీమింగ్ వెబ్‌సైట్. సెర్చింగ్ సౌకర్యాన్ని అందించే గూగుల్ కూడా ఒక వెబ్‌సైట్. ఇలా అనేక వెబ్‌సైట్స్ ఆన్‌లైన్‌లో నెటిజన్స్‌కు కావాల్సిన అనేక రకాల సర్వీస్‌లను నిత్యం అందిస్తూనే ఉన్నాయి. వెబ్‌సైట్‌లో కూడా నెటిజన్స్‌తో ఇంటరాక్షన్ ఉంటుంది. రెండు విదాలుగా కూడా కమ్యూన్యికేషన్ ఉంటుంది.

**బ్లాగ్ విషయానికొస్తే ...** ఒక అంశంపైన పూర్తి స్థాయిలో సమాచారాన్ని ఇస్తూ .. పది మందిని కూడా బ్లాగ్‌లో ఇంటరాక్ట్ అయ్యేలా చేస్తూ ఒక వెబ్‌సైట్‌ని నిర్వహిస్తూ ఉంటే దాన్ని బ్లాగ్ అని పిలుస్తాం. ఈ బ్లాగ్‌లు అనేవి 2003 నుంచే ప్రారంభమైన గత 3 సంవత్సరాలుగా బాగా వాడుకలోకి వచ్చాయి. అనేక మంది నెటిజన్స్ వారికి అవగాహన ఉన్న వాటిపై ఒక బ్లాగ్‌ను ప్రారంభించి నాలెడ్జిని షేర్ చేస్తున్నారు. ఉదాహరణకు మీకు టెక్నాలజీపై అవగాహన ఉంటే టెక్నాలజీ బ్లాగ్‌ను నిర్వహించండి. ఆన్‌లైన్‌లో టెక్నాలజీ బ్లాగ్‌లను నిర్వహిసస్తూ అనేక మంది డబ్బులు

సంపాదిస్తున్నారు. వీరినే బ్లాగర్స్ అని కూడా పిలుస్తారు. ఒక వెబ్‌సైట్ రూపంలో చక్కగా నిర్వహించే వాటిని బ్లాగులని పిలుస్తారు. వీటి కోసం మనం కొంత ఖర్చు చేయాలి. వీటినే పెయిడ్ బ్లాగులని పిలుస్తాం. అంటే వీటి కోసం వెబ్‌సైట్‌ని రిజిష్టర్ చేయడం, ఆన్‌లైన్‌లో కొంత స్పేస్‌ను తీసుకోవడం వంటివి చేయాలి.

ఉదాహరణకు టెక్నికల్ సమాచారంతో నిర్వహించే "labnol.org" అనేది ఒక టెక్నికల్ బ్లాగ్. దీని కోసం పెద్ద మొత్తంలో స్పేస్ తీసుకోవడం వల్లనే డేటాను పెడుతూ ఉన్నాడు. బ్లాగ్ పేరు ఒక వెబ్‌సైట్ తరాహాలో ఎటువంటి ఎక్స్‌టెన్షన్ లేకుండా ఉంది. అదే ఉచితంగా బ్లాగులు కావాలంటే "Wordpress, blogspot, blogger" ... వంటి వెబ్‌సైట్స్‌లోకి వెళ్లి క్రియేట్ చేసుకోవాలి. వీటినే ఉచిత బ్లాగ్స్ అంటారు. ఇవి అయా సంబంధిత వెబ్‌సైట్స్ పేరును ఎక్స్‌టెన్షన్‌గా కలిగి ఉంటాయి. ఉదాహరణకు computers.wordpress.com .. వంటివి. వెబ్‌సైట్, పెయిడ్ బ్లాగ్, ఉచిత బ్లాగ్ .. వంటి విషయాలన్నీ కూడా మీకు తెలిసే ఉంటాయి. ఇవి బేసిక్ అంశాలు. తెలియని అంశం ఏమిటంటే మనం ఒక బ్లాగ్‌ను తయారు చేసే ముందు దాని ప్రాచుర్యాన్ని పొందేలా చేసుకోవడం ఎలాగో కూడా తెలిసి ఉంటే చాలా మంచిది. దీని కోసం ఇక్కడ రీసెర్చ్ చేసి అనేక అంశాలను అందిస్తున్నాం. బ్లాగును పాపులర్ చేయాలంటే ఒక కమిట్‌మెంట్‌తో కష్టపడితే సాధించగలం. దీని కోసం ఎక్కువ కాలం కూడా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఒక 6 నెలల పాటు శ్రమిస్తే సరిపోతుంది.

**బ్లాగులను పాపులర్ చేసుకోవడం ఎలా ...**

ఒక వ్యక్తి లేదా ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది తమకు తెలిసిన అంశంపైన డబ్బులు సంపాదించాలని లేదా ఆన్‌లైన్‌లో గుర్తింపు పొందాలని ఒక బ్లాగ్‌ను మొదలుపెడతారు. దాన్ని వీలైనంత త్వరగా ప్రాచుర్యాన్ని పొందలే చేయడం కూడా ఒక తెలివితో కూడుకున్న పని. బ్లాగుని మొదలు పెట్టే ముందుగా మనం ఒక వెబ్‌సైట్‌ని రిజిష్టర్ చేసుకోవాలి. (ఉచితంగా అందించే బ్లాగింగ్ సైట్స్‌లో అక్కౌంట్ తీసుకోవద్దు. ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్‌లాగా ఉంటేనే మంచిది) వెబ్‌సైట్ నేమ్‌ని తీసుకున్న తర్వాత, సర్వర్ స్పేస్‌ని కూడా తీసుకుంటే మంచిది. ఇవి సాదారణంగా జరిగే పనులు. కంప్యూటర్స్ ఫర్ యు సంస్థ ద్వారా కూడా వెబ్‌సైట్‌ని రిజిష్టర్ చేసుకోవడం, సర్వర్ స్పేస్ తీసుకోవడం చేయవచ్చు. మీరు ఏదేని ఒక విభాగంలో బ్లాగ్‌ని ప్రారంబించిన తర్వాత మీ బ్లాగ్ ప్రాచుర్యాన్ని పొందడానికి అనేక రకాల చర్యలు చేపట్టాలి.

ఉదాహరణకు మీరు క్రీడల గురించి ఒక బ్లాగుని ప్రారంభిస్తే, నెటిజన్స్‌లో అనేక మంది ఈ బ్లాగ్‌ని చూసే వీలు ఉన్నందున ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి. ఇక్కడ ఆన్‌లైన్‌లో మీ బ్లాగ్‌ని ప్రాచుర్యాన్ని పొందేలా చేయడమెలాగో తెలుసుకుందాం.

**బ్లాగింగ్‌ని ప్రారంభించిన తర్వాత ...** మీరు ఒక బ్లాగ్‌ని ప్రారంభించిన తర్వాత అనేక విషయాలను షేర్ చేసుకుంటూ బ్లాగ్ పదిమందికి చేరేలా కృషి చేస్తుంటారు. మీరు బ్లాగ్ నిర్వహణలో తప్పుడు ట్రాక్‌లో పడేలా చూసుకోకూడదు. ఉదాహరణకు మీరు బ్లాగింగ్ చేసే క్రమంలో పోటీని తట్టుకోలేక .. అలాగే సరైన సమాచారాన్ని ఇవ్వలేక పోవడం వలన మీ బ్లాగ్‌కు రీడర్‌షిప్ తగ్గిపోతుంది. ముఖ్యంగా మార్కెట్‌కు తగ్గ విధంగా మీ బ్లాగ్ ఎవరి కోసం ప్రారంభించారో వారికి అవసరమైన అంశాలు ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్‌డేటెడ్‌గా ఉంటూ అనేక విషయాలు నిత్యం పోస్ట్ చేస్తూ ఉండాలి. అప్పుడే మీరు రేసులో ముందంజలో ఉంటారు. లేదంటే ఒకసారి వెనుకపడితే అది అలాగే కంటిన్యూ అవుతూ ఉంటుంది. బ్లాగింగ్‌ను మొదలు పెట్టే ముందే

---

**✍ సమాచారం -- గూగుల్ సెర్చ్ కాకూడదు ...**

మనం ఒక అంశంపైన బ్లాగ్‌ని మొదలు పెట్టాం. దానికి సంబందించిన అనేక విషయాలను డెప్త్‌గా అందించే ప్రయత్నం చేయాలి. మన టార్గెట్ నెటిజన్స్‌కు అవసరమైన సమాచారం పూర్తిస్థాయిలో మన బ్లాగ్‌లో ఉండేలా చూసుకోవాలి. ఇంటర్నెట్‌ను ఒక సోర్స్‌గా మాత్రమే వాడుకోవాలి. అంతే కానీ మొత్తం ఇంటర్నెట్ ద్వారానే సమాచారాన్ని కాపీ చేసి మన బ్లాగ్ ద్వారా అందిస్తే, మనం కాపీ కొడుతున్నట్టు సులువుగా అర్థమవుతుంది. తద్వారా ట్రాఫిక్ ఉండదు. అలా ఎప్పటికీ చేయకూడదు. గూగుల్ సెర్చింగ్ ద్వారా దొరికే సమాచారాన్ని మనం ఇస్తే పెద్దగా విలువ ఉండదు కదా. అ సమాచారాన్ని నెటిజన్స్ గూగుల్ ద్వారా వారే అందిస్తారు. ఇందులో మన ప్రత్యేకత ఏమి ఉంటుంది. మనం ఏ అంశంపై బ్లాగ్‌ని నిర్వహిస్తున్నామో దాని గురించిన సమాచారం చాలా అప్‌డేటెడ్‌గా ఉండాలి



... చాలా ప్రత్యేకంగా ఉండాలి. నెటిజన్స్‌కి 100 శాతం ఉపయోగపడేలా ఉండాలి. సమాచారాన్ని సంబందిత ప్రొఫెషనల్స్‌తో మాట్లాడి బ్లాగర్స్ సేకరించి పోస్ట్ చేయాలి. మనం అందించే సమాచారం కొంతంలో కొంత ఉపయోగపడే విధంగా ఉండాలి. మిస్‌గైడ్ చేసేలా ఉండకూడదు. ప్రతి ఒక్కరు నెట్ ద్వారానే సమాచారాన్ని అటు, ఇటుగా మారుస్తూ అందిస్తూ ఉండటం వలన ప్రయోజనం ఏమి ఉంటుంది. అందుకే ఆఫ్‌లైన్‌లో హార్డ్‌వర్క్ చేయాలి .. సమాచారం సోర్స్ ఎక్కడ ఉందో అక్కడికే వెళ్లి దాని లోతును చూసి పూర్తి స్థాయిలో అందించే ప్రయత్నం చేయాలి. అప్పుడే బ్లాగ్‌కు విపరీతమైన క్రేజీ వస్తుంది. మంచి బ్లాగర్‌గా గుర్తింపును పొందుతారు.

సక్సెస్‌ఫుల్ బ్లాగర్ మారాలంటే పాటించాల్సినవి ఏమిటి ...?

**పేరు క్యాచీగా ఉండాలి ...**

బ్లాగ్‌కోసం మీరు రిజిష్టర్ చేసే పేరు క్యాచీగా ఉండాలి. సింపుల్‌గా ఉంటూనే సులువుగా ఇతరులు స్పెల్ చేసేలా, గుర్తు పెట్టుకునేలా ఉండాలి. పదాలు యూనివర్సల్‌గా ఉంటే మంచిది. పొడగాటి పేర్లు, ఆసక్తి కల్గించని, వాడుకలో లేని పదాలను ఉపయోగించ కూడదు. బ్లాగ్ పేరు క్యాచీగా ఉండాలి. మీరు దేని కోసం బ్లాగ్‌ని ప్రారంబిస్తున్నారో, అ విభాగానికి సంబందించిన పదాలు అయి ఉంటే బాగుంటుంది. అదే విధంగా అవి కూడా కీలకమైన కీవర్డ్‌లుగా ఉంటే మరీ మంచిది. తద్వారా "Search engine optimization work" కొంతలో కొంత తగ్గుతుంది. క్యాచీ పదాల ద్వారా సెర్చిఇంజన్ మీ వెబ్‌సైట్‌ని మొదటి పేజీలోనే డిస్‌ప్లే చేసే ప్రయత్నం చేస్తుంది. తద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా మీ బ్లాగ్ అనేక మందికి చేరే వీలు ఉంటుందని గ్రహించగలరు.

**బ్లాగ్ లోగో ...** మంచి పేరుని నిర్ణయించుకున్న తర్వాత ఏమి చేయాలి. మీ బ్లాగ్‌కు ఒక మంచి లోగో తయారు చేసుకోవాలి. లోగో కూడా మనం చేసే పనిని చాలా ప్రొఫెషనల్‌గా తెలియచేసేలా ఉండాలి. లోగో డిజైన్ కోసం ఆన్‌లైన్‌లో పలు రకాల వెబ్‌సైట్స్ ఉన్నాయి. లోగో ఇతరులను కాపీ కొట్టినట్టు కాకుండా కాస్త క్రియేటివ్‌గా ఉండేలా చూసుకోవాలి.

**బ్లాగ్‌లో ఉపయోగించే కలర్స్ ...** మీరు బ్లాగ్‌ని డిజైన్ చేయడం మొదలు పెట్టిన తర్వాత పలు రకాల అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. పేరు, లోగోతో పాటుగా బ్లాగ్ డిజైనింగ్‌లో ఉపయోగించే కలర్స్ చూడ చక్కగా ఉండాటి. బ్లాగ్ మొత్తం చక్కగా కన్పించేలా ఉండాలి. బ్యాక్‌గ్రౌండ్ కలర్ వలన బ్లాగ్ సృష్టంగా కన్పించేలా ఉండాలి కానీ కలర్ నెటిజన్స్ ఇబ్బంది పెట్టకూడదు. మనం ఎంచుకునే కలర్‌ని బట్టే విజువల్ అప్పీల్ ఉంటుందనేది గ్రహించాలి. స్ట్రైకింగ్ కలర్స్ లేకుండా చూడండి.

**సింపుల్ కానీ బెస్ట్‌గా ఉండాలి ...**

మన బ్లాగ్ సింపుల్‌గా ఉండాలి .. కానీ బెస్ట్‌గా ఉండాలి. బ్లాగ్‌లోని మొదటి పేజీలోని కొంత మంది అనేక రకాల లింక్స్, పోటోలు, వీడియోలు ఇతర లింక్స్ , విపరీతంగా యాడ్స్ పోస్టింగ్ .. ఇలా చూడగానే వెగటు పుట్టేలా ఉంటుంది. ఒకేచోట విపరీతంగా మొత్తం డేటా ఉంచడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. డిస్‌ప్లే అయ్యే పేజీ చక్కగా ఉండాలి. మనం నెటిజన్స్‌కు బ్లాగ్ ద్వారా ఏమి చెప్పాలనుకున్నామో దాన్నే సూటిగా సుత్తి లేకుండా తెలియచేసేలా మనం పేజీలోని లింక్స్ ఉండాలి. అ లింక్స్‌ను నావిగేట్ చేస్తూ కావాల్సిన సమాచారాన్ని పొందుతూ ఉంటారు.

**సులువుగా నావిగేట్ చేసుకునేలా ఉండాలి ...**

బ్లాగ్‌లో సమాచారాన్ని ఇస్తూ ఉంటాం. ఈ సమాచారాన్ని సులువుగా నావిగేట్ చేసుకునేలా ఉండాలి. సమాచారాన్ని అందించే విధానం కూడా ఇది వరకు చెప్పుకున్నట్టు సింపుల్‌గా ఉండాలి. అలాగే సమాచారం అందించే లింక్స్ కూడా ఎక్కువగా ఉండకుండా చూడండి. సమాచారం సరైన పద్దతిలో అందించాలి. ఒక సమాచారం అందించినప్పుడు దానికి సంబందించిన ఇతర లింక్స్ కూడా అక్కడే కన్పించేలా ఉండాలి. మొత్తం బ్లాగ్‌ని సులువుగా నావిగేట్ చేసుకునేలా ఉండాలి. బ్లాగ్ యొక్క మొత్తం సైట్ మ్యాప్‌ని కూడా ఉంచండి. తద్వారా సులువుగా సైట్‌లో ఏమి ఉందో తెలుస్తుంది.

**రెగ్యులర్ పోస్టింగ్ ...**

బ్లాగర్స్ గమనించాల్సిన ముఖ్యమైన వాటిలో ఇది ఎంతో ప్రాముఖ్యత కలిగింది. ముఖ్యంగా బ్లాగ్‌కు గుండెకాయ వంటిది. రెగ్యులర్‌గా బ్లాగులో సమాచారాన్ని పోస్ట్ చేయడం. చాలా సింపుల్ మనం పది మందితో క్రమం తప్పకుండా కలివిడిగా ఉంటే మనకు అదే రీతిలో లాభాలు కూడా ఉంటాయి. ఇంకా చెప్పాలంటే మనం నిరంతరం అప్‌డేట్ అవుతూ ఉంటేనే మన మెదడు కూడా చురుగ్గా పనిచేస్తుంది. దేనితో సంబంధం లేకుండా ఉన్నట్టు ఉంటే ఏమి అవుతుంది ... మనం కూడా అప్‌డేట్ అవ్వకుండా ఉంటాం. మనం బ్లాగ్ కూడా మన మాదిరిగానే. అందులో నిరంతరం కంటెంట్ ఉంచడం ద్వారానే బ్లాగ్ గురించి పది మంది పట్టించుకుంటారు. బెల్లం చుట్టూ ఈగలు అనే సామెత మనందరికి తెలిసిందే కదా. కావున రెగ్యులర్‌గా కంటెంట్‌ను మీ బ్లాగ్‌లో పోస్ట్ చేయాలి.

**ప్రకటనలు గురించి ...**

బ్లాగ్ మొదలు పెట్టిన తర్వాత తెలుసుకోవాల్సిన మరో ముఖ్య అంశం. ప్రకటనల గురించి... మన బ్లాగు గురించి ఆన్‌లైన్‌లో పబ్లిసిటీ చేస్తూ ఉండాలి. అలాగే మన బ్లాగ్‌లోకి కూడా పలు మార్గాల్లో వచ్చే ప్రకటనలు కూడా తీసుకోవాలి. ముఖ్యంగా గూగుల్ అందించే యాడ్‌సెన్స్, తెలిసిన వారి దగ్గరనుంచి ప్రకటనల సేకరణ, మైక్రోసాఫ్ట్ యాడ్స్ , అఫ్లియేట్స్ ద్వారా వచ్చే ప్రకటనలు .. ఇలా పలు విధాలుగా యాడ్స్ సేకరించడం ద్వారా మీకు ఆదాయం



వస్తుంది. అలాగే యాడ్స్‌ను వెబ్‌సైట్స్‌లో ఉంచడం కూడా ఒక కళే అని చెప్పాలి. ప్రతిచోట యాడ్స్‌ను ఉంచి నెటిజన్స్‌కు ఇబ్బంది కలిగించకూడదు. అలాగే మీ బ్లాగ్‌ని కూడా గూగుల్ యాడ్‌వర్డ్స్ ద్వారా, సోషల్ మీడియాలోను పబ్లిసిటీ చేసేలా ప్లాన్ చేసుకోవాలి.

### ఇతర బ్లాగ్స్ , సైట్స్‌లో కామెంట్స్ చేయడం ...

ఇతర బ్లాగ్స్ గురించి కానీ వారు చేసే వర్క్ గురించి అనవసరంగా కామెంట్ చేయడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఇతర బ్లాగ్స్‌లో అరోగ్యకరమైన వాతవరణం ఉండేటా కామెంట్ చేయాలి. మన కామెంట్స్ హుందాగా ఉండాలి. అలాగే ఇతర బ్లాగర్స్‌తో స్నేహంగా ఉండటం వలన పబ్లిసిటీ పరంగా ఒకరికొకరు సహకరించుకునే వీలు ఉంటుంది. ఇతర బ్లాగులు, సైట్స్‌లో కామెంట్స్ రూపంలో ఉపయోగపడే విషయాలను ఉంచడం ద్వారా మంచి పేరు వస్తుంది. అలాగే సోషల్ మీడియాలో కూడా కామెంట్స్ చేస్తూనే అక్కడ మీ బ్లాగ్ లింక్‌ను కూడా ఇవ్వండి.

### రిప్లై ఇవ్వాలి ...

మనం ఒక బ్లాగ్ నిర్వహిస్తుంటే అన్నింటికీ సిద్ధంగా ఉండాలి. మాకు సమయం లేదని చెప్పడం కానీ లేదా మేం చెప్పిందే వినాలి .. సందేహాలు అడగవద్దు .. అనవసరంగా నన్ను డిస్టర్బ్ చేయవద్దు, నేను చాలా బిజీగా ఉంటాను .. వంటి మాటలు చెప్పడం ద్వారా మన బ్లాగ్‌కు వచ్చే నెటిజన్స్ మన పట్ల పూర్తిగా నమ్మకాన్ని కొల్పోవడం జరుగుతుంది. ఒక బ్లాగ్‌ని నిర్వహిస్తుంటే తప్పకుండా బ్లాగ్ ద్వారా కమ్యూనికేషన్ చేస్తుంటాం. కావున మనం అందించే సమాచారానికి వచ్చే రెస్పాన్స్‌కు మనం తప్పకుండా ప్రతిస్పందించాలి లేదంటే మనం బ్లాగ్ నిర్వహిస్తూనే ఉంటాం .. కానీ కొంత కాలానికి మన వ్యాసాలకు స్పందించే వారు ఉండరు. బ్లాగర్స్ తప్పకుండా తమ బ్లాగులలో మీ పాఠకుల నుంచి వచ్చే సమాచారానికి స్పందించడం ద్వారా బ్లాగ్ మరింత ప్రాచుర్యాన్ని పొందుతుంది.

బ్లాగులలో కొంత మంది నెగిటివ్ కామెంట్స్ చేస్తూ ఉంటారు వాటికి కూడా పాజిటివ్‌గానే స్పందించాలి. కొంత మంది పలు రకాల ప్రశ్నలు వేస్తూ ఉంటారు. వాటికి సమాదానాలు ఇచ్చే ప్రయత్నం చేయాలే కానీ తప్పించుకునే ప్రయత్నం చేయకూడదు.

### సమాచారం ఎక్స్‌క్లూజివ్‌గా ఉండాలి ...

ఆన్‌లైన్‌లో నేడు అనేక మంది బ్లాగర్స్ సమాచారాన్ని అందిస్తున్నారు. అయా బ్లాగ్‌లను గమనిస్తూ ఉండాలి. బ్లాగులలో మనం అందించే సమాచారం ప్రత్యేకతను కలిగి ఉండాలి. ఇది వరకే ఇంటర్నెట్‌లో లబించే సమాచారమైతే ప్రయోజనం ఏమి ఉంటుంది. కావున మీరు ఇచ్చే సమాచారం నెటిజన్స్‌ను ఎట్రాక్ట్ చేయాలి .. వారిలో మీ వ్యాసాల పట్ల ఆసక్తిని పెంచేలా ఉండాలి. అప్పుడే బ్లాగ్‌కు మంచి ట్రాఫిక్ వస్తుంది... త్వరగా పాపులర్ అవుతుంది.

### మీ వ్యూ పాయింట్ అదిరిపోవాలి...

ఆన్‌లైన్‌లో ఇది వరకు చెప్పుకున్నట్టు అనేక మంది అనేక అంశాల గురించి సమాచారం ఇస్తూ ఉంటారు. అయితే కొంత కాలానికి మనం అందించే సమాచారం ఇది వరకే ఇచ్చామనే ఫీలింగ్ రావచ్చు. అలా వచ్చినప్పటికీ ప్రస్తుత పరిస్థితులను బట్టి క్రియేటివ్‌గా అందించే ప్రయత్నం చేయాలి. ఉదాహరణకు టెక్నాలజీపైన అనేక బ్లాగ్స్ ఉన్నప్పటికీ .. మీరు అందించే టెక్నాలజీ సమాచారం ఇతరుల కంటే బిన్నంగే వేరే కోణాల్లో ఇచ్చే ప్రయత్నం చేయాలి.

ఉదాహరణకు ప్రస్తుతం ఉన్న బర్నింగ్ టాపిక్ సైబర్ సెక్యూరిటీ, ఫేస్‌బుక్ ద్వారా సమస్యలు ... ఇలా కొన్నింటిని ఎంచుకుని వాటిపై అప్‌డేటెడ్ సమాచారం ఇచ్చే ప్రయత్నం చేయాలి. ఇవే టాపిక్స్‌ను మీ క్రియేటివిటీని ఉపయోగించి ఇతరుల కంటే బిన్నంగా ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి.

### అర్టికల్ పబ్లిష్ చేసే ముందుగా ...

ఆన్‌లైన్‌లో నిత్యం అప్‌డేట్స్ చేస్తూ ఉంటాం. కావున సమయం సరిపోదు. టైమ్ మేనేజ్‌మెంట్ చేస్తూనే వ్యాసాలను పోస్ట్ చేస్తూ ఉండాలి. ఆన్‌లైన్‌లో వ్యాసాలను పోస్ట్ చేసే ముందు అర్టికల్‌ను పూర్తిగా చెక్ చేయాలి. ప్రత్యేకంగా ఒకసారి రీడర్‌గా చదివి వ్యాసం ఎలా ఉందో అంచనా వేసుకోవాలి. ముఖ్యంగా ప్రూఫ్ రీడింగ్ చేయడం చాలా అవసరమని గుర్తించాలి. చాలా మంది బ్లాగర్స్ నేరుగా వ్యాసాన్ని టైప్ చేసిన వెంటనే పోస్ట్ చేస్తుంటారు.

### ఇమేజ్‌లను వాడి చూడండి ...

ఆన్‌లైన్‌లో వ్యాసాలను పోస్ట్ చేయడం మంచిదే. కానీ ఎప్పుడూ వ్యాసాలే కాకుండా కాస్త డిఫరెంట్‌గా ఇమేజ్‌లతో కూడిన వ్యాసాలను కూడా ఇవ్వాలి. అదే విదంగా వ్యాసాలను బట్టి వాటికి సరిపడే ఇమేజ్‌లను అర్టికల్‌తో పాటు ఇవ్వాలి. ఇమేజ్‌లు చూడగానే నచ్చే విధంగా ఉండాలి. ప్రాక్టికల్ గైడ్స్, how to guides .. వంటివి

### బ్లాగర్ నెటిజన్స్‌తో కలిసిపోవాలి ...

అనేక మంది బ్లాగర్స్ ఆన్‌లైన్ ద్వారా తమకు తెలిసిన విషయాలను షేర్ చేసుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో బ్లాగర్స్ నెటిజన్స్‌తో టచ్‌లో ఉండాలి. వారితో ఫీడ్‌బ్యాక్ తీసుకుంటూ బ్లాగ్‌ని మరింత గొప్పగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలి. మనం నిరంతరం బ్లాగ్‌లో మన గొప్పలు చెప్పుకుంటూ నేనొక్కడినే బ్లాగ్ ద్వారా సమాచారాన్ని ఇస్తున్నాను అంటూ ... పోస్ట్‌లు పెట్టడం ద్వారా ఎటువంటి ప్రయోజనం ఉండదు. నెటిజన్స్‌తో కలిసిపోవాలి .. వారి సందేహాలకు సమాధానాలు చెప్పాలి .. మన గురించిన పోస్ట్‌లు తగ్గించుకోవాలి. బ్లాగ్ ద్వారా మనం ఏమి చేస్తున్నామో .. మన ప్రొఫైల్‌లో ఉంచితే సరిపోతుంది.

మన బ్లాగ్ మన చేతిలో ఉంది కదా అని ఎప్పుడూ మన గురించి గొప్పలు పోస్ట్ చేయడం వలన నెటిజన్స్‌కు అసహ్యం వేస్తుంది. కొంత కాలానికి మన బ్లాగ్ మీదే విరక్తి వస్తుంది. మన బ్లాగ్ ఒక శక్తివంతమైన టూల్‌గా ఉండాలి. పది మందికి ఉపయోగపడేలా ఉండాలి. నెటిజన్స్ కామెంట్స్‌ను పాజిటివ్‌గా తీసుకోవాలే కానీ వారిని మనం తిరిగి నీవెంత అంటూ కామెంట్ చేయకూడదు. మన చేతిలో మాధ్యమాన్ని పిచ్చోడి చేతిలో రాయిలా చేసుకోకుండా ఉంటే మరీ మంచిది.

ఇచ్చినప్పుడు టెక్స్ట్ కంటే ఎక్కువగా ఇమేజ్‌లు ఇచ్చి చూడండి. అవసరం ఉన్న చోట అర్టికల్‌ను బట్టి స్క్రీన్‌షాట్స్‌ని కూడా ఉపయోగించండి.

**కాంటెస్ట్‌లు .. కాన్ఫరెన్స్‌లు ...**

బ్లాగ్‌కు వస్తున్న స్పందనను బట్టి ఇటువంటి ప్లాన్ చేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పాఠకుల మధ్య కాంటెస్ట్‌లు నిర్వహించడం .. బహుమతులు ఇవ్వడం వంటివి చాలా ఆసక్తిగా ఉంటాయి. చాలా మంది బ్లాగులలో ఇటువంటి వుండవు. అలాగే బ్లాగ్‌ని పాపులర్ చేయాలంటే ఆఫ్‌లైన్‌లో కూడా సమావేశాలు నిర్వహించి కంటెంట్‌ను పదిమందికి చేరేలా చూడాలి. సమావేశాల ద్వారా మన బ్లాగ్ చదివే వారు ఒకచోట చేరి వారి సలహాలు, సూచనలు అందిస్తారు. అలాగే బ్లాగుకు సంబందించిన సమావేశాలు ఉంటే వాటిలో పారిస్టిసిపేట్ చేయాలి. ఉదాహరణకు మీరు ఎడ్యుకేషనల్ బ్లాగ్‌ని నిర్వహిస్తుంటే ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్‌లలో మీరు కూడా పార్టిసిపేట్ చేయాలి. ఆన్‌లైన్ బ్లాగ్‌ను ఆఫ్‌లైన్‌లో కూడా ప్రమోట్ చేయడం ఎంతైనా అవసరం.

**చెప్పాలనుకునే దాన్ని బట్టి ...**

బ్లాగ్‌లో పోస్ట్ చేయాలనుకునే అంశాన్ని బట్టి అర్టికల్‌ను తయారు చేయండి. అర్టికల్ మరీ పొడువుగా లేదా మరీ తక్కువగా కాకుండా చెప్పాలనుకునే విషయాన్ని నెటిజన్స్‌కు అర్థమయ్యేలా సులువుగా చెప్పాలి. అంశాన్ని బట్టి అర్టికల్‌ను ఇచ్చే విదానం మార్చుకోవాలి.

**ఆర్ఎస్ఎస్ ఫీడ్స్ - ఇమెయిల్ న్యూస్ లెటర్స్ ...**

బ్లాగులను నిర్వహించే ప్రతి ఒక్కరు ఆర్ఎస్ఎస్ ఫీడ్స్‌ను తప్పకుడా ఉపయోగిస్తుంటారు. బ్లాగ్‌లో మనం అందించే ఫీడ్స్ రీడర్‌కు అందాలంటే వీటిని బ్లాగులో చేర్చాలి. ఫీడ్ బర్నర్ వంటి వాటిని ఉపయోగించండి. వీటి ద్వారానే కాకుండా ఇమెయిల్ ద్వారా కూడా సబ్‌స్రైబ్ చేసుకునే అప్షన్ ఇవ్వాలి. బ్లాగ్ అప్‌డేట్స్ రీడర్‌కు రెగ్యులర్‌గా వెళ్లతుంటాయి.

**ఇతర బ్లాగులలోని టెక్నికల్ విషయాలు ...**

ఇతర బ్లాగులతో స్నేహంగా ఉండే ప్రయత్నం చేస్తేనే మంచిది. సాదారణంగా బ్లాగులలో నిరంతరం డేటాను ఇస్తూ ఉంటాం. అలాగే రీడర్స్ ఎక్కువ మంది లాగిన్ అయినప్పుడు లేదా ఇతర టెక్నికల్ ప్రాబ్లమ్స్ వలన బ్లాగు ఓపెన్ కాకుండా ఉండే వీలుంది. తరుచుగా "404 problem, page not found .. వంటి సమస్యలు వస్తుంటాయి. వీటితో పాటుగా బ్రోకెన్ లింక్స్ సమస్యలు, ఇతర డిజైన్ సమస్యలు ఏవేని ఉంటే కూడా గుర్తిస్తూ ఉండాలి. ఇటువంటి సమస్యలు ఇతర బ్లాగులలో ఉంటే వారి దృష్టికి తీసుకు వెళ్లండి.

**ఇమెయిల్ పంపే సమయంలో ...**

చాటింగ్, సోషల్ మీడియా , వాట్సాప్ .. వంటివి వచ్చినప్పటికీ ఇమెయిల్ ద్వారానే కమ్యూనికేట్ చేయడం సౌకర్యంగా ఉంటుంది. ఇమెయిల్ పంపే సమయంలో తప్పకుండా కింద మన పూర్తి వివరాలు తెలియచేయాలి. వీటిని డిఫాల్ట్‌గా ఒకే సారి సేవ్ చేసి




పెట్టుకుంటే కామన్‌గా ప్రతి మెయిల్‌కు కన్పిస్తూ ఉంటుంది. ఇక్కడ ముఖ్యంగా మీరు పంపే ప్రతి ఇమెయిల్‌లోను తప్పకుండా కింద బ్లాగ్ నేమ్, బ్లాగ్ వెబ్ అడ్రస్ ఉండేలా చూడండి.

**బ్లాగ్ కమ్యూనిటీలో యాడ్ చేయండి ...**

బ్లాగింగ్ వరల్డ్‌లో అనేక రకాల బ్లాగు కమ్యూనిటీలు ఉన్నాయి. ఇక్కడ మీ బ్లాగుని యాడ్ చేసుకోవడం ద్వారా మీ బ్లాగు గురించి అక్కడకి వచ్చే నెటిజన్స్‌కు తెలుస్తుంది. సెర్చిఇంజన్ సబ్‌మిషన్ మాదిరిగానే ఇలా చేయడం కూడా మంచి ఫలితాన్ని ఇస్తుంది.

**అనేక లింక్స్ కాకుండా ..**

మీరు ఏ విభాగంలో బ్లాగుని నిర్వహిస్తున్నారో .. అ విభాగానికి సంబందించిన వ్యాసాలు అందిస్తూ ఉండండి. ఎక్కువ రకాల లింక్స్‌ను ఇవ్వకుండా మనం చెప్పాలనుకునే దాన్ని సింపుల్‌గా చెప్పాలి. ప్రస్తుతం రీడర్స్‌కు ఏమి అవసరమో గుర్తించి దానికి సంబందించిన వ్యాసాలు మాత్రమే ఇవ్వాలి. అవసరం లేని విషయాలను ఇవ్వడం వలన ప్రయోజనం ఉండదు. అలాగే ఇచ్చే అర్టికల్స్ రీడర్స్ నాలెడ్జిని పెంచేలా ఉండాలి.

**సోషల్ మీడియాలో షేరింగ్ ...**

మీరు నిర్వహించే బ్లాగును నెటిజన్స్‌కు తెలియచేయాలంటే వారు ఎక్కడ ఉన్నారో అక్కడికి వెళ్లాలి. నేడు సోషల్ మీడియాలో అనేక మంది చేరుతున్నారు. నిత్యం లక్షల మంది ఫేస్‌బుక్‌లో లాగిన్ అవుతున్నారు. ఫేస్‌బుక్ లేదా ఇతర సోషల్ మీడియా వెబ్‌సైట్స్‌లో కూడా మీ వెబ్‌సైట్ గురించి ప్రచారం చేసుకోండి. మీరు అనేక విసయాలను బ్లాగులలో ఇస్తూ ఉంటే వాటిని ఫేస్‌బుక్‌లో కూడా షేర్ చేసుకుంటే అక్కడ ఉండే మీ స్నేహితులకు కూడా తెలుస్తుంది. ఇలా గూగుల్ ప్లస్, ట్విట్టర్ .. వంటి పలు సైట్స్‌లలో కూడా మీ బ్లాగు గురించి వివరిస్తూ పోస్ట్ చేయండి.

**SEO ఫ్రెండ్లీగా ...** బ్లాగుని డిజైన్ చేసే సమయంలోనే

SEO ఫ్రెండ్లీగా ఉండేలా తయారు చేయాలి. సిఎంఎస్ టూల్స్‌లో మనం ఎంచుకునే థీమ్ SEO ఫ్రెండ్లీనా కాదా చూడండి. అనేక థీమ్స్ ఆన్‌లైన్‌లో ఉంటున్నాయి. మీరు వాడే సిఎంఎస్ థీమ్స్‌ను సరిగ్గా సెలెక్ట్ చేసుకుని తర్వాత కస్టమైజ్ చేసుకోవాలి.

### ముఖ్యమైన లింక్స్‌ను సరిగ్గా ...

కొన్ని బ్లాగులలో contact us page ఎక్కడ ఉందో వెతకాల్సిన ఉంటుంది. ఇలా కాకుండా ముఖ్యమైన లింక్స్‌ను అన్నింటిని వెబ్‌సైట్‌లో ఉంచాలి. వాటిని చక్కగా అర్గనైజ్ చేసుకోవాలి. అలాగే ఒక home పేజీ మాత్రమే అందంగా కాకుండా ఇతర పేజీలోకి వెళ్లినప్పుడు కూడా బ్లాగ్ పేజీలు చక్కగా కన్పించాలి.

### టెక్స్‌ట్ రీడబుల్‌గా ఉండేలా చూసుకోవాలి ...

అర్టికల్‌ను చక్కగా రాయడమే కాకుండా దాన్ని డిజైన్ చేయడంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి రీడబుల్ ఫాంట్‌ని ఉపయోగించాలి. అలాగే ఫాంట్ సైజ్ మరీ చిన్నగా లేకుండా చూసుకోవాలి. హెడ్డింగ్స్‌ను హైలెట్ చేసుకోవాలి. ప్రతి పేరాకు ఒక లైన్ గ్యాప్ ఇవ్వాలి. అలాగే ఇమేజ్‌లను ఉంచినప్పుడు , ఇమేజ్‌లపై టెక్స్‌ట్ లేకుండా చూడాలి. ఇమేజ్, టెక్స్‌ట్ ఉంచినప్పుడు రెండింటిని చక్కగా అలైన్‌మెంట్ చేయండి. అవసరమైన చోట పలు ఇతర లింక్స్‌ను కూడా ఇవ్వండి. టెక్స్‌ట్ మధ్యలో యాడ్స్ రాకుండా చూడాలి. యాడ్స్‌ను హారిజాంటల్‌గా లేదా వర్టికల్‌గా ఇచ్చే ప్రయత్న చేయండి. యాడ్స్ కన్పించే విదానం కూడా చక్కగా ఉండాలి.

### సబ్జెక్ట్ నిపుణులతో కూడా వ్యాసాలు ...

బ్లాగు అంటే ఒక్కరు లేదా ఇద్దరే రాయాలని కాదు. మీ బ్లాగులో ఇచ్చే కంటెంట్‌ను సబ్జెక్ట్ నిపుణులతో కూడా సంప్రదించి వారితో కూడా రాసే ప్రయత్నం చేయాలి. ఒక అంశం గురించి రాయాలంటే అ అంశంపై పట్టున్న వారిని సంప్రదించి వారి ద్వారా మంచి వ్యాసాలు రాయండి. వారు బ్లాగుకు సలహాదారులుగా ఉన్నారని బ్లాగులో తెలియచేయండి. ఇలా చేస్తే బ్లాగుకు పేరు వస్తుంది. ఎప్పుడు కూడా బ్లాగుకు పేరు రావాలి అప్పుడే మనకు మంచి పేరు వస్తుంది. ఎప్పుడే కానీ వ్యక్తి పూజ పనికిరాదు. అంతా నేనే ఏదో చేస్తున్నాను అనే భ్రమ కల్పించకూడదు. అలా చేయడం ద్వారా భవిష్యత్‌లో రీడర్స్ అంచనాలను చేరకపోతే ఒకసారిగా బ్లాగు




ప్రాచుర్యాన్ని కొల్పోయే పరిస్థితి వస్తుందని గ్రహించండి.

### బ్లాగు డిజైన్‌ను మారుస్తూ ఉండండి ...

బ్లాగు డిజైన్ ఎప్పుడూ ఒకేలా కాకుండా డిజైన్‌ను కూడా మారుస్తూ ఉండాలి. మీరు సిఎంఎస్ టూల్స్‌ను ఉపయోగిస్తుంటే ఎప్పటికప్పుడు కొత్త, కొత్త థీమ్స్ వస్తుంటాయి. అ థీమ్స్‌లో యూజర్ ఫ్రెండ్లీగా ఉన్న వాటిని ఎంచుకుని బ్లాగు డిజైన్‌ను మారుస్తూ ఉండాలి. మరీ తరుచుగా కాకుండా అప్పుడప్పుడు ఇలా చేస్తూ ఉండటం వలన రీడర్స్‌లో ఆసక్తి పెరుగుతూ ఉంటుంది.

### గూగుల్ ఎనాలటిక్స్ ...

గుగూల్ అందించే "Google Analytics" ద్వారా మీ సైట్‌ని స్టాటిస్టిక్స్‌ను ట్రాక్ చేస్తూ ఉండవచ్చు. దీని కోసం "Google Analytics" లో సైనప్ కండి. తర్వాత అక్కడ నుంచి బ్లాగ్ స్టాటస్‌ను ట్రాక్ చేయండి. దీని వలన మీ బ్లాగు వీక్‌నెస్ ఏమిటో కూడా తెలుస్తుంది. మీ బ్లాగు ట్రాఫిక్ ఎలా ఉందో తెలుసుకోవాలంటే అలెక్సా వెబ్‌సైట్‌ని ఉపయోగించండి.

### అర్టికల్‌లో ఉపయోగించే పదాలు కూడా ...

బ్లాగులో ఇచ్చే వ్యాసంలో హెడ్డింగ్స్, సబ్ హెడ్డింగ్స్ .. అర్టికల్‌లో ఉండే పదాలను చక్కగా ఉపయోగించాలి. ఇలా చేయడం ద్వారా మన అర్టికల్‌లో ఉండే పదాలను ఎవరేని కీవర్డ్స్‌గా ఉపయోగించి సెర్చింగ్ చేస్తుంటే మన బ్లాగే సెర్చి పేజీలో మొదటగా కన్పిస్తుంది. Search engine optimizaiton (SEO) లో ఇటువంటి టెక్నిక్స్ అన్నీ వస్తాయి. కావున బ్లాగర్ SEO గురించి కూడా తెలుసుకుని ఉండటం ద్వారా SEO టెక్నిక్స్ తన బ్లాగుకు అప్లై చేసుకుంటాడు.

### ఇతర బ్లాగులను కూడా గమనించాలి...

ఆన్‌లైన్‌లో ఉండే అనేక ఇతర బ్లాగులను కూడా గమనించాలి. బాగా ట్రాఫిక్ వస్తున్న బ్లాగును గమనించి .. అక్కడ ఏమి జరుగుతుందో చూడాలి.

### చివరగా కొన్ని ముఖ్య అంశాలు...

బ్లాగుని ప్రారంబించిన తర్వాత ముందుగా డిజైన్‌ను చక్కగా ఉండాలి. చెప్పాలనుకునే విషయాలు సూటిగా చెప్పాలి. అనేక రకాల లింక్స్ కాకుండా ఉపయోగపడే విధంగా ముఖ్యమైన లింక్స్‌ను మాత్రమే బ్లాగులో ఉంచాలి. అందించే సమాచారం ఎక్స్‌క్లూజివ్‌గా ఉండాలి. కాపీ పేస్ట్ చేయకుండా ఉండాలి. రెగ్యులర్‌గా అప్‌డేట్ చేస్తూ ఉండాలి. కనీసం ఒక రోజు కూడా ఐడియల్‌గా ఉంచకూడదు. అన్నింటికంటే ముఖ్యంగా బ్లాగును ప్రమోట్ చేస్తూ ఉండాలి. ఉన్న పరిస్థితులకు తగ్గ విధంగా ప్రమోట్ చేసుకోవాలి. ప్రస్తుతం సోషల్ మీడియా హవా నడుస్తున్న కారణంగా ఈ వెబ్‌సైట్స్‌లో ప్రమోట్ చేసుకోవడం మంచిది. కాలం మారే కొద్దీ మీరు కూడా మారుతూ ఉండాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో యాప్స్ వస్తున్నాయి కావున .. మీరు మీ వెబ్‌సైట్‌ను యాప్‌గా కూడా మార్చండి. తద్వారా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని కూడా సులువుగా మీరిచ్చే సమాచారం పొందవచ్చు. వెబ్‌సైట్ మొబైల్‌లో కూడా సులువుగా ఓపెన్ అయ్యేలా ఉండాలి.




# వర్డ్‌ప్రెస్ థీమ్స్ ఉచితంగా ... పేరు తెలుసుకుంటే సులువుగా డౌన్‌లోడ్ & ఇన్‌స్టాల్ చేయవచ్చు..!

✍ వెబ్‌సైట్‌ను డెవలప్‌మెంట్‌లో "Content Management System (CMS)" టూల్స్ చాలా కీలకంగా ఉంటున్నాయి. దీని గురించి గత సంచికలలో తెలుసుకున్నాం. వెబ్‌సైట్‌ను తయారు చేయడంలో ఉపయోగపడే వాటిలో "Wordpress, Zoomla, Drupal" అనే మూడు రకాల సాఫ్ట్‌వేర్స్ చాలా ప్రాచుర్యాన్ని పొందాయి. వీటిలో అత్యధిక శాతం మంది వర్డ్‌ప్రెస్‌ని ఉపయోగిస్తున్నారు. వర్డ్‌ప్రెస్‌ని ఉపయోగించడం గురించి తెలియచేస్తూనే వర్డ్‌ప్రెస్‌ద్వారా ఉన్న ముఖ్య సమస్య థీమ్స్ దొరకడం. దీని గురించి ఈ మాసం తెలుసుకుందాం.

వెబ్‌సైట్ డెవలప్‌మెంట్‌లో వర్డ్‌ప్రెస్ చాలా కీలకంగా ఉంటుంది. వర్డ్‌ప్రెస్‌ను వెబ్ సర్వర్‌లో ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత, నేరుగా లాగిన్ అయి వర్డ్‌ప్రెస్ ద్వారా వెబ్‌సైట్‌ను కావాల్సిన విధంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. వర్డ్‌ప్రెస్ గురించి బేసిక్ అంశాల గురించి పక్క పేజీలో బాక్స్‌లో చూడగలరు. వర్డ్‌ప్రెస్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత, దీన్ని ఉపయోగిస్తూ మనం వెబ్‌పేజీలను డిజైన్ & కస్టమైజ్ చేస్తాం. ఇది నేరుగా వర్డ్‌ప్రెస్‌ని ఇన్‌స్టాల్ చేసినా లేదా మనం స్పేస్ తీసుకున్న సర్వర్ నుంచే చేస్తాం. దీన్నే బ్యాక్ ఎండ్ అని పిలుస్తాం. మనం వర్క్ చేసిన తర్వాత అప్‌లోడ్ చేసిన వెంటనే అది ఫ్రంట్ ఎండ్ అంటే బ్రౌజర్‌లో కన్పిస్తూ ఉంటుంది.

### వర్డ్ ప్రెస్ థీమ్స్ గురించి ...

వర్డ్‌ప్రెస్‌ని ఉపయోగించి వెబ్ డిజైన్ & డెవలప్‌మెంట్ చేసే సమయంలో మనకు థీమ్స్ అనేవి ముఖ్య సమస్యగా ఉంటాయి. వర్డ్‌ప్రెస్ ద్వారా డిజైన్ చేసే ముందుగా మనకు అక్కడ లబించే థీమ్స్‌ను ఎంచుకోవాలి. ఈ థీమ్స్‌ను సెలెక్ట్ చేసుకున్న తర్వాత వాటిని ఉపయోగించే వెబ్ పేజీలను తయారు చేస్తాం. థీమ్స్‌తో పాటు పలు రకాల ఫీచర్స్‌ను అందించే ప్లగ్‌ఇన్స్ కూడా ఇక్కడ ఉంటాయి. ఉదాహరణకు ఫోటో గ్యాలరీ కావాలంటే అక్కడ లబించే ప్లగ్‌ఇన్‌ను సెలెక్ట్ చేసుకోవడమే. ఇలా పలు రకాలుగా వెబ్‌డిజైన్ చేయడంలో వర్డ్‌ప్రెస్ సహకరిస్తుంది.

### థీమ్స్‌తో ఉన్న సమస్య ఏమిటి ...

వర్డ్‌ప్రెస్‌లో అనేక థీమ్స్ మనకు కన్పిస్తుంటాయి. కొన్ని థీమ్స్ ఉచితంగా ఉంటే, మరికొన్నింటిని కొంత డబ్బులు చెల్లించడం ద్వారా కొనుగోలు చేయాలి. అలాగే ఆన్‌లైన్‌లో మనం థీమ్స్‌ను సెర్చింగ్ చేసి వాటిని కూడా ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో మీకు నచ్చిన థీమ్ ఏదేని వెబ్‌సైట్‌లో ఉంటే ముందుగా దాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. తర్వాత దీన్ని వర్డ్‌ప్రెస్‌ను ఉపయోగించే డాష్‌బోర్డ్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న ఈ థీమ్‌ను సెలెక్ట్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. వర్డ్‌ప్రెస్‌లో అనేక రకాల థీమ్స్ మనకు కన్పిస్తూ ఉంటాయి. ఈ థీమ్స్‌ను యాక్టివేట్ చేసిన తర్వాత కస్టమైజ్ చేసే సమయంలో పూర్తి స్థాయి ఫీచర్స్ మనకు కన్పించవు. పెయిడ్ థీమ్‌లోనే పూర్తి స్థాయి ఫీచర్స్ ఉంటాయనే మేసేజ్ మనకు కన్పిస్తూ ఉంటుంది. అంటే థీమ్‌ను ఇక్కడ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వర్డ్‌ప్రెస్ థీమ్స్‌లలో అనేకం అక్కడ కన్పిస్తున్నప్పటికీ వాస్తవంగా వాటిని కస్టమైజ్ చేసే సమయంలో మాత్రం అవి పూర్తి స్థాయిలో ఉపయోగపడవు. కానీ పెయిడ్ థీమ్స్ కాకుండా ఉచితంగా లబించే థీమ్స్ కూడా అనేకం ఉన్నాయి. వీటిని గుర్తిస్తే సరిపోతుంది. ఉచితంగా లభించే ఈ థీమ్స్‌ను తెలుసుకుని వాటిని యాక్టివేట్ చేయడం ద్వారా థీమ్‌ను పూర్తి స్థాయిలో కస్టమైజ్ చేసుకోగలం.

### ఉచితంగా అనేక వర్డ్ ప్రెస్ థీమ్స్...

రెస్పాన్సివ్ థీమ్స్, ఎస్ఈఓ ఫ్రెండ్లీ థీమ్స్ .. ఇలా అనేక థీమ్స్ వర్డ్ ప్రెస్ ద్వారా మనకు లబిస్తాయి. అక్కడ మనకు కన్పించే అనేక థీమ్స్ ఉచితంగానే ఉన్నప్పటికీ వాటిని యాక్టివేట్ చేస్తే మాత్రం

అందులోని కొన్ని ఫీచర్స్ మనకు కన్పించవు. అందుకే ఉచితంగా లభించే వాటిని తెలుసుకుని వాటిని ఇక్కడ లిస్ట్ చేస్తున్నాం.

వెబ్‌సైట్‌ను చక్కగా తీర్చిదిద్దడంలో ఉపయోగపడే అనేక థీమ్స్‌లో ముఖ్యమైన వాటిని పరిశీలిస్తే ... Twenty Sixteen, Luminescence Lite, Recepter, FluxiPress, BLDR, Celebrate, Responsive brix, Virtue, Ample Multipurpose Theme, Klasik, zAlive, Customizer, i – excel, Corpo, Attitude ... మొదలైన థీమ్స్ ఉపయోగపడతాయి. ఇక్కడ చెప్పుకునే థీమ్స్ పేరులను నేరుగా వర్డ్‌ప్రెస్‌లో అందుబాటులో ఉంటే అ పేరుతో సెర్చింగ్ చేయడం ద్వారా అ థీమ్‌ను పొందగలం. కొన్ని రకాల థీమ్స్‌ను "wordpress.org/themes" వెబ్‌సైట్‌లో సెర్చింగ్ చేయడం ద్వారా ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.ఉచితంగా లభించే థీమ్స్ పేర్లు తెలిస్తే వాటిని వర్డ్‌ప్రెస్‌లో వుంటే యాక్టివేట్ చేసుకుని కస్టమైజ్ చేసుకోగలం. లేదా వర్డ్‌ప్రెస్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఉచితంగా లభించే మరిన్ని వర్డ్‌ప్రెస్ థీమ్స్ ...

MultiPurpose, MesoColumn, zeeDynamic, SuevaFree, Terrifico, Duena, FreshLite, Fruitful, Clean Black, Codium Grid, Delighted, GreenPage, Shopping, Bearded, Neutro .. మొదలైన థీమ్స్ ద్వారా వెబ్‌సైట్‌ను కావాల్సిన విదంగా తయారు చేసుకోవచ్చు. ఇక్కడ అనేక థీమ్స్ పేర్లు ఇచ్చినప్పటికీ వీటిలో మీకు నచ్చిన థీమ్ లేదా మీ అవసరాలకు తగ్గ థీమ్ ఏమిటో గుర్తించాలి. అలా గుర్తించిన థీమ్‌ను యాక్టివేట్ చేసుకుని ఉపయోగించాలి. ఇంకా ఉచితంగా లభించే మరిన్ని థీమ్స్ లిస్ట్ ఇలా ఉంది ...


One Column, WP Jurist, ZeeMinty, Hannari, Writr, Hueman, Modern Real Estate,White Paper, Mountain Creek, ProMax, Time Turner , The Newswire, WiziApp ... మొదలైన థీమ్స్ పేర్లు ద్వారా అ థీమ్ ఎక్కడ ఉందో వర్డ్‌ప్రెస్‌లోనే సెర్చింగ్ చేయడం ద్వారా వాటిని పొందవచ్చు. వర్డ్‌ప్రెస్ సాఫ్ట్‌వేర్‌లోనే ఉంటే అక్కడే యాక్టివేట్ చేస్తే థీమ్ వాడుకలోకి వస్తుంది. ఇక నేరుగా మీరు వెబ్ పేజీల కోసం థీమ్‌ను కస్టమైజ్ చేస్తూ వెబ్‌డిజైనింగ్ చేయవచ్చు.అక్కడ లేకపోతే వర్డ్‌ప్రెస్ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు.

> "ఇంటర్నెట్ మొత్తం మీద 34 శాతం వెబ్‌సైట్స్ సిఎంఎస్ సాఫ్ట్‌వేర్స్‌ను అదారం చేసుకుని డెవలప్ చేసినవే. సిఎంఎస్ టూల్స్‌లో అత్యధిక శాతం వర్డ్‌ప్రెస్‌నే ఉపయోగిస్తున్నారు. డ్రుపాల్, జుమ్లా కంటే అధికంగా దీన్ని ఉపయోగిస్తున్నారు"

ఉచితంగా లభించే మరిన్ని వర్డ్ ప్రెస్ థీమ్స్ పేర్లను ఇక్కడ అందిస్తున్నాం. పైన చెప్పుకున్న వాటికి ఇవి అదనం ...

Twenty Fourteen, Asteria Lite, ButterBelly, Dark Orange, Dellow, Flounder, Inkness, Medicine, One Page, Osiris, Premium Style, Interface, Bunny, Looki Lite, Padhang, Radiant, Stork, Tonal, Vision, VRYN Restaurant ... ఇలా అనేక రకాల ఉచిత థీమ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. ఏ థీమ్‌ను ఉచితంగా లభిస్తుందో వాటి పేరు తెలియాలి. లేదంటే ప్రతి థీమ్‌ను ఉపయోగిస్తుంటే .. ఇది పూర్తిగా ఉచితం కాదు కొన్ని ఫీచర్స్ డబ్బులు చెల్లించాలి .. వంటి మేసేజ్‌లు చూస్తుంటాం. ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే వర్డ్‌ప్రెస్ థీమ్స్‌లో ఉచితంగా లభించేవి ఏమిటి .. వాటి పేర్లను ఇచ్చాం.. దీని వలన ఉచిత థీమ్స్ కోసం వెతకకుండా ఈ పేరు ద్వారా వాటిని పొందగలరు.

## వెబ్ డెవలప్‌మెంట్‌లో – వర్డ్‌ప్రెస్ ...




వెబ్‌సైట్ రిజిస్టర్ చేసుకున్న తర్వాత, వెబ్ స్పేస్ కూడా తీసుకుంటాం. దీన్నే వెబ్ హోస్టింగ్ అని కూడా పిలుస్తారు. సర్వర్‌లోనే మనం వెబ్ పేజీలు ఉంచడం ద్వారా వెబ్‌సైట్ ప్రపంచవ్యాప్తంగా అందరికీ కన్పిస్తుంది. సర్వర్‌లోనే ఇన్‌స్టాల్ చేసుకునే విధంగా పలు రకాల సిఎంఎస్ సాఫ్ట్‌వేర్స్ వచ్చాయి. వీటిలో వర్డ్‌ప్రెస్ ముఖ్యమైనది. ఈ సాఫ్ట్‌వేర్ నేరుగా సర్వర్‌లోనే ఉంటుంది కావున అక్కడే ఇన్‌స్టాల్ చేసుకోవాలి. సర్వర్ నుంచే (బ్యాక్ఎండ్) ఇన్‌స్టాల్ చేసిన ఈ వర్డ్‌ప్రెస్ ద్వారా వెబ్‌డిజైనింగ్‌ను చేస్తూ అప్‌లోడ్ చేస్తే అ పేజీలు సర్వర్‌లోనే అప్‌లోడ్ అవుతాయి. మనం వెబ్‌సైట్ నేమ్ టైప్ చేస్తే ఫ్రంట్ఎండ్‌లో (బ్రౌజర్‌లో) వెబ్‌పేజీలు కన్పిస్తాయి. వర్డ్‌ప్రెస్‌లో వెబ్‌డిజైన్ చేయాలంటే ముందుగా అక్కడ ఉండే రెడీమేడ్ థీమ్ లేదా వెబ్‌సైట్ టెంప్‌లేట్స్‌ను తీసుకుని వాటిని యాక్టివేట్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ థీమ్‌ను సులువుగా మీ వెబ్‌సైట్‌కు తగ్గ విదంగా కస్టమైజ్ చేసుకుంటే మీ వెబ్‌సైట్ రెడీ అవుతుంది. ఇక్కడ థీమ్‌ను కస్టమైజ్ చేయడం , వెబ్‌పేజీలను సృష్టించడం అంత సులువుగా ఉండదు. కాస్త ప్రాక్టీస్ చేయాలి. అప్పుడే సులువు అవుతుంది. లేదా యుట్యూబ్‌లో లభించే ట్యుటోరియల్స్‌ను ఒకసారి ఫాలో కావాలి. వెబ్‌పేజీలను తయారు చేయడంతో పాటుగా వెబ్‌పేజీలకు కావాల్సిన అదనపు హంగులన్నీ కూడా ప్లగ్‌ఇన్స్ ద్వారా పొందగలం. ఉదాహరణకు ఫీడ్‌బ్యాక్ ఫార్మ్, ఫోటో గ్యాలరీ, యుట్యూబ్ వీడియోల లింకింగ్, సోషల్ మీడియా లింకింగ్ ... ఇలా పని ఏదైనా ప్రతి అవసరానికి అనేక రకాల ప్లగ్‌ఇన్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిని వెతకడం, సరైన వాటిని ఇన్‌స్టాల్ చేసుకోవడం కాస్త టెక్నికల్ పరిజ్ఞానం ఉంటేనే చేయగలరు. కావును మీరు ఇప్పటికే టెక్నికల్ నాలెడ్జి ఉంటే వర్డ్‌ప్రెస్‌ను ఉపయోగించడం నెట్ ద్వారా లభించే ట్యుటోరియల్స్ ద్వారా నేర్చుకుండి.



# ఉచితంగా .. అండ్రాయిడ్ యాప్స్ – బెస్ట్ యాప్స్ గురించి...

✍ మొబైల్ కంప్యూటింగ్ పూర్తి స్థాయిలో వాడుకలోకి వచ్చింది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో స్మార్ట్ ఫోన్స్ రావడం, పలు అవసరాలను తీర్చే యాప్స్ అనేకం ఉండటం, ఇంటర్నెట్ యాక్సస్-వేగం పెరగడం ... ఇలా పలు కారణాల వలన మొబైల్ కంప్యూటింగ్ వేగంగా వాడుకలోకి వచ్చింది. మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో ఉచితంగా లభించే అండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ చాలా శక్తివంతంగా తయారైంది. గూగుల్ సంస్థ ఉచితంగా అందిస్తున్న ఈ ఓఎస్‌లో అనేక ఫీచర్స్ ఉన్నాయి. ఈ ఓఎస్ ద్వారా మన మొబైల్‌ను కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లాగా ఉపయోగించవచ్చు. మొబైల్ కీలకంగా ఉండేవి యాప్స్. ఈ యాప్స్ ద్వారానే అనేక పనులను సులువుగా నిర్వహించగలం. కావున మొబైల్ యూసర్స్‌కు ఉపయోగపడేలా అందుబాటులో ఉన్న అనేక యాప్స్ గురించి ప్రతి మాసం తెలుసుకుందాం.



అండ్రాయిడ్ శక్తివంతమైన ఓఎస్. అత్యధిక శాతం మొబైల్స్ ఈ ఓఎస్ ద్వారానే వస్తున్నాయి. యూసర్ ఫ్రెండ్లీగా ఉండటం వల్లనే ఈ ఓఎస్‌ను మొబైల్ తయారీదార్లు తమ మొబైల్స్‌లో ఇన్‌స్టాల్ చేసి అందిస్తున్నారు. ప్రస్తుతం లేటెస్ట్ లాలీపాప్ వెర్షన్ అందుబాటులో ఉంది. అండ్రాయిడ్ ఓఎస్‌లో పనిచేసే విధంగా

అందుబాటులో ఉండే అనేక యాప్స్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి పొందవచ్చు. గూగుల్ ప్లే స్టోర్ బెస్ట్ ప్లేస్. వేరే చోటి నుంచి యాప్స్‌ను సరిగ్గా పొందలేం. మీకు ఎటువంటి యాప్ కావాలన్నా ఈ ప్లే స్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోగలరు. గూగుల్ ప్లే స్టోర్‌లో దాదాపుగా ఒక మిలియన్‌కు పైగానే యాప్స్ అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో గూగుల్ అనేక సర్వీస్‌లను ఉచితంగా, కస్టమర్ టేస్ట్‌కు తగ్గ విధంగా అందిస్తున్న కారణంగానే నెంబర్‌వన్‌గా నిలిచింది. గూగుల్ ప్లే స్టోర్‌లో అనేక యాప్స్ ఉచితంగా లభిస్తున్నప్పటికీ, కొన్ని రకాల యాప్స్‌ను కొనుగోలు చేయాలి. గూగుల్ ప్లే స్టోర్ట్‌లో ఉన్న లక్షల కొద్ది యాప్స్ నుంచి మంచి వాటిని సెలెక్ట్ చేసుకోవడం కష్టమైన విషయం. రానున్న రోజుల్లో ప్రతి అవసరానికి మొబైల్ యాప్‌పైనే అదారపడేలా పరిస్థితి రావచ్చు. ఉదాహరణకు ఫ్లిప్‌కార్డ్ సంస్థ యాప్ ద్వారా కూడా షాపింగ్ చేయమని యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. మున్ముందఱు యాప్ ద్వారానే అర్డర్స్ తీసుకుంటామన్నా కూడా ఆశ్యర్య పోనవసరం లేదు. ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా కూడా షాపింగ్ చేయవచ్చు. అందుకే

యాప్స్‌కు ఉన్న ప్రాముఖ్యతన దృష్టిలో పెట్టకుని ముఖ్యమైన యాప్స్, ఉపయోగపడే యాప్స్ ఏవో తెలుసుకుని ఈ శీర్షికన అందచేస్తున్నాం.కంప్యూటర్స్ ఫర్ యు రీడర్స్ కూడా తమకు తెలిసిన యాప్స్‌ను తమ తోటి పాఠకులతో షేర్ చేసుకొండి. మీకు తెలిసిన మంచి యాప్స్ వివరాలను కంప్యూటర్స్ ఫర్ యుకు పంపగలరు.

**Quickoffice ...**

అండ్రాయిడ్‌తో పాటు వచ్చే ఉచిత బిజినెస్ యాప్. మైక్రోసాఫ్ట్ ఆఫీస్ ఫైల్స్‌ను దీని ద్వారా ఎడిట్ చేసుకునే వీలుంది. అండ్రాయిడ్ ఫోన్‌తో పాటుగా టాబ్లెట్స్‌ను కూడా ఇది సపోర్ట్ చేస్తుంది. మీ సిస్టమ్‌లోని ఫైల్స్‌ను నేరుగా గూగుల్ డ్రైవ్‌లో స్టోర్ చేసుకొండి. గూగుల్ డ్రైవ్‌నుంచి మీ మొబైల్‌లోకి ఆఫీస్ ఫైల్స్ (వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్‌లకు చెందిన ఏవేని ఫైల్స్) ను యాక్సస్ చేసుకుని ఎడిటింగ్ చేసుకునే వీలుంది.

**నోట్ :** యాప్స్ ద్వారా ఎటువంటి పనిచేయాలన్నా యాప్‌తో పాటుగా నెట్ కనెక్షన్ కూడా ఉండాలి. ఆఫ్‌లైన్‌లో పనిచేసే యాప్స్‌కు నెట్ అవసరం లేదు. పై యాప్‌లో గూగుల్‌డ్రైవ్‌ను యాక్సస్ చేయాలంటే నెట్ ఉండాలి. నెట్‌ని కలిగిన స్మార్ట్ ఫోన్ చాలా శక్తివంతమైనది. మనం ఎక్కడున్నా పలు రకాల పనులను పూర్తి చేయవచ్చు. ట్రావెలింగ్‌లో ఉన్నప్పుడు పనిచేస్తుంటే వచ్చే సమస్య బ్యాటరీ బ్యాకప్. అలాగే నెట్ సిగ్నల్స్. ఈ రెండు ఎప్పటికీ ఉంటే మీ ఫోన్ ఎంతో శక్తివంతంగా పనిచేస్తూనే ఉంటుంది.

**Trailer Addict ...**

మొబైల్ ఫోన్‌లో నేడు వినోదానికి కొదవ లేదు. ఎప్పటికప్పుడు గేమింగ్‌తో పాటు అనేక రకాల వీడియోలు ఆన్‌లైన్‌లో లబిస్తూనే ఉంటాయి. ఎప్పటికప్పుడు వచ్చే ట్రైలర్స్‌ను మనం యుట్యూబ్‌లో చూడవచ్చు. అయితే వీటిని సింపుల్‌గా యాప్ ద్వారా చూడాలంటే ప్రత్యేకంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. కొత్తగా, కొత్తగా ఏ ఏ మూవీ ట్రైలర్స్ ఉన్నాయో దీని ద్వారా తెలుసుకుని చూడవచ్చు. ఫన్నీ వీడియోస్ కూడా ఉంటాయి. ఈ యాప్ డేటాబేస్‌లో ఉండే వాటినన్నింటిని కూడా ఇక్కడ చూడవచ్చు.

**Any.do ...**

పని ఒత్తిడి వలన పలు పనులను మనం మర్చిపోతుంటాం. ప్రతి రోజు మనం చేసే పనులను గుర్తు పెట్టుకుని మనకు గుర్తు చేసేలా "Any.do" అనే యాప్ గూగుల్ అందిస్తుంది. ఈ యాప్ ద్వారా నేరుగా క్లౌడ్‌తో కనెక్ట్ అయి ఎప్పటికప్పుడు ముఖ్యమైన పనులను పూర్తి చేస్తూ ఉండవచ్చు. మీ వద్ద శక్తివంతమైన ఫోన్ ఉండి నెట్ కనెక్షన్ ఉంటే క్లౌడ్ ద్వారా ఎక్కడ ఉన్నా కూడా పనులను సులువుగా, వేగంగా పూర్తి చేయగలం. ఈ యాప్ డ్రాగ్ & డ్రాప్, Speech recognition ... వంటి ఫీచర్స్‌ను అందిస్తుంది. 15 లాంగ్వేజీలలో సపోర్ట్ చేయడమే కాకుండా మీ పనులను వేగంగా పూర్తి చేయడంలో సహకరించే పర్సనల్ సెక్రటరీగా ఈ యాప్ సేవలు ఉపయోగపడతాయి.

**Juice Defender...**

దాదాపుగా 7 లక్షలకు పైగానే డౌన్‌లోడ్స్ చేసుకున్నారంటే ఈ యాప్ ఉపయోగం ఇట్టే అర్థమవుతుంది కదా. అండ్రాయిడ్ ఫోన్స్‌లో బ్యాటరీ ఎక్కువ సేపు రావాలంటే .. బ్యాటరీ సేవర్ యాప్స్‌ని ఉపయోగించాలి. బ్యాటరీ లైఫ్‌ని పెంచడంతో పాటుగా బ్యాటరీని సేవ్ చేయడం ఉపయోగపడే యాప్. ఈ యాప్ 3జి, 4జి, వై-ఫై కనెక్టివిటీ .. వంటి వాటిని చక్కగా మేనేజ్ చేస్తుంది. పూర్తిగా ఆటోమేటెడ్ యాప్‌గా పనిచేస్తూ బ్యాక్‌గ్రౌండ్ బ్యాటరీ పవర్‌ని మేనేజ్ చేస్తుంది. ఫోన్‌లో బ్యాటరీ చాలా కీలకం కావున దాన్ని నిర్వహించే ఇటువంటి యాప్ ఉండటం ఎంతైనా అవసరం.

**Avast mobile security**

స్మార్ట్ ఫోన్‌లలో కూడా ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్న తప్పకుండా

**✍ స్మార్ట్ ఫోన్ తప్పదు...**

టెక్నాలజీ ఎలా మనిషిని తన చుట్టు తిప్పుకుంటుందో స్మార్ట్ ఫోన్‌ను చూస్తేనే అర్థమవుతుంది. నేడు మొబైల్ కంప్యూటింగ్ విపరీతంగా వాడుకలోకి వచ్చింది. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా స్మార్ట్ మొబైల్‌ను ఉపయోగించాల్సిన పరిస్థితి వచ్చి చేరుతుంది. ఎందుకంటే తప్పకుండా యాప్స్‌ను ఉపయోగించాలి. యాప్స్‌ను పొందాలంటే స్మార్ట్ మొబైల్‌ను (అర్డినరీ కాదు) ఉపయోగించాల్సిందే. మార్కెట్లో షియోమీ, స్యామ్‌సంగ్, మోటో, మైక్రోసాఫ్ట్, లెనోవా, యాపిల్ ఐ ఫోన్, మైక్రోమ్యాక్స్ .. వంటి అనేక సంస్థలు స్మార్ట్ మొబైల్స్‌ను ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నాయి. ప్రతి నెలా కొత్త , కొత్త స్మార్ట్ ఫోన్స్ వస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం కనీసం 2 జిబి ర్యామ్,16 జిబి ఇంటర్నల్ మెమోరీతో, 13 మెగా పిక్సల్ కెమోరాతో అనేక ఫోన్స్ ఉన్నాయి. ఇవి చాలా శక్తివంతంగా పనిచేస్తాయి. ఇవి పదివేల లోపే లబిస్తున్నాయి. అంటే కనీసం రూ. ఐదువేల వరకు వెచ్చిస్తే మంచి స్మార్ట్ ఫోన్ లబిస్తుంది. కాస్త అడ్వాన్స్‌డ్ కావాలంటే పదివేలు వెచ్చించాల్సిందే. ఇలా రూ. 40 వేల వరకు ఫోన్స్ అందుబాటులో ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ ఉండటం ద్వారా నాలెడ్జిని పొందడం, వీడియో కమ్యూనికేషన్, వాట్సాప్ ద్వారా డేటా ట్రాన్స్‌ఫర్, సోషల్ మీడియా ద్వారా కమ్యూనికేషన్, బిల్లులు చెల్లించడం, మనీ ట్రాన్స్‌ఫర్ .. ఇలా అనేక రకాల పనులను చేయగలం.

వీటిన్నంటి కంటే ముఖ్యమైనది యాప్స్‌ఉపయోగించడం. అనేక యాప్స్ అనేక అవసరాలకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించడం తేలిక. తక్కువ రిసోర్సెస్‌ను వాడుకుంటూ ఎక్కువ లాభాన్ని అందిస్తున్నాయి. ఎడ్యుకేషన్, స్పోర్ట్స్, యోగా, ఆరోగ్యం, వినోదం, విజ్ఞానం .. ఇలా అనేక రకాల యాప్స్‌ను మన అవసరాలకు ఉపయోగించుకునే వీలుంది. ప్రస్తుత పరిస్థితులలో మొబైల్ ద్వారా కూడా లబ్ది పొందాలంటే స్మార్ట్ ఫోన్‌కు మారడం.. లేటెస్ట్ బెస్ట్ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించడం .. ఇంకా మొబైల్ ద్వారా మన పనితనంలో మార్పులు తీసుకుని రావడం .. ఇలా అనేకం చేయవచ్చు. ఇక్కడ కూడా మొబైల్ టెక్నాలజీని మంచికే ఉపయోగిస్తే ప్రయోజనం ఉంటుంది లేదంటే పతనం తప్పదు.

మొబైల్ సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్‌ని ఉపయోగించాలి. దీని కోసం అనేక ఉచిత సెక్యూరిటీ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. 360 సెక్యూరిటీ, అవాస్ట్ ... వంటివి. నెట్ ద్వారా అనేక టూల్స్ సెక్యూరిటీ కోసం డౌన్‌లోడ్ చేసుకోమని మేసేజ్‌లు, లింకులు వస్తుంటాయి. వీటిని పూర్తిగా నిరోధించాలి. లేదంటే మీ ఫోన్ నిండా చెత్తనే పేరుకొని పోతుంది. యాప్స్ అనేకం ఉండటంతో ఇవి నెట్ ద్వారా మొబైల్‌లోకి సులువుగా చేరిపోతున్నాయి. అవసరం ఉన్న యాప్స్‌నే ఉంచండి. ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత అంతగా ఉపయోగపడలేదంటే వెంటనే అ యాప్‌ను యాప్ మేనేజర్ ద్వారా అన్‌ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఫోన్‌లోని ఇంటర్నెట్ మెమొరీని కూడా సేవ్ చేసుకోవాలి.

**Bacon reader ...**

ఆన్‌లైన్‌లో సమాచారం ఎక్కువగానే ఉంటుందన్న విషయం తెలిసిందే. వీటిని సులువుగా యాక్సస్ చేయడానికి అనేక యాప్స్ అందుబాటులో ఉన్నాయి. ఇన్‌స్టాంట్‌గా న్యూస్, పోస్ట్ లింక్స్, కామెంట్స్, ఫోటోలు ... వంటి వాటిని రీడ్‌చేసి అందచేయడంలో ఈ యాప్ ఉపయోగపడుతుంది.

**Kingsoft Office ...**

మొబైల్ ద్వారానే డాక్యుమెంట్స్‌ను నిర్వహించడంలో ఉపయోగడే మరో ఆఫీస్ యాప్ ఇది. ఇందులో ఎడిటింగ్ ఫీచర్స్ బాగా ఉండటం వల్ల ఈ యాప్ ప్రాచుర్యాన్ని పొందింది. ఈ యాప్ క్లౌడ్ స్టోరేజీలైన... గూగుల్ డ్రైవ్, బాక్స్ డాట్ నెట్, డ్రాప్‌బాక్స్ .. వంటి వాటితో కూడా పనిచేస్తుంది. దీని వలన మీ డేటా మొబైల్‌లోనే ఉండాలని లేదు. క్లౌడ్‌లో ఉంటే ఎక్కడి నుంచైనా డేటాను యాక్సస్ చేసుకుని ఎడిటింగ్ చేయడం .. మేనేజ్ చేయడం .. వంటివి చేయవచ్చు. మల్టీ డాక్యుమెంట్ స్విచ్చింగ్ & వ్యూవింగ్ ఉంది.

**Swiftkey 4.0 ...**

బెస్ట్ యాప్స్‌లో ఇది ఒకటి. 58 దేశాలలో ఇది బాగా ప్రాచుర్యాన్ని పొందింది. టెక్స్‌ట్‌ను వేగంగా టైప్ చేయడానికి సహకరించే యాప్. ఇప్పుడు వచ్చే యాప్‌లో అర్టిఫిషనల్ ఇంటిలిజెన్స్‌ను కూడా చేర్చారు. మనం టెక్స్‌ట్‌ను టైప్ చేస్తుంటే, అప్పటికే చేసిన టెక్స్‌ట్‌ను బట్టి ముందుగానే పదాలను గైడ్ చేస్తుంది. టైప్ చేసే పదాలలో ముందుగా ఒక లెటర్ టైప్ చేసిన వెంటనే పదాలను కూడా చూపిస్తుంది. ఇటువంటి యాప్స్ ఉంటే టైమ్ అదా అవుతుంది.

**Comics ...**

కామిక్ బుక్స్‌ను, నావల్స్‌ను అనేక మంది ఇష్టపడతారు. వీరికి ఈయాప్ ఉపయోగపడుతుంది. 50 వేలకు పైగానే డిజిటల్ కామిక్స్, గ్రాఫిక్స్ నావల్స్ ఈ యాప్ ద్వారా లభిస్తాయి. బుక్స్‌ను బ్రౌజ్ చేయడం , చూడటం చాలా సింపుల్‌గా అందించారు.

**Adobe reader ...**

అడోబ్ రీడర్ చాలా ముఖ్యమైన యాప్. ఇంటర్నెట్‌లో అనేక ఫైల్స్ పిడిఎఫ్ ఫార్మాట్‌లో ఉంటాయి. వీటిని మొబైల్‌లో కూడా ఓపెన్ చేసి చదవాలంటే రీడర్ తప్పనిసరిగా ఉండాలి. ఇప్పుడు అడోబ్ రీడర్ యాప్ రూపంలో కూడా లభిస్తున్నందున దీన్ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోండి. పిడిఎఫ్ డాక్యుమెంట్స్‌ను నిర్వహించడానికి అవసరమైన పలు ఇతర ఫీచర్స్‌ను కూడా ఈ యాప్ అందిస్తుంది.

**Screebl ...**

బ్యాటరీ పవర్‌ను అదా చేయడంతో పాటుగా బ్యాటరీ లైఫ్‌ను పెంచడానికి పలు యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. ఇదివరకే ఒక యాప్ గురించి తెలుసుకున్నాం. మరో యాప్ . దీని ద్వారా బ్యాటరీని నిర్వహిస్తూ సేవ్ చేయవచ్చు. తద్వారా బ్యాటరీ లైఫ్ పెరగడమే కాకుండా, బ్యాటరీ వినియోగం కూడా అదా అవుతూ ఉంటుంది. బ్యాటరీ యాప్స్ చాలా ముఖ్యం. ఎందుకంటే మొబైల్ పనిచేయాలంటే బ్యాటరీనే ముఖ్యం కదా.

**DeaD BeeF Player ...**

మొబైల్ ఫోన్ ఉపయోగించే వారిలో అత్యధిక శాతం మంది మ్యూజిక్ వినడానికే ఇష్టపడుతుంటారు. మ్యూజిక్ ఫైల్స్ పలు రకాల ఫార్మాట్స్‌లో వస్తుంటాయి. మనం వద్ద ఎటువంటి మ్యూజిక్ ఫైల్స్ ఉన్నా వాటిని ప్లే చేయడంలో ఈ యాప్ సహకరిస్తుంది. పలు రకాల అడియో ఫార్మాట్స్‌ను ఈ ప్లేయర్ సపోర్ట్ చేస్తుంది. ఈ యాప్ ఆన్‌లైన్ రేడియోను కూడా అందిస్తుంది.

**Google Maps ...**

ఈ యాప్ బాగా ప్రాచుర్యాన్ని పొందింది. గూగుల్ అండ్రాయిడ్ ఓఎస్‌తో పాటే మ్యాప్‌ను కూడా ఇస్తుంది. లేదంటే ప్లే స్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. గూగుల్ మ్యాప్ మొత్తం ప్రపంచాన్ని కవర్ చేస్తుంది. ప్రతి లోకేషన్‌ను గూగుల్ మ్యాప్ ద్వారా పొందవచ్చు. నేడు అనేక క్యాబ్ సంస్థలు ఈ యాప్ ద్వారానే అడ్రస్‌ను సులువుగా తెలుసుకుంటున్నాయి. గూగుల్ మ్యాప్స్ 220 దేశాలలో, 2800 పట్టణాలలో ఉపయోగిస్తున్నారు.

**FBReader ...**

ఆన్‌లైన్‌లో పిడిఎఫ్ బుక్స్ , వర్డ్ ఫైల్స్ మాత్రమే కాదు .. ఇటీవల ఇ బుక్స్ కూడా బాగా వాడుకలోకి వచ్చాయి. అనేక వెబ్‌సైట్స్ , యాప్స్ ఇ బుక్స్‌ను అందిస్తున్నాయి. ఇ బుక్స్‌ను రీడ్ చేయడానికి ఈ రీడర్ ఉపయోగపడుతుంది. ఇది ఉచితంగా లబించే యాప్. అమెజాన్ సంస్థ కూడా కిండిల్ రీడర్‌ను తయారు చేసింది. ఈ ఇబుక్ రీడర్ బాగా వాడుకలో ఉంది.



### Speed Test ...

మీ మొబైల్ నుంచే మీ నెట్ కనెక్షన్ స్పీడ్ ఎలా ఉందో తెలుసుకోవాలంటే స్పీడ్ టెస్ట్ అనే యాప్ ఉపయోగపడుతుంది. సాధారణంగా ఇంటర్నెట్ స్పీడ్‌ను టెస్ట్ చేయడానికి పలు రకాల వెబ్‌సైట్స్ కూడా ఉన్నాయి.

### Evernote ...

పలు రకాల డివైజ్‌లను ఉపయోగిస్తుంటాం. వివిధ డివైజ్‌లలోని పనులను, టుడు లిస్ట్‌లను, నోట్స్‌ను, డేటాను సింక్రనైజ్ చేస్తూ అందించడంలో ఈ యాప్ ఉపయోగపడుతుంది. దీని ద్వారా ఫోటోలు తీసుకోవడం, టు డు లిస్ట్‌లను క్రియేట్ చేయడం, స్పీచ్ రిమైండర్స్‌ను క్రియేట్ చేయడం వంటివన్నీ కూడా చేయగలం.

### Flipboard ...

ఫ్లిప్‌బోర్డ్ అనే ఇ యాప్ మనతో పాటు వచ్చే ఒక కస్టమైజ్డ్ మ్యాగజైన్. దీని ద్వారా న్యూస్, స్టోరీస్, ఆర్టికల్స్, ఫోటోలు, వీడియోలు .. వంటి వాటిని పొందగలం. సోషల్ నెట్‌వర్క్స్, బ్లాగ్స్ .. వంటి వాటి నుంచి డేటాను యాడ్ చేసుకుంటూ అందిస్తూ ఉంటుంది. నాలెడ్జిని పెంచుకోవడం ఈ యాప్ ఎంతగానో సహకరిస్తుంది.

### Moon+ Reader ...

ఆన్‌లైన్ ఇప్పుడు పెద్ద బుక్ స్టోర్‌గా మారిపోయిందని చెప్పాలి. అనేక రకాల బుక్స్ ఇక్కడ లభిస్తున్నాయి. చాలా బుక్స్‌ను అక్కడే ఉచితంగా చదువుకోవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కొన్ని బుక్స్‌ను కొంత డబ్బులు చెల్లించి కొనుగోలు చేయవచ్చు. ఇలా ఇంటర్నెట్ ఉంటే ఎటువంటి బుక్ అయినా సులువుగా లభిస్తుంది. బుక్ ఫార్మాట్స్ కూడా అనేకం ఉన్నాయి. పిడిఎఫ్ కాకుండా ఇతర బుక్ ఫార్మాట్స్ గమనిస్తే "mobi, epub, cbr, chm, umd, cbz, fb2, txt, html, rar, zip and OPDS"... మొదలైనవి వాడుకలో ఉన్నాయి. ఈ ఫార్మాట్స్‌ను కలిగిన బుక్స్‌ను రీడ్ చేయాలంటే ఈ ఉచిత యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్ 40 రకాల లాంగ్వేజీలను కూడా సపోర్ట్ చేస్తుంది. బుక్స్ రీడింగ్ పెరుగుతున్న కారణంగా ముమ్ముందు ఇ బుక్స్‌కు డిమాండ్ ఉంటుంది.

> “ మొబైల్‌ను నిర్వహిస్తున్నారా... స్మార్ట్ మొబైల్ తీసుకున్న తర్వాత నిత్యం యాప్స్‌ను ఇన్‌స్టాల్ చేస్తూనే ఉంటాం. అవసరం లేని వాటిని గుర్తించి తొలగిస్తూ ఉండాలి. మొబైల్ సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్ యాప్ కూడా తప్పకుండా ఉండాలి. స్మార్ట్ మొబైల్ ఎంచుకునే ముందు హై కాన్ఫిగరేషన్ ఉన్నది (బడ్జెట్‌ను బట్టి) తీసుకోవాలి. టెక్నాలజీ వెంటనే మారిపోతుంది కదా.”

### Dropbox ...

క్లౌడ్ స్టోరేజీని అందించే పలు వెబ్‌సైట్స్ మనకు తెలుసు. మొబైల్ ద్వారా సులువుగా క్లౌడ్ యాక్సస్‌ను పొందడం, అక్కడ ఫైల్స్‌ను ఉంచి నిర్వహించడం వంటివి చేయాలంటే డ్రాప్‌బాక్స్ అనే ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించండి. క్లౌడ్ స్టోరేజీ అక్కౌంట్ చాలా చక్కగ ఉపయోగపడుతుంది. ముఖ్యమైన ఫైల్స్‌ను ఇక్కడ ఉంచడం ద్వారా ఎక్కడినుంచైనా ఫైల్‌ను యాక్సస్ చేయాలంటే నెట్ ద్వారా యాక్సస్ చేయగలం. ఫైల్ కోసం మన ఆఫీస్ లేదా ఇంటికి రావాల్సిన పని లేదు. ఇటీవల అనేక మంది క్లౌడ్ స్టోరేజిని ఉపయోగించుకుంటున్నారు. ఈయాప్‌తో పాటుగా గూగుల్ అందించే గూగుల్ డ్రైవ్ కూడా బాగా పేరొందింది.

### Seesmic ...

సోషల్ మీడియా వెబ్‌సైట్స్‌లో మనం ఒకటి కంటే ఎక్కువ అక్కౌంట్స్‌ను కలిగి ఉంటున్నాం. ఈ క్రమంలో వీటి నిర్వహణ కోసం యాప్స్ ఉన్నాయి. Seesmic అనే ఈ యాప్‌ను లక్షల మంది ఉపయోగిస్తున్నారు. దీని ద్వారా ఒకే చోటి నుంచి మీ మొబైల్ ద్వారా ట్విట్టర్, ఫేస్‌బుక్, గూగుల్ ప్లస్, లింక్డ్ ఇన్ .. వంటి సోషల్ మీడియా వెబ్‌సైట్స్‌ను యాక్సస్ చేసుకునే వీలుంది.

ఇప్పటివరకు కొన్ని రకాల ముఖ్యమైన యాప్స్ తెలుసుకున్నాం. వచ్చే సంచికలో మరికొన్ని యాప్స్‌తో పాటుగా యాప్స్ డెవలప్‌మెంట్ గురించి కూడా అనేక వ్యాసాలను ఇక ప్రతి మాసం కవర్ చేస్తుంటాం.


VISHNU ID CARD SOLUTIONS




● SCHOOL ID CARDS ● TAG HOLDERS ● ID CARD POUCHES ● LAMINATION MACHINE
● A4 & A3 250 MIC LASER SHEETS ● YOYO TAG ROLE HOOK & CLIP ● DYE CUTTERS

CONTACT FOR MORE DETAILS : Near Gujarati Galli, Koti, Hyderabad

Cell : 9948978127 , 9177225058



✍ ఆన్‌లైన్‌లో అనేక వీడియోలు అందుబాటులో ఉన్నాయి. యుట్యూబ్ వెబ్‌సైట్‌లో చూస్తే రక రకాల వీడియోలు లభిస్తాయి. వీటిలో కొన్ని వినోదాన్ని ఇచ్చే సినిమాలు కాగా మరికొన్ని ఫన్నీ వీడియోలు ఇంకొన్ని నాలెడ్జిని పెంచే వీడియోలు. ఒక వీడియోను తీయాలంటే వీడియో లేదా డిజిటల్ కెమెరా లేదా స్మార్ట్ ఫోన్ ద్వారా తీయగలం. ఈ వీడియోలను మరింత అందంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్స్‌ను ఉపయోగించి ఎడిట్ చేస్తాం. తయారు చేసిన వీడియోలను పదిమంది చూడాలంటే నెట్ ద్వారా అందరికీ చేరేలా చేస్తాం. ఇలా నేడు వాట్సాప్, ఫేస్‌బుక్, యుట్యూబ్ వంటి చోట్ల అనేక వీడియోలు లభిస్తున్నాయి. వీడియోలు బిన్నంగా వీడియో తీసినట్టే స్క్రీన్ రికార్డింగ్ చేసే ప్రొగ్రామ్స్ కూడా ఉన్నాయి. వీటి ద్వారా మీ కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ స్క్రీన్‌పై జరిగే విషయాలను రికార్డ్ చేయగలం. మనం ఏవేని ట్యుటోరియల్స్ ప్రాక్టికల్‌గా చూపించాలంటే ఈ స్క్రీన్ రికార్డింగ్ సాఫ్ట్‌వేర్స్ ద్వారా సాధ్యమవుతుంది. ఈ మాసం ఉచిత సాఫ్ట్‌వేర్స్ కింద స్క్రీన్ రికార్డర్స్ గురించి తెలుసుకుందాం.

# స్క్రీన్ రికార్డింగ్ సాఫ్ట్‌వేర్స్ ఉచితంగా ...


మనం ఏదేని ఒక సాఫ్ట్‌వేర్ గురించి ఇతరులకు తెలియ చేయాలంటే దాన్ని అపరేట్ చేస్తూ చూపించాలి. ఇదంతా స్క్రీన్ మీద జరుగుతూ ఉంటుంది. ప్రాక్టికల్‌గా జరిగే ఈ స్క్రీన్‌లను రికార్డు చేయడానికే ప్రత్యేకంగా స్క్రీన్ రికార్డింగ్ సాఫ్ట్‌వేర్స్ అందుబాటులో ఉన్నాయి. ఒక గేమ్‌ని అడటం ఎలా, కంప్యూటర్‌లో ప్రాక్టికల్‌గా ఏదేని చూపించాలంటే .. ఇలా పలు విధాలుగా స్క్రీన్ రికార్డ్‌ను చేయాలంటే స్క్రీన్ రికార్డర్ సాఫ్ట్‌వేర్స్‌ను ఉపయోగించాలి. ఆన్‌లైన్‌లో అనేక స్క్రీన్ రికార్డర్స్ లభిస్తున్నాయి. వీటిలో ఉచితంగా కూడా లభిస్తున్నాయి. ఉచితంగా లబించే వాటిలో కూడా పరిధులు ఉంటాయి. కానీ పూర్తి స్థాయిలో మీ అవసరాలకు ఉపయోగపడేలా ఉండే పలు టూల్స్‌ను ఇక్కడ అందచేస్తున్నాం. మీరు చెప్పాలనుకునే దాని రికార్డు చేసి అ వీడియోను మీ యుట్యూబ్ చానల్‌లో ఉంచండి. (యుట్యూబ్ చానల్ గురించి ఇది వరకే తెలుసుకున్నాం).

**అందుబాటులో అనేక సాఫ్ట్‌వేర్స్ ...**

ఆన్‌లైన్‌లో "Ezvid, Screenr, Cam studio" .. వంటి పలు రకాల సాఫ్ట్‌వేర్స్ అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ మొత్తం 8 రకాల టూల్స్ గురించి అందచేసాం. స్క్రీన్ రికార్డర్స్ ద్వారా అనేక లాబాలు ఉన్నాయి. మనకు తెలిసిన విషయాలను ఇతరులతో టెక్స్‌ట్ ద్వారా షేర్ చేయడం వలన సరిగ్గా అర్థం కాకపోవచ్చు. అదే వీడియో ద్వారా తెలియచేస్తే సులువుగా అర్థమవుతుంది. మీకు తెలిసిన వారు ఏదేని సందేహం అడిగితే వారికి అ విషయం గురించి వీడియో ద్వారా రికార్డు చేసి పంపవచ్చు. అలాగే మీరు కూడా మీకు తెలిసిన టెక్నికల్ అంశాలన లేదా ఇతర నాలెడ్జిని మీ డెస్క్ టాప్ స్క్రీన్ నుంచే రికార్డ్ చేస్తూ వీడియోలను తయారు చేయగలరు.

**Ezvid ...**

ఈ సాఫ్ట్‌వేర్ సింపుల్‌గా ఉంటుంది కానీ శక్తివంతమైన యూసర్ ఇంటర్‌ఫేస్‌ని కలిగి ఉంటుంది. స్క్రీన్‌ను రికార్డ్ చేసి దాన్ని ఎడిట్ చేయవచ్చు. ఇందులోనే బిల్ట్ ఇన్ ఎడిటర్ కూడా ఉంటుంది. రికార్డింగ్స్‌ను వేరు చేయడం, క్లిప్స్‌కు టెక్స్‌ట్‌ను కలపడం, పలు ఎఫెక్ట్స్‌తో స్లైడ్ షోలను తయారు చేయడం ... వంటివి చేయగలం. ఇదే సాఫ్ట్‌వేర్ నుంచి యుట్యూబ్‌లోకి అప్‌లోడ్ చేయవచ్చు. దీన్ని



"www.ezvid.com" వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేయవచ్చు.

**Screenr ...**

ఇది ఆన్‌లైన్‌లో లభించే వెబ్ అప్లికేషన్. ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో ఈ టూల్ ద్వారా మీ స్క్రీన్ మీద మీరు చేసే అంశాలను రికార్డ్ చేయవచ్చు. దీని కోసం సిస్టమ్ జావాను ఇన్‌స్టాల్ చేసి ఉండాలి. ఇది ఒక వీడియోను కేవలం 5 నిమిషాల వరకు మాత్రమే రికార్డు చేసేలా అనుమతి ఇస్తుంది. వెబ్‌సైట్ : www.screenr.com

**Cam studio ...**

స్క్రీన్ రికార్డింగ్ సాఫ్ట్‌వేర్స్‌లో ఇది చాలా శక్తివంతమైనది. అత్యధిక శాతం మంది దీన్ని ఉపయోగిస్తున్నారు. ఇందులో అనేక ఫీచర్స్ ఉండటం వలన స్క్రీన్ రికార్డిం సమర్ధవంతంగా చేయగలం. స్క్రీన్ రికార్డు చేసే సమయంలో మౌస్ కర్సర్‌ను కూడా ఎనేబుల్, డిసేబుల్ చేయగలం. అలాగే మైక్రోఫోన్ ద్వారా రికార్డింగ్‌ను చేస్తూనే దానికి సంబంధించిన వివరణను మైక్రోఫోన్ ద్వారా అందిస్తూ వాయిస్‌ను కూడా రికార్డు చేయగలం. యూజర్ ఫ్రెండ్లీగా ఉండే ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా వేరు, వేరు ఫ్రేమ్ రేట్స్‌లో కూడా వీడియోలను రికార్డు చేయగలం. రికార్డింగ్ అవసరాలకు బెస్ట్ టూల్. "souce forge.net/projects/camstudio" వెబ్‌సైట్ నుంచి దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలి.

**Webinaria ...**

సాఫ్ట్‌వేర్ డెమో, ట్యుటోరియల్స్ .. వంటి వాటిని రికార్డు చేసి వాటిని మీ వెబ్‌సైట్‌లో కూడా ఉంచవచ్చు. వెబ్‌సైట్ : webinaria.com

**DVDVideoSoft Free Screen Video Recorder ...**

ఈ సాఫ్ట్‌వేర్ కూడా చాలా సింపుల్‌గా ఉంటుంది. స్క్రీన్‌ను మొదటగా క్యాప్చర్ చేయడం, తర్వాత రికార్డ్ చేయడం.. చివరగా రికార్డు చేసిన దాన్ని ఎడిట్ చేయడానికి అవకాశం కల్పించడం. వీడియోలను ఫార్మాట్‌లో ఎక్స్‌పోర్ట్ చేసుకోవచ్చు. వీడియో డేట్, టైమ్ కూడా ఇచ్చుకోవచ్చు.

వెబ్‌సైట్ : http://www.dvdvideosoft.com/products/dvd/free-screen-video-recorder.htm


**Krut Computer Recorder ...**

జావా ఆధారంగా రన్ అయ్యే మరో సాఫ్ట్‌వేర్ ఇది. ప్రత్యేకంగా ఇన్‌స్టాలేషన్ అవసరం లేదు. KRUT.jar అనే ఫైల్‌ను రన్ చేసి ప్రొగ్రామ్‌ను స్టార్ట్ చేయగలం.

వెబ్‌సైట్ : http://krut.sourceforge.net/

**Jing ...**

సులువుగా పనిచేసే మరో వెబ్ బేస్డ్ సర్వీస్. అయితే ఇక్కడ వీడియోలను 5 నిమిషాల




మంచి రికార్డు చేయలేం. ఆన్‌లైన్ సర్వీస్‌లకు ఇలా కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. అదే సాఫ్ట్‌వేర్స్‌లో అయితే అనేక ఫీచర్స్ ఉంటాయి.

వెబ్‌సైట్ : https://www.tech smith.com/jing.html

ఇక్కడ చెప్పుకున్నవే కాకుండా బ్లూ బెర్రీ రికార్డర్, Rylstim స్క్రీన్ రికార్డర్ .. వంటి టూల్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. స్క్రీన్ రికార్డర్స్ ద్వారా మనం మన ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్ ద్వారా స్క్రీన్ రికార్డింగ్ చేయగలం. దీని వలన తెలిసిన విషయాలను వీడియోల రూపంలో పది మందికి తెలియచేయడం. దీని వలన నాలెడ్జిని ఇతరులతో షేర్ చేసుకోవచ్చు. నేడు ఆన్‌లైన్‌లో మీ వీడియోలను ఉంచడానికి అనేక వేదికలు ఉన్నాయి. సోషల్ మీడియా, వీడియో స్ట్రీమింగ్ వెబ్‌సైట్స్ .. ఇలా పలు చోట్ల మీ వీడియోలను ఉంచవచ్చు. దీని వలన మీకు కూడా మంచి పేరు వస్తుంది. తెలిసిన విషయాలను షేర్ చేసుకుంటే మంచిదే కదా.

SRI BHAVANI ELECTRONICS
Digital Camera Service Centre


*We Undertake Service & Repairs*
*All kinds of Video & Photo Cameras*
Cell : 98490 42285, Ph : 040 - 2761 6249
Shop No. 3, Sri Rama Complex, Chikkadpally,
Hyderabad - 20

# ఫేస్‌బుక్ గురించి తెలియని విషయాలు..!







✍ సోషల్ మీడియాకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని సోషల్ మీడియాను ఏలా ఉపయోగించాలో తెలియచేసే అనేక అంశాలను ఇక ప్రతి మాసం కవర్ చేయడం జరుగుతుంది. ఫేస్‌బుక్ లేదా ఇతర వెబ్‌సైట్స్‌లో అక్కౌంట్ క్రియేట్ చేసుకోవడం 5 నిమిషాల పని. కానీ దాని ఉపయోగించడం... అలాగే సోషల్ మీడియాలో ఎటువంటి పరిణామాలు ఉన్నాయనే విషయాలు కూడా తెలుసుకుంటూ ఉండటం ఎంతైనా అవసరం. ఈ మాసం ఫేస్‌బుక్‌లోకి కొన్ని ఆసక్తికరమైన అంశాల గురించి...

ఫేస్‌బుక్, ట్విట్టర్, గూగుల్ ప్లస్, లింక్‌డ్ ఇన్.. వంటివే కాకుండా అనేక సోషల్ మీడియా వెబ్‌సైట్స్ వాడుకలో ఉన్నాయి. ఇటువంటి వెబ్‌సైట్స్ గురించి గత సంచికలలో వివరంగా తెలుసుకున్నాం. అలాగే ఫేస్‌బుక్ గురించి అనేక విషయాలను తెలియచేసాం. సోషల్ మీడియాలో అనేక విషయాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. సోషల్ మీడియా గురించి అప్‌డేట్స్‌ను తెలియ చేయడం కోసం ఈ శీర్షికను అందిస్తున్నాం.

ఫేస్‌బుక్ మంచికి ఉపయోగిస్తూ అనేక మంది లబ్ది పొందుతున్నారు. ఇదే ఫేస్‌బుక్ ద్వారా కెరీర్‌ను నాశనం చేసుకునే వారు కూడా లేకపోలేదు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్‌జుకెర్ బర్గ్ మాట్లాడుతూ నేను ఫేస్‌బుక్ పెట్టకపోతే మైక్రోసాఫ్ట్‌లో పనిచేసే వాడిని అని చెప్పాడు. చాలా మంది యువత కూడా ఫేస్‌బుక్ వాడకపోతే మంచి, మంచి సంస్థలలో ఉద్యోగాలు చేసేవారేమో. ఫేస్‌బుక్ ద్వారా నిత్యం అనేక మంది విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఒక మనిషి విలువైన సమయాన్ని ఫేస్‌బుక్ ఎక్కువ శాతం తీసుకుంటుంది. ఫేస్‌బుక్‌లోకి లాగిన్ అయి ఉపయోగించడం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. కానీ ఫేస్‌బుక్‌ని ఉపయోగించేవారు లేదా కొత్తగా ఫేస్‌బుక్‌ని ఉపయోగించాలనుకునే వారు తెలుసుకోవాల్సిన పలు అసక్తికరమై విషయాలు ఉన్నాయి.

**ఫేస్‌బుక్ పై హ్యాకర్స్ దాడులు ...**

గతంలో వెబ్‌సైట్స్‌ను హ్యాక్‌చేసేవారు నేడు ఫేస్‌బుక్ అక్కౌంట్స్‌ను హ్యాక్ చేయడం కోసం ఆసక్తి చూపుతున్నారు. ఇతరులకు సంబందించిన అనేక పర్సనల్ విషయాలు కూడా ఇక్కడ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫేస్‌బుక్ పేజీలు హ్యాక్ కావడం ఇటీవల తరుచుగా వింటూ ఉన్నాయి. ఫేస్‌బుక్ అక్కౌంట్ హ్యాక్ కావడం ద్వారా ఇబ్బందులు ఉంటాయి. కావున అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ హ్యాక్ అయిందని తెలిస్తే వెంటనే ఇతర మాధ్యమం (ట్విట్టర్) ద్వారా తెలియచేయాలి. ఫేస్‌బుక్‌కు కంప్లైట్ చేయాలి. పేజీని బ్లాక్ చేస్తారు. తిరిగి యాక్టివేట్ చేయవచ్చు.

**ఫేస్‌బుక్‌లో చిన్న పిల్లలు కూడా...**

సాధారణంగా ఫేస్‌బుక్‌లో లాగిన్ కావాలంటే కనీసం 18 సంవత్సరాలు నిండి ఉండాలి. కానీ అనేక మంది పిల్లలు కూడా తప్పుగా బర్త్ డేట్‌ను ఇచ్చి అక్కౌంట్‌ని క్రియేట్ చేస్తున్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను ఫేస్‌బుక్‌కు దూరంగా ఉంచడం చాలా మంచిది. ఫేస్‌బుక్ ద్వారా పిల్లలకు ఎటువంటి ప్రయోజనం ఉండదు. విలువైన సమయం వృధా అవుతుంది.

**ప్రతిసారి లాగిన్ అవుతూ ఉంటున్నారు...**

మనకు తెలిసో తెలియకో ప్రతిసారి అంటే రోజుకు కనీసం 5 లేదా అంతకన్నా ఎక్కువసార్లే లాగిన్ అవుతున్నారు. ఒకసారి లాగిన్ అయిన వెంటనే అందులో కనీసం ఒక గంటకు పైగానే సమయం వృధా అవుతుంది. కొందరైతే అనేక గంటల సమయం ఫేస్‌బుక్‌లోనే వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా తమ సయాన్ని కెరీర్ కోసం కాకుండా ఫేస్‌బుక్‌ను చూస్తూ గడిపేస్తున్నారు.

**మానసిక సమస్యలు ఉన్నవారు కూడా...**

అనేక మంది నిజ జీవితంలో విలువలు పాటించరు కానీ ఫేస్‌బుక్‌లో మాత్రం నీతులు చెప్పుతూ ఉంటారు. ఫేస్‌బుక్‌ను

గొప్పలు చెప్పుకోవడానికి కూడా ఉపయోగిస్తున్నారు. మానసిక సమస్యలు ఉన్న వారు కూడా నిత్యం ఫేస్‌బుక్‌లో ఉంటు ఇతరుల ప్రాపకం కోసం పాకులాడుతుంటారు. అనేక మంది అమ్మాయిలతో స్నేహం చేయడం కోసం నిరంతరం ఫేస్‌బుక్‌లోనే ఉంటూ సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అమ్మాయిల్లో కూడా ఇలా చేసేవారు ఉంటున్నారు. ఇంట్లో సమస్యలు ఉన్న వారు కూడా ఫేస్‌బుక్‌నే స్నేహితుడు అనుకుని గడిపేస్తున్నారు.

**మొత్తం శాతంలో 64 శాతం మంది...**

ఫేస్‌బుక్ మొత్తం యూసర్స్‌లో 64 శాతం మంది యూసర్స్ ప్రతి రోజు లాగిన్ అవుతూ ఉంటారు. 2010లో ఈ నిష్పత్తి 51 శాతం ఉండగా ప్రస్తుతం 64 శాతం.

**ఫేస్‌బుక్ ద్వారా ఇళ్లల్లో గొడవలు...**

ఫేస్‌బుక్‌ని ఉపయోగించే భార్య భర్తల మధ్య ఇటీవల తరుచుగా గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో ఫేస్‌బుక్ ద్వారానే గొడవలు జరిగి విడాకులు తీసుకున్న వారు కూడా ఉన్నారు. భార్య, భర్తలు ఒకరి పాస్‌వర్డ్ ఇంకొకరు తెలుసుకుని ఫేస్‌బుక్‌లోని సమాచారాన్ని (ఇన్‌బాక్స్‌లో జరిగే చాటింగ్) చూస్తున్నారు. దీని కారణంగా చాలా మంది జీవితాల్లోని వ్యక్తిగత విషయాలు ఒకరికొకరికి తెలిసిపోతున్నాయి. ఇటీవల కాలంలో పలు విడాకుల కేసుల్లో ఫేస్‌బుక్‌ను కారణంగా తెలిపి కూడా దంపతులు విడిపోతున్నారు.

**అమాయకులకు గాలం వేస్తూ ...**

చాలా మంది ఫేస్‌బుక్‌ను మంచికే ఉపయోగించాలని అనుకుంటారు. కానీ అక్కడికి వెళ్లిన తర్వాత నెగిటివ్ ఆలోచనలతో తప్పుడు దారిలో వెళ్లుతున్నారు. యుక్త వయస్సులో ఉన్న అంతగా లోకపరిజ్ఞానం తెలియని వారు పరిధులు దాటుతున్నారు. ఇటువంటి వారికి ఖచ్చితంగా తల్లితండ్రులు తగిన కౌన్సిలింగ్ ఇచ్చి సరైన దారిలో పెట్టడం ఎంతైనా అవసరం.

**ప్రతి నెలా ఒక బిలియన్‌కు పైగానే...**

ఫేస్‌బుక్‌ను ఉపయోగించే వారు నిత్యం పెరుగుతూనే ఉన్నారు. స్మార్ట్ మొబైల్స్ తక్కువ ధరకే రావడం, నెట్ యాక్సస్ పెరగడం వలన ఫేస్‌బుక్‌ను సులువుగా యాక్సస్ చేస్తున్నారు. మొబైల్ ద్వారా ప్రతి నెలా ఫేస్‌బుక్‌కు కనెక్ట అయ్యే వారి సంఖ్య 1.28 బిలియన్. అంటే ఇది మొత్తం ప్రపంచ జనాభాలో 7వభాగం అన్నమాట.

**సక్సెస్ మంత్ర ఏమిటి ...**

ఫేస్‌బుక్ సక్సెస్ మంత్ర చాలా సింపుల్. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది కనెక్ట్ చేస్తుంది. టెక్స్ట్ ఇమేజ్, వీడియోల ద్వారా ప్రజలు సమాచారాన్ని షేర్ చేసుకునేలా వీలు కల్పించింది. అనేక మంది తమ స్నేహితులు ఏమి చేస్తున్నారు, స్నేహితుల స్నేహితులు ఏమి చేస్తున్నారు.. పొలిటికల్, సినిమా గాసిప్స్ ఏమి ఉన్నాయి ... ఇలా అనేకం ప్రజలను ఫేస్‌బుక్‌లోకి వచ్చేలా చేస్తున్నాయి. ఇందులో నాలెడ్జి పెంచుకునేందుకు అనేక మార్గాలు ఉండగా అత్యధిక శాతం మంది విలువైన సమయాన్ని వృదా చేయడానికే ఫేస్‌బుక్‌ను ఉపయోగిస్తున్నారు.

**భవిష్యత్‌లో ఇలా జరగవచ్చు...**

ఫేస్‌బుక్‌లోకి వచ్చే వారి సంఖ్య విపరీతంగా పెరుగతున్న కారణంగా మున్ముందు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక శాతం మంది ఫేస్‌బుక్‌లోనే ఉంటారు. ఇప్పటికే ఫేస్‌బుక్‌లో డెడ్ అక్కౌంట్స్ అనేకం ఉంటున్నాయి. చనిపోయిన తర్వాత అనేక మంది అక్కౌంట్స్ ఫేస్‌బుక్‌లో అక్కౌంట్స్ అలాగే ఉండిపోతాయి. పాస్‌వర్డ్ తెలియకపోవడం వలన దాని డియాక్టివేట్ చేసే అవకాశం లేదు. ఒక అంచనా ఏమంటే అప్పటికీ ఫేస్‌బుక్ ఉపయోగిస్తుంటే ... 2060 లేదా తర్వాత వాస్తవంగా ఉండే అక్కౌంట్స్‌తో పాటు డెడ్ అక్కౌంట్స్ అంతే స్థాయిలో ఉండే అవకాశం ఉండవచ్చు.

ఫేస్‌బుక్ బ్లూ కలర్‌లోనే ఎందుకు...

ఫేస్‌బుక్‌ని గమనిస్తే ఎక్కువగా బ్లూ కలరే కన్పిస్తుంది. దీనికి కారణం

**ఇంటర్నెట్ బ్రౌజింగ్ డేటాను క్లియర్ చేయండి...**

నార్మల్‌గా ఈ టిప్‌ను మీరు ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు కూడా చేస్తూ ఉండండి. పాత ఫోన్‌ను అమ్మే సమయంలో మీరు అప్పటి వరకు బ్రౌజ్ చేసిన డేటా మొత్తం రికార్డు అయి ఉంటుంది. ఈ బ్రౌజింగ్ డేటాను క్లీన్‌చేయాలి. గూగుల్ అక్కౌంట్‌ను డిలీట్ చేసి లాగవుట్ అయిన తర్వాత Settings > Privacy > Clear Browsing Data లోకి వెళ్లి బ్రౌజింగ్ డేటాను క్లియర్ చేయలి.

**కొత్త ఫోన్‌ను కొనుగోలు చేసే ముందు...**

అనేక కంపెనీలు ఎప్పటికప్పుడు కొత్త, కొత్త ఫోన్‌లను అందిస్తున్నాయి. ఈ క్రమంలో కొత్త ఫోన్‌ను తీసుకునే ముందు, ర్యామ్,కెమెరా, ప్రాసెసర్, పనితీరు, అండ్రాయిడ్ వెర్షన్, కనెక్టివిటీ టెక్నాలజీ (4జిని కూడా సపోర్ట్ చేస్తుందా లేదా...)... వంటి పలు అంశాలను బేరీజు వేసుకోవాలి. కొత్త స్మార్ట్ ఫోన్ తీసుకునే ముందు మీరు తీసుకోవాలనుకునే ఫోన్స్‌ను కంపేర్ చేసుకోవాలి. దీని కోసం ఫ్లిఫ్‌కార్టులో "Add to compare" అనే ఆప్షన్‌ను తీసుకుని ఫోన్‌ల ఫీచర్స్‌ను కంపేర్ చేసుకొండి. దాదాపుగా ఒకసారి రెండుకంటే ఎక్కువ ఫోన్స్ ఫీచర్స్‌ను కంపేర్ చేసుకోవచ్చు. అన్ని రకాల ఫీచర్స్‌ను కంపేర్ చేస్తూ పూర్తి స్థాయి టేబుల్‌ను అందిస్తుంది.

అనేక మొబైల్ సైట్స్‌ను కూడా బ్రౌజ్ చేయండి. రేట్స్‌ను పలు ఇకామర్స్ సైట్స్‌లో చెక్ చేసుకొండి. ఉదాహరణకు "91 mobiles, (www.91mobiles.com) ... వంటి వెబ్‌సైట్స్ స్మార్ట్ ఫోన్స్‌కు సంబంధించి పూర్తి స్థాయి సమాచారాన్ని చక్కగా అందిస్తున్నాయి.

ఉదాహరణకు (www.gsmarena.com) ... వెబ్‌సైట్‌లో ఒక కెమోరా ద్వారా తీసే ఫొటో క్వాలిటీ ఎలా ఉంటుందో (పిక్షల్ కన్పించే తీరు) కూడా చెక్ చేసుకోవచ్చు. అక్కడ అనేక ఫొటో శాంపిల్స్ ఉంటాయి.

ఉంది. ఫేస్‌బుక్ ఫౌండర్ జుకెర్‌బర్గ్ రెడ్, గ్రీన్ కలర్స్‌తో ఇబ్బంది ఉండేది. అవి అతని కంటికి సరిపడేవి కావు. ఈ రెండు కలర్స్‌కు బిన్నంగా బ్లూ కలర్ అంటే ఇష్టపడటం.. అ కలరే అతని కంటికి సరిగ్గా కన్పించడం వలన బ్లూ కలర్‌నే ఎంచుకున్నారు.

### ఫేస్‌బుక్‌ను అసహ్యించుకుంటూనే...

ఫేస్‌బుక్‌లోకి లాగిన్ అయ్యే అనేక మంది ఉపయోగిస్తూనే ఫేస్‌బుక్ గురించి నెగిటివ్‌గా మాట్లాడుతుంటాం. ఈ ఫేస్‌బుక్ వల్ల ప్రయోజనం ఉండదు... సమయం వృధా .. అనేక మంది యువత చెడిపోతున్నారు... వంటి కామెంట్స్ చేస్తూనే రోజు ఫేస్‌బుక్‌లోకి లాగిన్ కాకుండా ఉండలేకున్నారు. అత్యధిక శాతం మంది ఈ ఫేస్‌బుక్ ఫోబియాలోనుంచి బయటకు రాలేకున్నారు.

### ఒంటరిగా ఉన్న వారు ఫేస్‌బుక్ ద్వారా...

అనేక మంది ఒంటరిగా ఉన్నవారు.. బార్య లేదా భర్త లేనివారు ఫేస్‌బుక్‌లో కాలం గడిపేస్తున్నారు. అక్కడే వర్చ్యువల్ స్నేహితులు లబిస్తే, వారితోనే కాలక్షేపం చేస్తున్నారు. నిజజీవితంలో కూడా ఒక స్నేహితుడు రియల్‌గా కళ్ల ముందు కన్పిస్తే అంతగా మాట్లాడం కానీ ఫేస్‌బుక్‌లో అపరిచుతులతో గంటల కొద్ది మాట్లాడుతూనే ఉండేవారు ఉన్నారు. ఇటువంటి అనేక చెడు కారణాల వలన ఫేస్‌బుక్ భవిష్యత్‌లో మూతపడక తప్పదు అనే భావన ఉంది. కానీ ప్రస్తుత పరిస్థితులలో ఫేస్‌బుక్‌ను అనేక మంది తమ బిజినెస్ అవసరాలకు అలాగే నాలెడ్జి షేరింగ్‌కు ఉపయోగిస్తున్న కారణంగా ఫేస్‌బుక్ యూసర్స్ తగ్గే అవకాశమే లేదు. ప్రస్తుతం అనేక మంది కొత్తగా అక్కౌంట్ క్రియేట్ చేసుకుంటున్నారు... అలాగే అక్కౌంట్‌ను డియాక్టివేట్ చేసుకునే వారు కూడా ఉన్నారు.

### ఫేస్‌బుక్ ద్వారా ఇలా కూడా జరుగుతుందా...

ఫేస్‌బుక్ ద్వారా అనేక మంది మనకు ఫ్రెండ్స్ అవుతుంటారు. ఇష్టం లేని వారిని అన్‌ఫ్రెండ్ చేయవచ్చు. అలాగే ఫేస్‌బుక్‌లో నిత్యం అనేక పోస్ట్‌లను మనం పోస్ట్ చేస్తుంటాం. ఈ పోస్ట్‌లను లైక్, షేర్, కామెంట్ చేయవచ్చు. అన్‌ఫ్రెండ్ చేసారని, పోస్ట్‌లను లైక్ చేయలేదని, షేర్ చేయలేదని .. ఇలాంటి కారణాలతో కూడా అనేక మంది గొడవలు కూడా పడుతున్నారు.




### ఫేస్‌బుక్ మన బ్రౌజింగ్ ట్రాక్ చేస్తుందా...

ఫేస్‌బుక్ తను తయారు చేసిన విడ్‌గెట్స్ ద్వారా ఇంటర్నెట్‌లో మనం ఎటువంటి వెబ్‌సైట్స్‌ను బ్రౌజ్ చేస్తున్నామనేది ట్రాక్ చేస్తూనే ఉంటుంది. ఫేస్‌బుక్‌లోకి లాగిన్ అయిన తర్వాత వేరే సైట్స్‌ను బ్రౌజ్ చేస్తుంటే అక్కడి నుంచే మనం అక్కడి విషయాలను ఫేస్‌బుక్ ద్వారా కూడా షేర్ చేయడం, పోస్ట్ చేయడం చేయవచ్చు.కావున ఫేస్‌బుక్ యూసర్స్ మీరు బ్రౌజింగ్ చేసే విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా ఫేస్‌బుక్‌లోకి లాగిన్ అయినప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి.

### నిజమైన స్నేహితులు తక్కువే ...

ఫేస్‌బుక్ వాస్తవంగా మన స్నేహితులు ఎవరైనా ఉంటే వారితో కనెక్టు కావడానికి ఉపయోగించాలి. ఫేస్‌బుక్‌లోకి లాగిన్ అయిన తర్వాత మన స్నేహితులను యాడ్ చేసుకుంటాం. అలాగే మన స్నేహితుల స్నేహితులను కూడా యాడ్ చేసుకుంటాం. వాస్తవంగా మనకు తెలిసిన వారి సంఖ్య చాలా తక్కువగానే ఉంటుంది. కానీ ఫేస్‌బుక్‌లోని మన స్నేహితుల సంఖ్య కనీసం 1000 లేదా అంతకంటే ఎక్కువగానే ఉంటుంది. అంటే తెలియని అనేక మందిని మనం స్నేహితులుగా చేర్చుకుంటున్నాం. ఇలా యాడ్ చేస్తే సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. కానీ మన లిస్ట్‌లో ఉన్న వారినుంచి మనకు ఎప్పుడైనా ఇబ్బంది కలిగి అవకాశం లేకపోలేదు. కావున ఫేస్‌బుక్ యూసర్స్ జాగ్రత్తగా ఉండాలి.

### అదో రకం జనాలు అనేక మంది...

ఫేస్‌బుక్‌లోని జనాలలో అనేక మంది అనేక రకాలుగా ప్రవర్తిస్తుంటారు. అడ, మగవారిలో ఇద్దరిలో ఒకరి కొసం ఇంకొకరు వెతకడం సహజంగానే జరుగుతుంది. కానీ అడవారు అడవారినే అలాగే మగవారు మగవారినే (గే & లెస్బియన్స్) ఇష్టపడేవారు కూడా ఉంటారు. ఫేస్‌బుక్ అక్కౌంట్ ఉండటమే కావు ఇలాంటి వారి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలి.

ఫేస్‌బుక్‌లో ఇన్‌బాక్స్‌లోకి వచ్చిన hi అని వెళ్లిపోతుంటారు. అలాగే కొన్ని రకాల మేసేజ్‌లతో కవ్విస్తుంటారు. కొంత మంది ఏదేని మాట్లాడితే తిరిగి జవాబు ఇవ్వరు. ఫేస్‌బుక్‌లో దీన్నే "Poke" అని అంటారు.

### ఫేస్‌బుక్ ద్వారా శిక్షలు కూడా...

ఫేస్‌బుక్ ద్వారా ఏదైనా చేయవచ్చు అనుకంటే పొరపాటే. ఫేస్‌బుక్ ద్వారా తప్పుడు సమాచారం (సంఘ వ్యతిరేక) ప్రచారం చేసిన ఇతరులకు ఇబ్బంది కల్గించినా .. దాన్ని నేరం కింద పరిగణించి శిక్షలు కూడా వేస్తున్నారు. ఇటీవల అనేక మంది (మన రాష్ట్రాలో కూడా జరిగింది) ఫేస్‌బుక్ కారణంగా జైలుకు కూడా వెళ్లి వచ్చారు. అందుకే ఫేస్‌బుక్‌ను మంచికే ఉపయోగిస్తే ఎటువంటి సమస్య ఉండదు పైగా మన కెరీర్ ఉన్నతికి దోహదపడుతుంది. కానీ మనిషి చెడుకు దగ్గరైనట్టు మంచికి దగ్గర కాలేడు. ఈ ట్రెండ్ మారాలి అప్పుడే మంచి సమాజాన్ని చూడగలం. వచ్చే సంచికలో మరిన్ని సోషల్ మీడియా అంశాలతో కలుద్దాం.



✍ గాడ్జెట్స్ అనేకం ఇంటిలోకి వచ్చి చేరుతున్నాయి. ఒకప్పుడు ఇంటిలో రేడియో మాత్రమే ఉండేది .. తర్వాత టి.వి దీని తర్వాత కంప్యూటర్, ల్యాప్‌టాప్, ప్రింటర్, గేమింగ్ డివైజెస్, స్మార్ట్ ఫోన్స్, ఐపాడ్ .. ఇలా అనేక రకాల గాడ్జెట్స్‌ను నిత్యం ఇంటిలోను, ఆఫీస్‌లలో ఉపయోగిస్తున్నారు. వీటిని సరిగ్గా నిర్వహించడం కూడా ఎంతైనా అవసరం. ముఖ్యంగా కంప్యూటర్, ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, గేమింగ్ డివైజ్‌లను (ప్లేస్టేషన్, ఎక్స్‌బాక్స్, జాయిస్టిక్..వంటివి) క్లీనింగ్ ఉంచడం ఎంతైనా అవసరం.

# టెక్ గాడ్జెట్స్ క్లీనింగ్‌కు పలు పరికరాలు

✍ ఎలక్ట్రానిక్ డివైజెస్ లేదా గాడ్జెట్స్‌ను క్లీనింగ్ ఉంచడం కోసం పలు రకాల మెథడ్స్ ఉన్నాయి వీటి ద్వారా కొంత మేరకు మీరు క్లీనింగ్ చేసుకోగలరు. గాడ్జెట్స్ క్లీనింగ్‌గా ఉంచడం అలాగే ఎటువంటి డస్ట్ ఇంటర్నల్‌గా ఉండకుండా చేయాలి. కంప్యూటర్స్ ల్యాప్‌టాలలో కొంత కాలానికి విపరీతమైన డస్ట్ చేరుతుంది. దీని వలన ఇవి త్వరగా వేడెక్కడం, నెమ్మదిగా పనిచేయడం జరుగుతుంది.

### స్క్రీన్ వైప్స్ ...

మనం ఉపయోగించే ల్యాప్‌టాప్ స్క్రీన్, మానిటర్ స్క్రీన్, స్మార్ట్ ఫోన్ స్క్రీన్ క్లీన్‌గా ఉంచడం ద్వారానే డిస్‌ప్లే స్పష్టంగా ఉంటుంది. ఇంటిలోని టి.విని కూడా క్లీన్ చేయడం కోసం వీటిని ఉపయోగించవచ్చు. స్క్రీన్‌లపై ఉండే దుమ్ము, ధూళిని క్లీన్ చేయడం కోసం స్క్రీన్ వైప్స్ లభిస్తాయి. మొత్తటి బట్టను ఉపయోగించడం కంటే వీటిని ఉపయోగిస్తే బాగుంటుంది.

### స్క్రీన్ క్లీనింగ్ కిట్ ...

స్క్రీన్ క్లీన్ చేయడానికి ప్రత్యేకంగా తక్కువ ధరలోనే కిట్స్ లభిస్తుంటాయి. స్క్రీన్ మీద డస్ట్ చేరడమే కాకుండా ఫింగర్ ప్రింట్స్, ఇతర మరకలు కూడా పడుతుంటాయి. వీటిని బట్టతో తుడవడం ద్వారా ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా స్క్రాచెస్ పడే అవకాశం ఉంది. దీన్ని నివారించడానికి ప్రత్యేకంగా క్లీనింగ్ కిట్‌ను ఉపయోగించాలి. క్లీనింగ్ కిట్‌లో మైక్రో ఫైబర్ క్లాత్, క్లీనింగ్ లిక్విడ్స్ వస్తాయి.. కావున వీటి ద్వారా సులువుగా, చక్కగా మీ డివైజ్‌లను క్లీనింగ్ చేసే వీలుంది. ఈ కిట్‌లను ఉపయోగించి క్లీనింగ్ చేయడం ద్వారా స్క్రీన్ పూర్తి స్థాయిలో క్లీన్‌గా ఉంటూ డిస్‌ప్లే స్పష్టంగా కన్పిస్తుంది. స్క్రీన్ మసకగా ఉంటే డిజైనర్స్‌కు, ఫొటోలతో పనిచేసే వారికి కొంత మేర సమస్య ఉంటుంది.

### ఎయిర్ బ్లోయర్ ...

కంప్యూటర్‌లో ముఖ్యమైన భాగం సిపియు లేదా సిస్టమ్ యూనిట్. ఇందులో మొత్తం హార్డ్‌డిస్క్, మదర్‌బోర్డ్ ర్యామ్ .. వంటివన్నీ ఒకేచోట ఉంటాయి. కాస్త స్పేస్ ఉన్న క్యాబినెట్ తీసుకోవాలి. రెండవ పాయింట్ లోపల రెండు ఫ్యాన్స్ ఉండేలా చూసుకోవాలి. సిస్టమ్ యూనిట్‌ను కొంత కాలం తర్వాత తెరిచి చూస్తే విపరీతమైన డస్ట్ ఉండటం గమనించే ఉంటారు. దీన్ని క్లీన్ చేయాలంటే తప్పకుండా ఎయిర్ బ్లోయర్‌ను ఉపయోగించాలి. సిస్టమ్ యూనిట్‌ను వేరుగా చేసి ఎయిర్‌బ్లోయర్‌ను అప్లై చేస్తే మొత్తం డస్ట్ క్లీన్ అవుతుంది. తర్వాత సాఫ్ట్ బట్టతో క్లీన్ చేయాలి.

### కెమెరా బ్లోయర్...

కెమెరాల కోసం ప్రత్యేకంగా బ్లోయర్స్ అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా క్లీన్ చేయడం కోసం ప్రత్యేకంగా సాఫ్ట్ క్లాత్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

DSLR కెమెరాలో ఇమేజ్ సెన్సార్ ముఖ్యంగా ఉంటుంది. ఫోటో క్వాలిటీ దీని మీద అదారపడి ఉంటుంది. వీటిని ఉపయోగించే వారు తరుచుగా లెన్స్‌ను మారుస్తూ ఉంటారు. ఈ క్రమంలో ఇమేజ్






సెన్సార్స్‌పై డస్ట్ వస్తుంది. వీటిని క్లీన్ చేయడానికి ప్రత్యేకంగా బ్లోయర్స్ వస్తాయి.

**లెన్స్‌పెన్ ...**

కెమెరా లెన్స్‌ను క్లీన్ చేయడానికి ప్రత్యేకంగా లెన్స్‌పెన్ అందుబాటులో ఉన్నాయి.వీటిని ఉపయోగించి డిజిటల్ కెమెరాలను, స్మార్ట్ ఫోన్ కెమెరా లెన్స్‌ను కూడా క్లీన్ చేయవచ్చు.

**సైబర్ క్లీన్...**

బయోడిగ్రేడబుల్ క్లీనింగ్ కిట్ వచ్చే దీని ద్వారా ఎలక్ట్రానిక్ డివైజ్‌లను క్లీన్ చేయవచ్చు. వీటి ద్వారా డివైజ్‌లపై ఉండే జెర్మ్‌లను



కూడా క్లీన్ చేయవచ్చు. డివైజ్‌లపై డస్ట్ అలాగే ఉండటం ద్వారా కొంత కాలానికి డివైజ్‌లు కలర్ మారడం జరుగుతుంది.

**కంప్రెస్‌డ్ ఎయిర్ క్లీన్ ...**

దీన్ని ఉపయోగించి కూడా గాడ్జెట్స్‌ను క్లీన్ చేయగలం. ఇది స్ప్రే పెయింట్ కాన్ మాదిరిగా కన్పిస్తూ ఉంటుంది. దీని ద్వారా క్లీన్ చేసే సమయంలో పైప్‌ను గాడ్జెట్‌కు దగ్గరగా తీసుకుని వచ్చి.. స్ప్రే చేయడం ద్వారా క్లీన్ చేయగలం.

**క్లీనింగ్ గురించి సూక్ష్మంగా చెప్పాలంటే...**

కంప్యూటర్ -- ఇందులో మానిటర్‌ను స్క్రీన్‌ను క్లీన్ చేయగలం. ప్రత్యేక స్క్రీన్ క్లీనింగ్ కిట్‌లను ఉపయోగించండి. అలాగే సిస్టమ్ యూనిట్‌లోని డస్ట్‌ను బ్లోయర్‌ను ఉపయోగించి క్లీన్ చేయవచ్చు.

ల్యాప్‌టాప్ -- ల్యాప్‌టాప్‌లో స్క్రీన్‌ను మాత్రమే మనం క్లీన్ చేయగలం.



అలాగే బ్లోయర్ ద్వారా కీబోర్డ్‌ను క్లీన్‌చేయగలం. కానీ మానిటర్‌ను ఓపెన్ చేసి క్లీన్ చేయాలంటే తప్పకుండా ల్యాప్‌టాప్ సర్వీస్ సెంటర్‌కు తీసుకుని వెళ్లడం మంచిది. ల్యాప్‌టాప్ ఇంటర్నల్‌గా క్లీన్ చేస్తే తప్పకుండా వేడి తగ్గుతుంది.

మొబైల్ ఫోన్ -- మొబైల్ ఫోన్‌లో కూడా స్క్రీన్ క్లీన్ చేయడానికి ఇక్కడ చెప్పుకున్న స్క్రీనింగ్ కిట్‌ను తీసుకొండి.

## గాడ్జెట్స్ - స్వచ్ఛ భారత్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మన ఇంటిలోను, చుట్టుపక్కల పరిసరాలు క్లీనింగ్ ఉండటమే కాకుండా మన వద్ద ఉండే ఎలక్ట్రానిక్ డివైజ్‌లు ఎంత క్లీనింగ్ ఉన్నాయో మనం గమనిస్తున్నామా..! లేదు చాలా మంది ముఖ్యమైన ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌ను క్లీనింగ్ చేయకుండానే అలాగే సంవత్సరాల తరబడి ఉపయోగిస్తుంటారు. ఒకసారి క్లీన్ చేసి చూడండి ... పనితనం ఖచ్చితంగా పెరిగి తీరుతుంది.

## ఆన్‌లైన్‌లో ప్రయత్నించండి

మనం ఇక్కడ చెప్పుకునే క్లీనింగ్ పనిముట్లు రియల్‌గా షాపింగ్ చేసి కొనాలంటే లభించవచ్చు ... లేదా లభించకపోవచ్చు. కానీ నేడు ఆన్‌లైన్‌లో షాపింగ్ పెరిగిన కారణంగా ఇటువంటి క్లీనింగ్ కిట్స్‌ను ఆన్‌లైన్‌లోని ప్రముఖ వెబ్‌సైట్స్ ద్వారా అర్డర్ చేసి తెప్పించుకొండి. క్లీనింగ్ కిట్స్ మాన్యువల్‌తో పాటు వస్తాయి .. కావున చదివి డివైజ్‌లను జాగ్రత్తగా క్లీన్ చేసే ప్రయత్నం చేయండి.






# ఫేస్‌బుక్‌లోని ఈ సెట్టింగ్స్‌ను గమనిస్తున్నారా...!


✍ ఫేస్‌బుక్ అక్కౌంట్‌ని క్రియేట్ చేసుకునే సమయంలో... అందులోని ముఖ్యమైన సెట్టింగ్స్ ఏమిటి అనేది తెలుసుకోవాలి. ఫేస్‌బుక్‌ని ఉపయోగిస్తున్న సమయంలో ఈ సెట్టింగ్స్ అవసరాన్ని బట్టి ఉపయోగించాలి. అనేక సంవత్సరాలుగా ఫేస్‌బుక్‌ను ఉపయోగించే వారు చిన్న, చిన్న సెట్టింగ్స్ తెలియకపోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటి వరకు ఇలా అనేక మంది ఫేస్‌బుక్ ద్వారా ఇబ్బంది పడినవారే. కాస్త నాలెడ్జి ఫేస్‌బుక్ అక్కౌంట్‌ను సేఫ్‌గా ఉంచవచ్చు. అలాగే ఫేస్‌బుక్‌లోని ఫేక్ మనుషుల పట్ల, మిమ్మల్ని టార్గెట్ చేసే శత్రువల పట్ల జాగ్రత్తగా ఉండవచ్చు. ఫేస్‌బుక్ వినియోగదారులు తప్పకుండా గమనించాల్సిన కొన్ని ముఖ్య అంశాలను ఇక్కడ వివరంగా ఫోటోలతో సహా అందిస్తున్నాం గమనించగలరు.

## మొదటగా పాస్‌వర్డ్ ...

ఫేస్‌బుక్ అక్కౌంట్ యూసర్స్ తప్పకుండా పాస్‌వర్డ్‌ను కఠినతరంగా ఉండేలా చూసుకోవాలి. తప్పకుండా లెటర్స్, న్యూమరిక్స్, స్పెషల్ క్యారెక్టర్స్ ఉండేలా చూడాలి. అప్పుడే పాస్‌వర్డ్ ఇతరులు తెలుసుకోవడం, గుర్తుపెట్టుకోవడం, హ్యాక్ చేయడం కష్టమే.

## పాస్‌వర్డ్‌ను తరుచుగా మారుస్తూ ఉండాలి...

మీ ఫేస్‌బుక్ పాస్‌వర్డ్‌ను ఇతరులకు ఇవ్వడం చేయకూడదు. అలాగే పాస్‌వర్డ్‌ను తప్పకుండా అప్పుడప్పుడు మారుస్తూ ఉండాలి. దీని కోసం ఫేస్‌బుక్‌లోకి లాగిన్ అయిన తర్వాత కుడివైపున పై భాగాన ఉండే చిన్న యారో ఐకాన్‌ను క్లిక్ చేసి సెట్టింగ్స్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఇక్కడ పాస్‌వర్డ్ అనే లింక్‌ను క్లిక్ చేసి పాత పాస్‌వర్డ్‌ను టైప్ చేసి, కొత్త పాస్‌వర్డ్‌ను ఎంటర్ చేయాలి. ఇక్కడ పైన చెప్పినట్టు కాస్త కఠినమైన పాస్‌వర్డ్‌ను ఉంచండి.




## ఇబ్బంది పెట్టే వారిని బ్లాక్ చేయండి ...

తెలిసిన స్నేహితులతో పాటు అనేక మంది తెలియని వారు కూడా యాడ్ అవుతూ ఉంటారు. ఇలా యాడ్ అయ్యే వారు ఏదో ఒక రీతిలో ఇబ్బంది పెట్టవచ్చు. వీరిని అన్‌ఫ్రెండ్ చేయండి. దీని కోసం కింది విధంగా చేయండి.

ఇది వరకు చెప్పినట్టు సెట్టింగ్స్‌ను ఎంచుకున్న తర్వాత ఎడమ వైపున ఉండే బ్లాకింగ్ అనే లింక్‌ను క్లిక్ చేయండి. ఇక్కడ యూసర్స్‌ను బ్లాకింగ్ చేసే ఆప్షన్ ఉంటుంది. యూసర్ పేరు ఎంట్రీ చేసి బ్లాక్ చేయండి.


## ఫేస్‌బుక్ లాగిన్ అయితే మీ మొబైల్‌కు మేసేజ్ ..


ఫేస్‌బుక్ ఎప్పుడైనా లాగిన్ అయితే, వెంటనే మొబైల్‌కు లాగిన్ అయినట్టు మేసేజ్ వస్తుంది. దీని కోసం సెట్టింగ్స్‌లోకి వెళ్లి కింది విధంగా చేయండి. సెట్టింగ్స్‌ను ఓపెన్ చేసిన తర్వాత ఎడమ వైపున ఉండే సెక్యూరిటీని ఎంచుకోవాలి. ఇప్పుడు లాగిన్ అలర్ట్స్‌ను ఎంచుకుని ఇక్కడ మొబైల్ ఫోన్‌ను ఇవ్వడం ద్వారా మీ మొబైల్‌కు లాగిన్ అయినప్పుడు అలర్ట్ మేసేజ్ వస్తుంది.

## ఆటో ప్లే ఆఫ్‌లో ఉంచండి...

ఫేస్‌బుక్‌లో ఇమేజ్‌లతో పాటు అనేక వీడియోలు కూడా ఉంటాయి. ఇటువంటి వీడియోలు ఆటోమేటిక్‌గా ప్లే కాకుండా ఉండాలంటే ఇక్కడ చెప్పుకునే సెట్టింగ్‌ను అప్లై చేయాలి.

సెట్టింగ్స్‌ను సెలెక్ట్ చేసుకున్న తర్వాత డిస్‌ప్లే అయ్యే విండోలో ఎడమవైపున







కింద ఉండే వీడియోస్‌ను ఎంచుకోవాలి. దీని క్లిక్ చేసిన తర్వాత వచ్చే ఆటో ప్లే వీడియోస్‌ను ఎంచుకుని వీడియోస్ ఆటోప్లే కాకుండా ఆఫ్‌లో ఉంచాలి.

### స్పామ్ మేసేజ్‌లను సులువుగా గుర్తించవచ్చు.

ఫేస్‌బుక్‌లో విపరీతంగా స్పామ్ మేసేజ్‌లు వస్తుంటాయి. మనం క్లిక్ చేసిన వెంటనే మొత్తం ఫ్రెండ్స్‌కు మేసేజ్ వెళ్లుతుంది. అనేక మంది తెలియక ఆసక్తి కల్గించే మేసేజ్‌లను ఫోర్న్ మేసేజ్‌లను క్లిక్ చేస్తుంటారు. అది మన స్నేహితులకు కూడా వ్యాప్తి చెందుతుంది. ఫేస్‌బుక్ స్పామ్ గురించి గత సంచికలలో వివరంగా తెలుసుకున్నాం.




### ఇది వరకు ఎక్కడ లాగిన్ అయ్యారు...

మీరు ఇది వరకు ఎక్కడైనా లాగిన్ అయిన వెంటనే అక్కడ మీ యూసర్‌నేమ్, పాస్‌వర్డ్ సేవ్ అయి ఉంటాయి. దాన్ని తొలగించాలంటే ఫేస్‌బుక్‌లోని సెట్టింగ్స్‌లోకి వెళ్లి ఇలా చేయాలి. దీని ద్వారా ఇది వరకు ఎక్కడ లాగిన్ అయ్యారో వాటినన్నింటిని క్లోజ్ చేయవచ్చు. సెట్టింగ్స్‌ను ఓపెన్ చేసిన తర్వాత, సెక్యూరిటీని క్లిక్ చేయండి. ఇక్కడ "Where you're logged in" అనేక లింక్‌ను క్లిక్ చేయండి. ఇక్కడ ఇది వరకు మనం లాగిన్ అయిన సెషన్‌ను చూపిస్తుంది. End activity అని క్లిక్ చేయడం ద్వారా అ సెషన్‌ను క్లోజ్ చేయవచ్చు.

### చాటింగ్ వద్దనుకుంటే ఆఫ్‌లో ఉంచండి...

ఫేస్‌బుక్‌లోకి లాగిన్ అయిన తర్వాత మనకు కుడివైపు ఆన్‌లైన్‌లో ఉన్నవారందరు కన్పిస్తుంటారు. ఇలా ఆన్‌లైన్‌లో ఉన్నప్పుడు మనకు కంటిన్యూగా మేసేజ్‌లు వచ్చే అవకాశం ఉంది. చాలా మంది మనం ఆన్‌లైన్‌లో ఉన్నామని కన్పిస్తే వెంటనే చాటింగ్ చేయడానికి మేసేజ్‌లు పంపుతుంటారు. మనం ఎవరికీ కన్పించకుండా ఉంటూనే ఫేస్‌బుక్ బ్రౌజింగ్ చేయాలంటే కుడివైపు కింద ఉండే ఐకాన్‌ను (చక్రం మాదిరిగా) క్లిక్ చేయాలి. డిస్‌ప్లే అయ్యే మెనూ నుంచి Turn off chat అనే ఆప్షన్‌ను ఎంచకోవాలి.

### ప్రత్యేక పేజీని క్రియేట్ చేస్తుంటే...

ఇప్పటికే పర్సనల్ అక్కౌంట్‌ను కలిగి ఉంటే అక్కడి నుంచే ప్రత్యేక పేజీని క్రియేట్ చేయాలంటే చేయవచ్చు. ఇక్కడ నుంచి కాకుండా వేరుగా క్రియేట్ చేయండి. పూర్తిగా మొదటి నుంచే పేజీని క్రియేట్ చేసి ప్రమోట్ చేయండి. ఒకే అక్కౌంట్ నుంచి రెండు పేజీలను క్రియట్ చేయవద్దు.

### వాల్‌ను క్లీన్ చేస్తూ ఉండాలి...

మన అక్కౌంట్‌ను ఉపయోగిస్తున్నప్పుడు వాల్ మీద అనేక పోస్ట్‌లు వచ్చి చేరుతుంటాయి. వాల్‌ను క్లీన్ చేస్తూ ఉండాలి. వాల్‌లో మీకు నచ్చని పోస్ట్‌లు వచ్చి చేరుతుంటే వాటిని అక్కడే క్లీన్ చేయవచ్చు. దీని కోసం మేసేజ్‌కు కుడివైపున ఉండే యారో బటన్‌ను క్లిక్ చేసి డిస్‌ప్లే అయ్యే మెనూ నుంచి డిలీట్‌ని ప్రెస్ చేయడం ద్వారా పోస్ట్ డిలీట్ అవుతుంది. లేదా టైమ్ లైన్ నుంచి హైడ్ చేసే ఆప్షన్ కూడా ఉంది.

### గేమ్ రిక్వెస్ట్‌లను ఆఫ్‌లో ఉంచాలంటే...

ఫేస్‌బుక్ ద్వారా కంటిన్యూగా గేమ్ రిక్వెస్ట్‌లు వచ్చి చేరుతుంటాయి.. వీటిని వద్దనుకుంటే డిసేబుల్ చేయవచ్చు. దీని కోసం కింది విధంగా చేయండి. ఫేస్‌బుక్‌ను ఉపయోగించే ముందుగా ఫేస్‌బుక్‌లోని సెట్టింగ్స్‌లోకి వెళ్లితే.. ప్రైవసీ, బ్లాకింగ్, కంటెంట్ మేనేజ్‌మెంట్, పాస్‌వర్డ్ సెట్టింగ్ ... వంటి పలు ముఖ్య ఆప్షన్స్ ఉంటాయి. వీటి గురించి తెలుసుకుని వీటిని మీ అక్కౌంట్‌కు ఖచ్చితంగా అవసరం ఉన్నప్పుడు అప్లై చేసుకోవాలి. ఉపయోగపడే కొన్ని ముఖ్య అంశాలను తెలుసుకున్నాం. రానున్న సంచికలలో సోషల్ మీడియా గురించి పలు ఇతర అంశాలను అప్‌డేట్ చేస్తూ ఉంటాం.

KNOW MORE ABOUT TRADING
(Equity - Futures - Options - Currency and Commodity)
Become a Professional Trader with 3 Simple Rules
Don't depend on others recommendations
Know yourself when to buy and when to sell
Bulls & Bears Trading and Training Centre
Krishna Chitumalla : Cell - 8121816432
Blog : https://bullsandbearstrading.wordpress.com



# ప్రతి అవసరానికి ఒక్కో వెబ్‌సైట్

# సింపుల్ బట్ బెస్ట్ వెబ్‌సైట్స్

✍ వెబ్‌సైట్స్‌లో కొన్ని సమాచారాన్ని ఇస్తుంటే, మరికొన్ని వెబ్‌సైట్స్ ప్రత్యేక సర్వీస్‌లను ఇస్తుంటాయి. ఈ వెబ్‌సైట్స్ ద్వారా ప్రాక్టికల్‌గా కొన్ని అంశాలను మనం చేసి చూడవచ్చు. ఉదాహరణకు మీకు కీబోర్డ్ టైప్ చేయడం ప్రాక్టీస్ కావాలన్నా ఏవేని స్టోరీలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేయాలన్నా, పాత వెర్షన్స్ సాఫ్ట్‌వేర్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నా, వెంటనే మీ ఇన్విటేషన్స్ అక్కడికక్కడే తయారుచేయాలన్నా, అనేక మూవీలు ఎక్కడున్నాయో తెలుసుకోవాలన్నా, ఇమెయిల్ ద్వారా ముఖ్యమైన విషయాలు అలెర్ట్‌గా రావాలన్నా...ఇలా ఒకటేమిటి అనేక విషయాలు మీరు ప్రాక్టికల్‌గా తెలుసుకోవాలంటే ఇక్కడ చెప్పుకునే ఈ వెబ్‌సైట్స్‌ను బ్రౌజింగ్ చేయాలంటే. ఇలా ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన వెబ్‌సైట్స్‌ను ఇక్కడ లిస్ట్ చేసాం. వీటి గురించి తెలుసుకోవాంటే తప్పకుండా వాటిని బ్రౌజ్ చేయాలి. కొన్ని వెబ్‌సైట్స్ స్క్రీన్‌షాట్స్ ఇచ్చాం. వెబ్‌సైట్‌లోకి వెళ్లితే ఎలా ఉపయోగించాలో మీకు అర్థమవుతుంది.

### ShareOnFB.com

ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రాంక్ స్టోరీలు తయారుచేసి వాటిని సోషల్ మీడియాలో (ఫేస్‌బుక్, ట్విట్టర్.. వంటివి) షేర్ చేసుకోవచ్చు.


### WhichDateWorks.com

ఆన్‌లైన్ ఇన్విటేషన్స్ తయారుచేయడానికి ఉపయోగపడుతుంది.

### imo.im

మీ బంధువుల, స్నేహితులతో టచ్‌లో ఉండవచ్చు. దీని ద్వారా ఉచితంగా టెక్స్ట్, వీడియో, వాయిస్ చాట్ చేయవచ్చు. సోషల్ మీడియాలో జరిగేది కూడా ఇదే.

### MySlideRule.com




ఎడ్యుకేషన్‌కు సంబంధించి సమాచారం అందించడంలో ఈ సైట్ ఉపయోగపడుతుంది. ప్రముఖ యూనివర్సిటీల అల్యూమినీ దీన్ని తయారు చేసారు.

### yourstory.com

అనేక స్టార్టప్ సంస్థల గురించి వారి సక్సెస్ స్టోరీస్ గురించి తెలియ చేసే బెస్ట్ వెబ్‌సైట్. ఈ సైట్ ద్వారా అనేక మంది తమ ఐడియాలతో జీవితంలో ముందుకు వెళ్లుతున్నారో తెలుసుకోవచ్చు. ఇటీవలనే దీన్ని తెలుగు వెర్షన్‌ను telugu.yourstory.com కూడా విడుదల చేసారు. అనేక స్టోరీలు తెలుగులో ఇస్తున్నారు.

### keybr.com

కీబోర్డ్ టైపింగ్ అనేది తెలియకపోతే కష్టమైన పనే. ఒకప్పుడు టైపింగ్ ఇనిస్టిట్యూట్స్ ఉండేవి. ఇప్పుడవి లేవు. నేరుగా కంప్యూటర్ మీదనే ప్రాక్టీస్ చేయాలి. దీని కోసం ప్రత్యేకంగా టైపింగ్ ట్యూటర్ అనేక సాఫ్ట్‌వేర్స్ ఉన్నాయి. వీటి ద్వారా కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో కూడా వెబ్‌సైట్స్ ఉన్నాయి.


మీ కీబోర్డ్ కీస్ ఏవి పనిచేయడం లేదో టెస్ట్ చేయాంటే KeyboardTester.com ద్వారా టెస్ట్ చేయవచ్చు.

### InternetDirectory.info

ఆన్‌లైన్‌లో లక్షల కొద్దీ డొమైన్స్ ఉన్నాయి. డొమైన్స్ అనేకం కేవలం రిజిస్టర్ అయి ఉంటాయి. వీటికి వెబ్ స్పేస్ ఉండదు... వాటిలో డేటా ఉండదు. ఇంటర్నెట్‌లో ఉండే డొమెన్స్‌ను లిస్ట్ చేసి అందించడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది.

### oldversion.com

ఒక్కోసారి పాత వెర్షన్ సాఫ్ట్‌వేర్స్ చాలా అవసరం ఉంటాయి. కానీ





అవి దొరకవు. ఆన్‌లైన్‌లో లెటెస్ట్ వెర్షనే హైలేట్ అయి ఉంటుంది. పాత వెర్షన్స్ కావాలంటే పై వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓల్డ్ ఈజ్ గోల్డ్ కదా... ఈ వెబ్‌సైట్‌ను కాస్త గుర్తు పెట్టుకోండి.

### ZeroDollarMovies.com

ఆన్‌లైన్‌లో అనేక మూవీలు లభిస్తుంటాయి. ఇదే సంచికలో మూవీలు ఉచితంగా లభించే బెస్ట్ వెబ్‌సైట్స్‌ను కూడా ఇచ్చాం. అయితే యుట్యూబ్‌లో లభించే ఉచిత మూవీలు ఏమిటో తెలుసుకోవాలంటే చాలా సమయం పడుతుంది. ఇందులో లక్షల కొద్దీ వీడియోలు ఉన్నాయి. 15 వేలకు పైగానే మూవీలు ఇందులో ఉన్నాయి. వీటిని ఎటువంటి ఖర్చు లేకుండానే ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లభించే మూవీల వివరాలన్నీ కూడా ఇక్కడ లిస్ట్ చేయబడి ఉన్నాయి.

### Alertful.com

మనం చేయాల్సిన పనులను ఉచితంగా రిమైండ్ చేసేవారుంటే బాగుంటుంది కదా. ఉచితంగా రిమైండ్ చేయడానికి పై వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. ఇమెయిల్ ద్వారా అలర్ట్స్ వస్తుంటాయి.

### roadtrippers.com

వెబ్ & మొబైల్ ట్రావెల్ ప్లానింగ్ ప్లాట్‌ఫాం. ఇప్పటివరకు 5.5 మిలియన్ ట్రిప్స్ బుక్ అయ్యాయి.

### duckduckgo.com

గూగుల్, యాహూ, బింగ్ సెర్చ్‌ఇంజన్స్ మనం చేసే సెర్చింగ్స్‌ను ట్రాక్ చేస్తూ రికార్డు చేస్తుంటాయి. మనల్ని ట్రాక్ చేయకుండా స్మార్ట్ సెర్చింగ్‌ను ఈ వెబ్‌సైట్ అందిస్తుంది. ప్రైవసీ ఉంటుంది. ఎటువంటి క్లట్టర్ ఉండదు.

### padmapper.com

మ్యాప్‌ను ఆధారం చేసుకుని అపార్ట్‌మెంట్స్‌ను లిస్ట్ చేసి అందించే సెర్చ్‌ఇంజన్. ఫిక్షర్స్, స్ట్రీట్‌వ్యూ, ఫిల్టర్స్‌ను ... అందిస్తుంది.

### printfriendly.com

ఏదేని వెబ్‌పేజీ మీకు కావాలంటే నేరుగా కాపీ చేయడం కానీ లేదా అక్కడి నుంచే ప్రింట్ చేయడం కానీ లేదా వెబ్‌పేజీ రూపంలో సేవ్ చేయడం కానీ చేస్తాం. ప్రింట్ చేసే సమయంలో వెబ్‌పేజీలోని క్లట్టర్ మొత్తం వస్తుంది. దీని వలన ప్రయోజనం ఉండదు. ఒక వెబ్‌పేజీ ప్రింటర్ ఫ్రెండ్లీ కావాలన్నా అలాగే పిడిఎఫ్ కావాలన్నా కూడా ఈ వెబ్‌సైట్ సహకరిస్తుంది.

### TypingWeb.com

ఇది వరకే టైపింగ్ ట్యూటర్ గురించి చెప్పుకున్నాం. టైపింగ్ నేర్చుకోవాలనుకునే వారికి సహకరించే బెస్ట్ వెబ్‌సైట్. ఉచితంగా దీని ద్వారా టైపింగ్ నేర్చుకోండి. అన్ని రకాల వయస్సు వారికి ఇది ఉపయోగపడుతుంది.

### Bonanza.com

ఇమేజ్, ఫొటోలలో కొన్ని ఇమేజ్‌లకు బ్యాక్‌గ్రౌండ్ ఉంటుంది. దీన్ని రిమూవ్ చేయాలంటే ఫొటోషాప్‌లో కష్టపడాలి. అంత అవసరం లేకుండానే సులువుగా ఈ ఆన్‌లైన్ సర్వీస్ ద్వారా ఇమేజ్‌లోని బ్యాక్‌గ్రౌండ్‌ను రిమూవ్ చేయగలం.

### CloudConvert.org

ఒక ఫార్మాట్ నుంచి వేరొక ఫార్మాట్‌కు లేదా ఒక ఫైల్‌ను వేరొక ఫైల్ ఫార్మాట్‌లోకి కన్వర్ట్ చేయాలంటే ఈ ఆన్‌లైన్ కన్వర్టర్ ద్వారా చేయగలం. గతంలో కన్వర్టర్స్ గురించి తెలుసుకున్నాం. కానీ దీని గురించి చెప్పుకోలేదు. దీని ద్వారా దాదాపుగా 200 రకాల ఫైల్ ఫార్మాట్స్‌ను కన్వర్ట్ చేయగలం. "Audio, video, document, ebook, archive, image, spreadsheet and presentation .. వంటి పలు రకాల ఫార్మాట్స్‌ను దీని ద్వారా కన్వర్ట్ చేయగలం.


### freecycle.org

తెలిసిన విషయాలను ఇచ్చి, పుచ్చుకోవడానికి ఏర్పడిన నెట్‌వర్క్. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఈ సైట్ ఏర్పడింది. అనేక మంది తమకు తెలిసిన దాన్ని ఈ మీడియం ద్వారా షేర్ చేసుకుంటున్నారు.

### CupsOfTea.com

సమస్యలనేవి మనిషికి వస్తుంటాయి. ఈ వెబ్‌సైట్ ద్వారా మీ సమస్యకు ఒక సొల్యూషన్ దొరకవచ్చు. అలాగే ఆన్‌లైన్ కౌన్సిలింగ్ కూడా దీని ద్వారా నిర్వహిస్తున్నారు.


Sree Meher Vision
a complete digital video post production unit
Crash Course Offered :
Final Cut Pro, Adobe Premiere
Adobe Photo Shop, Album Binding
WE ALSO UNDERTAKE : HD VIDEO EDITING, DIGITAL ALBUM DESIGNING, DVD COVERS, LIVE STREAMING, DIGITAL PHOTO & VIDEO GRAPHY, BULK DVD COPYING
Shop No.7, Sri Rama Complex, Behind Bus Stop, Chikkadpally, Hyderabad.
Ph : 040 - 655 100 87, 98490 10087




## recipepuppy.com

వంటలు చేసే వారి కోసం ఉపయోగపడే మరో చక్కటి వెబ్‌సైట్. ఈ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో recipe లని తెలుసుకోవచ్చు. మీ వద్ద ఏదేని వంట చేసే పదార్థాలు ఉన్నాయి. వాటితో ఏమి చేయాలో తెలియదు. అయితే మీ వద్ద ఉన్న ingredients ఇస్తే ..దానితో ఏమేమి recipe లు తయారు చేయవచ్చో తెలియచేస్తుది.

## pipl.com

పూర్తి స్థాయిలో అర్థవంతంగా పీపుల్స్‌ను సెర్చింగ్ చేయడంలో సహకరించే సెర్చిఇంజన్. రెగ్యులర్ సెర్చిఇంజన్‌లలో మాదిరిగా కాకుండా హైక్వాలిటీ సెర్చింగ్స్‌ను అందచేస్తుంది.

## TuneIn.com

ఆన్‌లైన్ రేడియో వినాలంటే ఇది ఉపయోగపడుతుంది. స్ట్రీమింగ్ మ్యూజిక్ రేడియో, స్ట్రీమింగ్ టాక్ రేడియోను అందిస్తుంది.

## TakeLessons.com

ఆన్‌లైన్‌లో టీచర్స్‌ను సెర్చింగ్ చేయడానికి ఉపయోగపడుతుంది. మీకు కావాల్సిన లెసన్స్‌కు మీకు ఎవరు సెట్ అవుతారో వారినే ఈ సైట్ ద్వారా సెర్చింగ్ చేసి పొందగలరు.

## radioreference.com


ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతి పెద్ద స్కానర్ ఫ్రీక్వెన్సీ , రేడియో కమ్యూనికేషన్ రెఫరెన్స్ వెబ్‌సైట్.

## AlternativeTo.net

Windows, Mac, Linux, iPhone, iPad, Android, Android Tablets, Web Apps, Online, Windows Tablets ... వంటి వాటికి సంబంధించిన యాప్స్ సాఫ్ట్‌వేర్స్‌ను సెర్చిచేసి అందించడంలో ఉపయోగపడే వెబ్‌సైట్.

## heavens-above.com

ప్రస్తుతం మీరు ఉన్న లోకేషన్ గురించి పలు ఆసక్తికరమైన విషయాలను తెలుసుకోవాలంటే చాలా సులవు. మీ లోకేషన్‌కు సంబంధించి శాటిలైట్ ప్రిడిక్షన్స్, ఆస్ట్రోనామికల్ డేటాను ఈ వెబ్‌సైట్ అందిస్తుంది.




## GodChecker.com

ప్రపంచవ్యాప్తంగా ఉన్న gods, spirits, demons and legendary monsters.... తదితర వాటి సమాచారాన్ని అందించడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగిస్తారు.

## EasyASCII.com

ASCII కోడ్స్ లిస్ట్‌ను అందిస్తుంది.

## PrintablePaper.net

దాదాపుగా 1,597 పేపర్స్‌కు పైగానే ఇక్కడ లభిస్తాయి. వాటిని డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ కూడా చేసుకోవచ్చు.




## woorank.com

వెబ్‌బేస్డ్ సాఫ్ట్‌వేర్. దీని ద్వారా మీవెబ్‌సైట్‌కు సంబంధించిన పలు రకాల డేటాను ఉచితంగా అందిస్తుంది. అంతే కాదు డేటాను మీరు సులువుగా ఉపయోగించుకునేలా, మీ వెబ్‌సైట్‌ను మరింత సమర్ధవంతంగా తయారుచేసేలా ఉంటుంది. వెబ్‌సైట్‌ను సమర్ధంగా నిర్మించడంలో ఉపయోగపడే ఆన్‌లైన్ సర్వీస్.

## mailvu.com

ఆన్‌లైన్‌లో వీడియో రికార్డు చేయడం, వీడియో ఇమెయిల్‌ను తయారు చేయడం, వీడియో షేర్ చేయడం.. వంటివి

### ఆన్‌లైన్‌లో ప్రత్యేక వెబ్‌సైట్స్ ..

ఇక్కడ చెప్పుకున్న వెబ్‌సైట్స్ ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా కొన్ని అవసరాల కోసం ఉపయోగించే వెబ్‌సైట్స్. వీటిని ప్రత్యేకించి ఒకటి లేదా రెండు రకాల అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తాం. వీటిలో అత్యధిక శాతం ఆన్‌లైన్ సర్వీస్‌గానే ఉంటాయి. ఇలాంటి వెబ్‌సైట్స్ అనేకం ఉంటాయి. వీటి గురించి తెలుసుకోవాలి. తెలిసిన వాటిని రాసిపెట్టుకోవాలి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వీటి అవసరం ఉంటుంది. ఉదాహరణకు డైట్ ప్లానర్. ప్రస్తుతం అనేక సర్వీస్‌లు నేరుగా ఆన్‌లైన్‌లోని వెబ్‌సైట్ నుంచే అందచేయబడుతున్నాయి. ముమ్ముందు ఇటువంటి సర్వీస్‌లన్నీ కూడా యాప్స్‌గా మారి నేరుగా మొబైల్ ద్వారానే అందుబాటులో ఉండవచ్చు.




చేయవచ్చు.ఇక్కడ తయారు చేసిన వీడియో రికార్డును మీ వెబ్‌సైట్‌లో ఉంచుకోవచ్చు (ఎంబెడెడ్ చేయడం ద్వారా)

### rhymer.com

అనేక రకాల రైమ్స్‌ను ఇక్కడ పొందవచ్చు. లిరిక్స్‌కు, సాంగ్ రైటింగ్‌కు, కవిత్వానికి, ప్రకటనల తయారీకి కావాల్సిన రైమ్స్‌ను ఇక్కడ నుంచి పొందవచ్చు.

### TeachMeAnatomy.info

అనాటమీ గురించిన సమాచారాన్ని అందిస్తుంది. 700 ఇమేజ్‌లను అందించడంతో పాటుగా పూర్తి అనాటమీ ఎన్‌సైక్లోపీడియా ఇందులో ఉంటుంది.

### UnplugTheTV.com

టివిని చూస్తూ అనేక మంది ఎంతో విలువైన సమయం వృదా చేస్తున్నారు. ఇప్పుడు ఇంటర్నెట్‌లో కూడా ఫేస్‌బుక్ ద్వారా సమయం వృదా చేస్తున్నారు. ఇలా కాకుండా బ్రెయిన్ ఇంప్రూవ్ చేసేవి, నాలెడ్జి పెంచే ఎడ్యుకేషనల్ కంటెంట్‌ను చూద్దాం.

### WobZip.org

మీ వద్ద అన్‌జిప్ లేదా అన్ కంప్రెస్ చేయడానికి చేయడానికి ఫైల్స్ ఉంటే ఈ ఆన్‌లైన్ సర్వీస్ ద్వారా చేయవచ్చు.

### 50WaysToGetAJob.com


ఆన్‌లైన్‌లో అనేక జాబ్ పోర్టల్స్ ఉన్నాయి. ఉద్యోగవకాశాలు ఎక్కడ ఉన్నాయో తెలియచేస్తుంటాయి. అయితే ఉద్యోగం తెచ్చుకోవడానికి అవసరమైన పలు రకాల మార్గాలను ఇది సూచిస్తుంది.

### twofoods.com

అరోగ్యకరమైన ఫుడ్‌ని తెలియచేయడంలో ఈ సైట్ ఉపయోగపడుతుంది. రెండు రకాల ఫుడ్స్‌ను కంపేర్ చేసి వాటిలో ఏది మంచి హెల్త్‌ను ఇస్తుందో తెలియచేస్తుంది.

### paperbackswap.com

ఆన్‌లైన్‌లో బుక్స్ ఇచ్చిపుచ్చుకోవడానికి ఇదొక మార్గం. మీ బుక్స్‌ను లిస్ట్ చేయండి. ఏవరేని క్లబ్ మెంబర్స్ నుంచి రిక్వెస్ట్ వస్తే వారికి బుక్‌ను మెయిల్ చేయాలి. దీని ప్రతిఫలంగా అక్కడ అందుబాటులో




ఉన్న బుక్స్ నుంచి మీకు కావాల్సిన బుక్‌ను తీసుకోవచ్చు. ఇక్కడ 3,979,636 రకాల బుక్స్ లిస్ట్ చేసారు.

### swole.me

వెయిట్ తగ్గాలంటే చాలా పద్దతిగా డైట్ చేయాల్సి ఉంటుంది. శరీరంలో తగినంత శక్తి కావాడానికి ఉపయోగపడే కేలరీలు తీసుకోవాలి. అయితే ఫ్యాట్ ఫుడ్ తీసుకోకూడదు. డైట్ చేస్తున్నప్పుడు ఎన్ని కేలరీలు తీసుకోవాలి... అ కేలరీలకు తగ్గ డైట్ ఏమి తీసుకోవాలో తెలియచేయడం కోసం ఉపయోగపడే డైట్ ప్లానరే ఈ వెబ్‌సైట్. వెయిట్ లాస్ కావాలనుకునే వారికి బెస్ట్ వెబ్‌సైట్.

### network-tools.com


అనేక నెట్‌వర్క్ టూల్స్‌ను అందించే వెబ్‌సైట్ ఇది.

### writecheck.com

plagiarism and grammar చెక్ చేసుకోవడానికి ఉపయోగపడే ఆన్‌లైన్ సర్వీస్.

### calorieking.com

వెయిట్ లాస్ కావాలనుకునే వారికి ఉపయోగపడే మరో మంచి ఆన్‌లైన్ సర్వీస్ ఇది. దీని ద్వారా మీరు తీసుకునే కేలరీలను మేనేజ్ చేస్తూ డైట్ చేయడానికి ఉపయోగపడుతుంది.




### manualslib.com

ఆన్‌లైన్‌లో ఉండే అనేక మాన్యువల్స్‌ను సెర్చింగ్ చేసి అందించడంలో ఈ వెబ్ సర్వీస్ ఉపయోగపడుతుంది. దీని ద్వారా ఆన్‌లైన్‌లోని 7లక్షలకు పైగా మాన్యువల్స్‌ను సెర్చింగ్ చేసి అందచేస్తుంది. వీటిని డౌన్‌లోడ్ కూడా చేసుకోవచ్చు. ఇవి పిడిఎఫ్ మాన్యువల్స్, సులువుగా రీడ్ చేసుకోవచ్చు.

**glassdoor.com ...** కంపెనీలకు చెందిన సమాచారాన్ని, ఉద్యోగాల లిస్ట్‌ను, శాలరీలు ఎలా ఉన్నాయి ... తదితర అనేక విషయాలను ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

### MapC.am

మీకు పరిచయం లేని కొత్త వారిని ఇన్‌స్టాంట్‌గా ఆన్‌లైన్‌లో కలపడానికి ఈ వెబ్‌సర్వీస్ ఉపకరిస్తుంది. ఇలా చేయాలంటే ముందుగా వెబ్‌క్యామ్, మైక్రోఫోన్‌ను కలిగి ఉండాలి. ఇక్కడ ఇన్‌స్టాంట్ అప్పటికప్పుడు మీటింగ్ జరుగుతుంది.

### netflixroulette.net

ఆన్‌లైన్‌లో ఇది వరకే అనేక మూవీలు ఉన్నట్టు చెప్పుకున్నాం. మూవీలను క్యాటలాగ్ నుంచి ర్యాండమ్‌గా పొంది, వాటిని అప్పటికప్పుడే ఇన్‌స్టాంట్ అక్కడే చూడవచ్చు.



THE BEST COMPUTERS & LAPTOPS
CHIP LEVEL REPAIR LABS
Sri Global Technologies
COMPUTERS SALES & SERVICE
SPECIALISED IN REPAIRING OF
Laptops
Mother Boards
Desktops / Servers
All in one Systems
Printers / Scanners
TFT Monitors / LCD / LED
CD / DVD / Blueray
SMPS / UPS / Switches
Hard Disk / Data Recovery
Projectors
Data Recovery Experts
LAPTOPS REPAIR & RECONDITIONING EXPERTS
Google Reviews Rating 4.9/5
Justdial Rating 4.5/5
Screen Damaged
No Power / No Display
Hanging while using
Hinges Broken
Mother Board Failure
Auto Restart/Power off
Keyboard Not Working
Dull Display / Junk Display
Sound Not Working
Cabinate/Panel Damaged
Battery Not Charging
LAN/Wi-fi Not Working
DELL
lenovo
hp
acer
TOSHIBA
SAMSUNG
SONY VAIO
IBM
COMPAQ
Gateway
HCL
# 114, First Floor, Chenoy Trade Centre, Park Lane, Secunderabad - 3.
Phone : 040 - 666 26 777, 81255 26777
E-mail : sriglobalsec@gmail.com, care.sriglobal@gmail.com ; Web : sriglobaltechnologies.com

Published on 11th September : Posting dates : 14 & 15th : Computers For You : September 2018 : HSE No.732/2018-2020 : R.N.I. No. A.P. Tel 1999/758

22 26 OCT 2018

VIZAG FINTECH FESTIVAL

# AP: Gateway To India's Digital Transformation

**Vizag Fintech Festival 2018** is poised to be the largest Financial Technology event. The week-long event will take place from **22-26 October** in the city of **Vizag**, also known as India's Fintech Valley. Hosting over 3000 attendees including decision makers and investors from the Global Fintech fraternity, the conference will host an exclusive group of leading **corporates, startups, academia and regulators** from around the globe who will meet up and explore how these technologies will impact the future.

## CONFERENCE THEMES

- **BankTech** – Future Of Banking, Investments And Payments
- **InsurTech** – Technology Enablers In Insurance
- **GovTech** – Technological Advances Fostering Invisible Government, Visible Governance
- **Financial Inclusion** – Increased Access To Financial Services For The Underserved
- **EmergeTech** – Emerging Technologies Including AI, Cyber Security, Blockchain, IoT And Big Data

## KEY HIGHLIGHTS

- 75 + Renowned Speakers
- 800 + Delegates From Around the Globe
- CXO Roundtable
- 6 Power Packed Keynote Address
- Investor Connect
- Demo Day and Awards
- CXO Golf Tournament

## MILLION DOLLAR CHALLENGE

ARE YOU UP FOR THE CHALLENGE ?

Fintech Valley Vizag is conducting **$1Mn Challenge** as part of Vizag Fintech Festival to enable startups to showcase their solutions and get a chance to win upto $1Mn in funding and setup their office in Vizag. Applications are invited from startups in following tracks

AgriTech | EmergeTech | Fintech

| | | | |
|---|---|---|---|
| **Chicago** 7th September, 2018 | **San Francisco** 13th September, 2018 | **Paris** 20th September, 2018 | **Bangalore** 3rd October, 2018 |
| **New York** 11th September, 2018 | **Tel Aviv** 16th September, 2018 | **Hong Kong** 27th September, 2018 | **London** 5th October, 2018 |

**For More Information Contact Us**

+91 85277 10029 | helpdesk@vizagfintechfestival.com

An Initiative by: Government of Andhra Pradesh

Organised By: FINTECH VALLEY VIZAG

In Collaboration With: SingEx

www.vizagfintechfestival.com